ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కరీంనగర్ fb.com/vaartha

PUBLISHED FROM KARIMNAGAR, KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 154 పేజీలు : 10+4 వెల : 6.


రాష్ట్రపతి ముర్ము నేడు హైదరాబాద్ రాక 2లో

తెలంగాణకు వర్షసూచన: పలు జిల్లాల్లో ఎల్లో అలర్ట్



సోమవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్

## 'బిజెపి ముక్త్ భారత్'కు ఉమ్మడి వ్యూహం

### ముఖ్యమంత్రి కెసిఆర్‌తో కీలక చర్చలు జరిపిన యుపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్

### ఇద్దరి మధ్య నాలుగు గంటలు పైగా భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై3:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ సోమవారం హైదరాబాద్‌కు వచ్చారు. బేగంపేట విమానాశ్రయంలో అఖిలేశ్ యాదవ్‌కు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బేగంపేట ఏయిర్‌పోర్డులో మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిని గద్దె దింపాలంటే ≫2

## ఇక 'సహకార' సంస్కరణలు



### ఈవారం నుండే అమలు

### సర్వీస్ సెంటర్లుగా పిఎసిఎస్‌లు

### మీ సేవ తరహాలో ప్రభుత్వ సేవలు

### నల్లగొండలోని సహకార సంఘాల్లో ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** సహకార రంగంలో సంస్కరణలు వేగంగా అమలు కానున్నాయి. ఈ వారం నుండి ఈ సంస్కరణలకు శ్రీకారం చుట్టబోతోంది. ఇందులో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్లుగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఎసిఎస్) వ్యవహరించనున్నాయి. ఇప్పుడు రైతులకు అందిస్తున్న కార్యకలాపాలతో పాటు, ఇక నుండి ప్రజలకు సర్వీసులు అందించే కేంద్రాలుగా మారనున్నాయి. ప్రస్తుతం నిర్వహిస్తున్నన రైతులకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక రుణాల మంజూరు, ఎరువులు, పురుగు మందుల విక్రయాలు, బ్యాంకింగ్ కార్యకలాపాలు వంటి వాటిని నిర్వహించడంతో పాటు, ఇక నుండి అదనంగా ఆదాయం సంపాదించేందుకు మీ సేవా కార్యకలాపాలను చేపట్టనున్నాయి. అంటే మీ సేవా కేంద్రాల్లో అందించే ఇన్‌కమ్, కుల, పుట్టిన తేదీ తదితర ప్రభుత్వానికి సంబంధించిన ధృవపత్రాలు, కరెంటు బిల్లులు, ఇంటి పన్ను వసూళ్ల లాంటి వాటిని చేపట్టనున్నాయి. మీ సేవ సెంటర్లలో అందుత్ను అన్ని సేవలు కూడా సహకార సంఘాలల్లో ఏర్పాటు చేయనున్న కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా అందించినట్లయితే ఆయా సంఘాలకు అదనపు ఆదాయం సమకూరి తద్వారా అవి మరింత బలోపేతం చెందుతాయనే దిశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా కామన్ సర్వీస్ సెంటర్లు ఈ నెల మొదటి వారం నుండి ప్రారంభించనున్నారు. తొలుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.తదుపరి తెలంగాణలో మొదటిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఈ సేవా కార్యక్రమాలను మొదలు పెట్టనున్నారు. ఇందుకు కేంద్రం తెచ్చిన కామన్ సర్వీస్‌సెంటర్ ప్రతిపాదనకు నల్లగొండ జిల్లా సహకార ≫2

## ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

### 4 గంటలు పైగా సమావేశం

### కీలక మంత్రిత్వశాఖల ప్రగతి నివేదికలు

**న్యూఢిల్లీ,జులై 3:** కేంద్రకేబినెట్‌లో ప్రక్షాళన ఉంటుందని, నేతలను కొందరిని ఢిల్లీకి రావాలని పిలుపులు పంపించడం ఆపై ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తూ కొనసాగినప్పటికీ మంత్రిపదవుల అంశం ఎంత మాత్రం ప్రస్తావనకు రాలేదు. సరికదా సమావేశం వివరాలు కూడా బయటకు పొక్కలేదు. రాజధానిలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్‌సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వివిధకీలక శాఖల మంత్రులు తమతమ శాఖలపరంగా ప్రగతినివేదికలను వినిపించారు. విభిన్నమైన పాలసీలకు సంబంధించిన ≫2

## టమా'టా' రూ.180



### మిగిలిన కూరగాయలూ అదేదారి

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** అసలే వర్షాలు లేక తెలంగాణలో మండుటెండలు మంట పెడుతుండగా, దానికి తోడు ఇప్పుడు భారీగా పెరిగిన కూరగాయల ధరలు సామాన్యులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పెరిగిపోతున్న ధరలను నియంత్రించాల్సిన మార్కెటింగ్ శాఖ పర్యవేక్షణా లోపంతో కొట్టుమిట్టాడుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భారీగా పెరిగిన కూరగాయలను కొనాలంటేనే భయపడుతున్నారు. ఏ కూరగాయ చూసినా కిలో 70 రూపాయలకు తక్కువ లేకుండా పోయింది. కొన్ని ≫2

## కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకతాను ముక్కలే

### నాలుగు నెలలు ఆగితే ఎవరు ఖతం అవుతారో రాహుల్‌కు తెలుస్తుంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపి ఎదుగుదలను అడ్డుకునేందుకు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకుని ఒక పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ ఒక తాను ముక్కలేనని అన్నారు. తెలంగాణలో ఎవరికి ఎవరు బీ టీమో ప్రజలకు బాగా తెలుసునన్నారు.పార్టీ నడపలేక చేతులెత్తేసిని రాహుల్‌గాంధీ బిజెపిపై విమర్శలు చేయడం ≫2



## సెమీ కండక్టర్లలో హైదరాబాద్ కీలకం

### దేశంలో 1/3 వంతు ఉద్యోగాలు ఇక్కడనుంచే: మంత్రి కెటిఆర్

**హైదరాబాద (నార్సింగి), జూలై 3 ప్రభాతవార్త:** సెమీ కండక్టర్ల రంగంలో హైదరాబాద్ నగరం అద్భుతంగా ముందుకెళ్తుందని ఐటీ,పరిశ్రమలమంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం గండిపేట మండలం కోకాపేటలోని వన్ గోల్డ్‌మైల్‌లో మైక్రోచిప్ టెక్నాలజీ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ కండక్టర్ డిజైన్ డెవలప్‌మెంట్ ఫెసిలిటీని కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన యువత వల్ల నగరం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. నాస్కామ్ లెక్కల ప్రకారం దేశంలో 1/3 వంతు ఉద్యోగాలు హైదరాబాద్ నుంచే ఉన్నాయని, బెంగుళూరు, చెన్నై కంటే హైదరాబాద్ ముందంజలో ఉందని తెలిపారు. దేశానికి లైఫ్ సైన్సెస్ క్యాపిటల్‌గా నగరం ఉందని, భారత్‌లో వ్యాక్సీన్ ఉత్పత్తికి జీనోమ్ వ్యాలీ హెడ్ క్వార్టర్స్ ప్రపంచంలోనే హైదరాబాద్ అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ అని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌దేశానికి లైఫ్‌సైన్సెస్ రాజధానిగా మారిందన్నారు. సెమీ కండక్టర్ రంగంలో వచ్చే దశాబ్దం భారత్‌దేనని తెలిపారు. ఈ విషయంలో హైదరాబాద్ కీలక పాత్ర పోషించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈరంగంలో తెలంగాణ ప్రభుత్వం వెయ్యి మందికి సొంత డబ్బులతో శిక్షణ ఇప్పిస్తుందన్నారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images are for illustration purpose only. Colors shown may vary from actual body colors due to printing on paper. Terms and conditions apply. The black shade glass on the vehicle is due to lighting effect. Creative visualization. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989.



గురుపూర్ణిమ సందర్భంగా సోమవారం బిజెపి సీనియర్ నాయకులకు నల్‌బరి జిల్లాలో పాదపూజ చేస్తోన్న అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ

# 'బిజెపి ముక్త్ భారత్'కు ఉమ్మడి వ్యూహం

≫ విపక్షాలన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు.. భారతీయ జనతా పార్టీని గద్దె దించడమే విపక్షాల లక్ష్యమని అఖిలేష్ ఉద్ఘాటించారు. భారతీయ జనతా పార్టీ వ్యతిరేకులను కలుపుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విపక్షాల పోరాటంపై కెసిఆర్‌తో చర్చించేందుకు వచ్చానని అఖిలేశ్ స్పష్టం చేశారు. అనంతరం అఖిలేశ్ యాదవ్... బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన నేరుగా ప్రగతి భవన్ చేరుకున్నారు. సిఎం కెసిఆర్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇరువురు భేటీ అయ్యారు. వారు నాలుగు గంటల పాటు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశంలో పరిస్థితులు, జాతీయ రాజకీయాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై కూడా చర్చ జరిగింది. గతంలోనూ ఇరువురి మధ్య పలు సందర్భాల్లో చర్చలు జరిగాయి. ఇటీవల పట్నాలో జరిగిన విపక్షాల సమావేశం, త్వరలో బెంగుళూరు వేదికగా జరగనున్న మరో దఫా భేటీ నేపథ్యంలో కెసిఆర్,అఖిలేశ్ మధ్య జరిగిన సమావేశం ప్రాధాన్యత సంతరించుకొంది.

**'మహా' రాజకీయాల ఎఫెక్ట్... విపక్ష కూటమి భేటీ వాయిదా**

ఎన్‌సీపీలో తిరుగుబాటు జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమిపై ప్రభావం పడింది. బెంగుళూరులో జూలై 13,14 తేదీల్లో తలపెట్టిన ప్రతిపక్షాల రెండో విడత సమావేశం 17,18 తేదీలకు వాయిదా పడింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధికార ప్రతినిధి కెసి వేణుగోపాల్ ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఫాసిస్ట్, అప్రజాస్వామిక శక్తులను ఓడించడానికి అంతులేని విశ్వాసంతో ఉన్నామని ట్వీట్ చేశారు. అంతకుముందు మాట్లాడిన జేడీయు అధికార ప్రతినిధి కెసి త్యాగి... పార్లమెంట్ వర్షాకాల సమావేశాల కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాల సమావేశం వాయిదా పడటానికి అనేక కారణాలు ఉన్నాయని, బిహార్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు జూలై 10 నుంచి 14 వరకు జరగనున్నాయని, కర్ణాటక బడ్జెట్,వర్షాకాల సమావేశాలు కూడా జూలై 3 నుంచి 14 మధ్య జరగనున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలోనే ముందుగా నిర్ణయించిన ప్రకారం సమావేశం కావడానికి వీలు కావడం లేదన్నారు. ఎన్సీపీలో అజిత్ పవార్ తిరుగుబాటు విపక్షాల కూటమికి దెబ్బగానే రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. జూన్ 23న బిహార్ రాజధాని పాట్నాలో సమావేశమై... ఐక్యత చాటిన విపక్షాలు తదుపరి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించాయి. ఎన్సీపీలో అజిత్ పవార్ తిరుగుబాటు చేయడం వల్ల ఆ ప్రభావం విపక్షాల సమావేశంపై పడింది. జాతీయ స్థాయిలో విపక్ష పార్టీలను ఏకం చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్న మరాఠా నేత శరద్ పవార్ సొంత పార్టీలోనే అగ్గి రాజుకుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 44

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 44 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,325కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,942 మంది కోలుకోగా 1475 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## వారం - వర్జ్యం

**4-7-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆరుద్ర
పాడ్యమి మ.03-16; పూర్వాషాఢ ఉ.10-17
వర్జ్యం సా.05-47 ల 07-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. ప్రశాంతత కరువవుతుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. వృథా ప్రయాణాలు చేస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**మీనం:** ఖర్చులు అధికం. రుణాలు తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 279979
2nd Prize Rs.7000/- 76674
3rd Prize Rs.3500/-
04440 18476 26455 42247 48005
60322 60378 80298 86414 87789
4th Prize Rs.200/-
0250 0806 3822 5047 5077 5976 8201
8571 9277 9931
5th Prize Rs.100/-
0730 1012 1579 3794 4572 5102 6004
6098 8809 9660
6th Prize Rs.50/-
0029 1618 4176 5629 6478 7832 9008
0092 1640 4340 5635 6849 7995 9018
0267 1877 4350 5695 6998 8054 9236
0558 2170 4441 5740 7021 8065 9411
0617 2184 4583 5771 7244 8093 9716
0640 2389 4611 5849 7366 8149 9769
0728 2502 4801 5888 7374 8506 9774
0786 2637 4819 5921 7377 8612 9862
0842 2702 4911 5964 7380 8644 9924
0862 3280 5045 6000 7494 8652 9972
0896 3419 5065 6117 7552 8732
0902 3770 5308 6121 7668 8753
1152 3788 5374 6126 7683 8781
1484 3877 5467 6130 7715 8861
1535 4095 5623 6391 7780 8896

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 652539
2nd Prize Rs.7000/- 13827
3rd Prize Rs.3500/-
11126 14625 35973 45106 46540
67285 77660 84906 85347 91170
4th Prize Rs.200/-
1120 1185 2326 2489 5300 6650 7956
8111 8452 8924
5th Prize Rs.100/-
0785 2050 3065 6229 6238 6368 7588
7857 9260 9836
6th Prize Rs.50/-
0106 1663 3142 4684 5936 7390 9027
0151 1750 3220 4723 5965 7463 9121
0153 1870 3254 4865 5970 7577 9170
0171 2081 3407 4909 6008 7718 9316
0201 2264 3454 5008 6131 7734 9507
0216 2275 3509 5097 6395 7772 9691
0422 2282 3512 5212 6403 8113 9698
0451 2303 3520 5217 6666 8257 9714
0647 2316 3567 5277 6680 8326 9776
0697 2430 3767 5312 6708 8346 9801
0854 2529 3793 5516 6833 8351
1174 2648 3803 5543 6855 8371
1373 2797 3960 5625 6862 8408
1377 2962 4089 5642 6880 8641
1410 3044 4176 5770 7263 8850

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 879285
2nd Prize Rs.7000/- 25313
3rd Prize Rs.3500/-
05806 11976 23512 33417 35961
49353 56895 76646 82348 89930
4th Prize Rs.200/-
1036 1980 2792 3025 3162 5508 8786
8832 8887 9771
5th Prize Rs.100/-
0329 0459 2627 2767 4063 7484 7634
7713 8542 8587
6th Prize Rs.50/-
0087 1779 2922 4897 6266 7137 9026
0370 1908 2969 5050 6284 7343 9035
0487 1993 3034 5524 6329 7365 9139
0563 2014 3043 5660 6386 7371 9268
0575 2105 3215 5668 6428 7563 9316
0920 2106 3340 5733 6444 7570 9381
0974 2190 3352 5754 6454 8023 9510
1114 2209 3537 5830 6457 8074 9671
1141 2227 3701 6014 6484 8190 9843
1201 2230 3842 6015 6505 8209 9945
1207 2278 3892 6078 6520 8465
1239 2369 4268 6085 6769 8594
1292 2503 4298 6104 6783 8723
1658 2684 4468 6165 6968 8768
1707 2787 4672 6190 7087 8942

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 669634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
09916 19631 28115 52246 62159
67019 70023 80149 87613 96456
4th Prize Rs.200/-
0247 0723 2952 3496 3757 5366 6016
7529 9227 9341
5th Prize Rs.100/-
0253 0684 1311 3389 4140 4170 4681
5246 7867 9056
6th Prize Rs.50/-
0060 1874 3399 5136 6183 7863 9456
0080 2012 3432 5221 6186 8158 9513
0189 2100 3471 5237 6252 8196 9569
0205 2163 3666 5268 6262 8330 9761
0209 2196 3774 5287 6407 8396 9772
0250 2484 3777 5349 6561 8543 9773
0574 2492 4410 5360 6589 8624 9802
0583 2543 4493 5423 6677 8666 9865
0790 2621 4524 5459 6937 8668 9931
0833 2739 4637 5487 6987 9028 9938
1160 2763 4710 5696 7381 9179
1185 2843 4719 5822 7444 9239
1262 2999 4862 5927 7546 9288
1283 3085 4957 6132 7665 9294
1580 3372 5095 6152 7745 9362

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 486646
2nd Prize Rs.7000/- 24786
3rd Prize Rs.3500/-
03259 14753 19990 25369 49874
59123 71188 82448 84759 89929
4th Prize Rs.200/-
1749 3392 3429 3786 3842 7368 7558
7931 8964 9352
5th Prize Rs.100/-
0197 2129 2799 3257 3323 6172 7812
8032 8531 9956
6th Prize Rs.50/-
0032 1652 2704 4641 6188 8007 9191
0082 1709 2735 4727 6268 8017 9284
0115 1725 2778 4919 6554 8110 9340
0258 1781 2780 5131 6701 8129 9441
0360 1949 2883 5240 6880 8134 9656
0398 2029 3083 5293 7075 8179 9660
0427 2076 3526 5394 7091 8220 9713
0506 2173 3895 5437 7168 8267 9737
0628 2279 3988 5464 7212 8362 9764
0693 2292 4010 5556 7288 8433 9835
0738 2437 4124 5747 7438 8636
1039 2438 4357 5845 7614 8711
1051 2484 4369 6020 7848 8716
1238 2615 4615 6087 7895 8902
1408 2618 4617 6117 7905 9116

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 373562
2nd Prize Rs.7000/- 19362
3rd Prize Rs.3500/-
13205 17662 18469 37064 45965
48033 52936 76246 93110 96852
4th Prize Rs.200/-
0834 1869 1954 2363 3058 5504 5831
7056 7103 9615
5th Prize Rs.100/-
0330 2360 4257 4630 5121 5522 5672
6279 7097 8097
6th Prize Rs.50/-
0253 1957 2867 5056 6481 7388 9431
0401 1964 2968 5106 6496 7421 9485
0457 1992 3009 5157 6501 7474 9665
0803 1998 3337 5168 6555 7558 9714
0821 2021 3648 5320 6573 7621 9727
0842 2034 3677 5459 6719 7708 9734
0892 2122 3702 5912 6728 8265 9844
0981 2138 3956 5913 6892 8355 9942
1186 2160 4028 5935 6962 8389 9960
1238 2207 4224 5982 6983 8861 9968
1245 2257 4302 5991 7021 8876
1289 2300 4663 6033 7076 8906
1295 2465 4719 6058 7137 9006
1357 2528 4786 6197 7207 9167
1492 2546 4962 6446 7304 9322

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 229476
2nd Prize Rs.7000/- 12225
3rd Prize Rs.3500/-
09837 18863 20306 36648 39747
61310 65896 66925 72919 75473
4th Prize Rs.200/-
0313 2564 3601 4473 5772 6177 6929
7170 8466 9683
5th Prize Rs.100/-
2229 2293 2524 3194 3482 5792 6015
6838 9008 9977
6th Prize Rs.50/-
0110 2039 3049 4311 6103 7559 9120
0143 2128 3120 4771 6168 7808 9351
0217 2154 3138 4773 6508 7906 9478
0331 2167 3326 4975 6686 8056 9554
0799 2255 3357 5150 6765 8075 9607
0949 2267 3430 5277 6785 8085 9610
1015 2438 3481 5326 6790 8257 9684
1043 2602 3513 5341 6806 8280 9706
1119 2608 3618 5400 6827 8411 9943
1736 2621 3738 5453 6835 8424 9994
1778 2627 3775 5494 7016 8438
1842 2665 3856 5531 7028 8644
1854 2719 3926 5609 7051 8698
1887 2897 4061 5710 7124 8712
1957 3013 4189 5853 7251 8897

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 581707
2nd Prize Rs.7000/- 17038
3rd Prize Rs.3500/-
00613 02216 03486 06334 06736
39504 56740 57528 58763 72676
4th Prize Rs.200/-
0082 0276 0843 1182 2187 2779 3637
5709 6369 8805
5th Prize Rs.100/-
0149 2182 3448 3613 4745 5788 6153
6270 8293 9551
6th Prize Rs.50/-
0023 1212 2773 3542 5119 7302 9180
0217 1286 3032 3567 5131 7334 9228
0258 1393 3045 3597 5312 7695 9256
0340 1424 3224 3601 5475 7712 9295
0409 1582 3231 3863 5553 7886 9323
0537 1656 3247 4065 5847 8070 9486
0546 1747 3281 4073 5890 8231 9530
0553 1868 3288 4119 6028 8294 9574
0659 2060 3346 4376 6345 8329 9609
0823 2226 3348 4426 6436 8577 9725
0851 2367 3354 4618 6763 8623
0928 2530 3399 4714 6893 8721
0964 2571 3417 4761 6897 8874
1003 2740 3469 5040 7177 8935
1198 2743 3498 5051 7182 9103

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 448207
2nd Prize Rs.7000/- 32781
3rd Prize Rs.3500/-
16293 24952 40533 48661 60858
62039 66122 82045 85168 94087
4th Prize Rs.200/-
2248 3364 3457 3590 4427 6121 7104
8466 8629 8652
5th Prize Rs.100/-
0377 0764 1380 2631 3061 3255 3409
4097 9059 9888
6th Prize Rs.50/-
0030 1958 2865 4220 5906 7047 8255
0092 1996 2894 4420 5916 7090 8432
0416 2071 2919 4543 5924 7127 8484
0526 2127 2989 4662 5934 7133 8685
0685 2141 3023 4972 5942 7270 8772
0717 2160 3118 5089 6189 7309 9015
0731 2181 3234 5237 6283 7402 9489
0739 2182 3338 5355 6433 7493 9577
0878 2321 3473 5679 6483 7508 9818
1040 2502 3495 5694 6542 7557 9909
1041 2518 3812 5718 6638 7672
1196 2577 3945 5733 6715 7706
1325 2615 3949 5785 6790 7935
1847 2824 3978 5849 6963 8094
1948 2859 4078 5852 7023 8216

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 246968
2nd Prize Rs.7000/- 35237
3rd Prize Rs.3500/-
04631 26719 31076 35795 39987
41341 51190 60958 71991 97813
4th Prize Rs.200/-
0778 1178 1638 2915 2999 4580 4999
5011 7402 8485
5th Prize Rs.100/-
0008 0042 0945 1551 1559 2358 5209
5926 6638 7906
6th Prize Rs.50/-
0182 1865 3200 4181 5487 7191 8653
0246 1893 3227 4218 5716 7659 8833
0372 1947 3249 4456 5725 7770 8983
0399 1985 3397 4460 5937 7844 9096
0439 2063 3420 4499 6026 8050 9117
0440 2208 3624 4635 6215 8054 9272
0550 2215 3759 4728 6317 8137 9309
0729 2265 3858 4908 6430 8222 9398
1330 2370 3866 4951 6466 8288 9694
1389 2488 3898 4992 6534 8293 9934
1641 2524 3951 5102 6562 8322
1649 2632 4072 5190 6877 8326
1707 2836 4114 5205 6895 8436
1806 2872 4118 5233 7025 8533
1837 2990 4126 5444 7042 8557

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 258913
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
14220 25312 25940 36718 47150
58450 69725 71505 82733 93996
4th Prize Rs.200/-
0682 0997 1364 1715 2064 3228 3783
3846 4312 7258
5th Prize Rs.100/-
0384 0726 0755 0805 1251 2797 3499
7509 7707 8815
6th Prize Rs.50/-
0208 1773 3368 4322 5934 7898 9052
0264 2283 3389 4336 5945 8110 9268
0357 2384 3395 4387 6071 8189 9309
0374 2448 3618 4449 6093 8195 9480
0453 2469 3625 4485 6115 8291 9498
0498 2515 3638 4605 6128 8302 9667
0550 2582 3680 4758 6553 8305 9755
0569 2584 3689 5061 6592 8404 9877
0750 2592 3698 5138 6656 8479 9929
0904 2607 3754 5163 6753 8683 9938
0943 2719 3830 5375 6847 8715
1462 3037 3876 5507 7017 8732
1524 3215 3967 5568 7198 8818
1536 3255 4061 5644 7611 8922
1638 3297 4263 5761 7808 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 357316
2nd Prize Rs.7000/- 81697
3rd Prize Rs.3500/-
13262 13861 24779 35936 46394
57638 68395 79823 81197 92878
4th Prize Rs.200/-
0480 1054 2345 3846 5609 5612 7541
7975 8049 9624
5th Prize Rs.100/-
0098 0121 0969 4315 4379 5022 5880
7202 7854 8045
6th Prize Rs.50/-
0061 1477 2443 4170 5867 7402 8389
0339 1577 2741 4183 5912 7498 8670
0421 1696 2851 4286 6046 7545 8995
0525 1732 3126 4420 6158 7547 9163
0556 1832 3182 4519 6299 7585 9237
0672 1879 3346 4531 6376 7669 9276
1035 1914 3365 4621 6391 7787 9318
1285 1999 3521 4739 6888 7791 9396
1304 2034 3568 4812 6911 7997 9809
1341 2042 3594 4899 7066 8009 9941
1388 2227 3630 4935 7106 8080
1425 2252 3705 5153 7120 8185
1440 2324 3766 5338 7265 8195
1445 2340 3833 5702 7267 8282
1446 2394 4128 5753 7363 8379

# కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకతాను ముక్కలే

≫ హాస్యాస్పదం అన్నారు. ఖమ్మం సభలో రాహుల్‌గాంధీ మాట్లాడిన మాలను విని తెలంగాణ ప్రజలకు నవ్వుకుంటున్నారన్నారు. సోమవారం ఢిల్లీలోని తన నివాసరంలోని మీడియాతో మాట్లాడుతూ కర్ణాటకలో అధికారంలోకి వచ్చాం, తెలంగాణలోనూ వస్తాం అని చెప్పుకుంటున్నామన్నారు. స్కీంలు ప్రకటించడం, వాటి పేరుతో స్కాంలు చేయడంలో మీరు ఆరితేరారన్నారు. తెలంగాణలో బిజెపి ఖతం అంటున్న వారి పరిస్థితేంతో నాలుగు నెలల్లో ప్రజలు తేలుస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాతో గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకోవడం చేతకాని నాయకులు, తెలంగాణలో అధికారంలోకి వస్తామని పగటికలలు కంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటులో, ఆ తరువాత తొమ్మిది సంవత్సరాలలో తెలంగాణ అభివృద్ధిలో బిజెపి ప్రభుత్వం, నరేంద్రమోడి ఏవిధంగా అండగా నిలుస్తోంది తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునన్నారు. పార్లమెంటు సమావేశాలను అడ్డుకునేందుకు కాంగ్రెస్, టిఆర్ఎస్ కలిసి కుట్ర చేయలేదా అంటూ ప్రశ్నించారు. మోడిని ఎదుర్కొనేందుకు విపక్షాలన్ని పార్లమెంటులో సమావేశమైన సందర్భంలో రాహుల్‌గాంధీ పక్కన కేశవరావు కూచుని గుసుగుసులాడిన విషయం వాస్తవం కాదా అన్నారు. దీన్ని ప్రపంచంలో మొత్తం చూడలేదా? అన్నారు.

2004లో టిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేయడం, రాష్ట్ర ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వంలో ఇరు పార్టీలు మంత్రి పదవులు పంచుకోవడం తెలంగాణ ప్రజలను ఇంకా గుర్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్‌తో ఏనాడూ పొత్తుపెట్టుకోలేదన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఎంత దూరమో కాంగ్రెస్‌కు బిజెపి అంతేదూరమన్నారు. కుటుంబ పాలనకు ఆద్యులైన రాహుల్‌కుటుంబానికి బిజెపి గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.

ఉమ్మడి పౌరస్మృతి మీద కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ స్టాండ్ ఏమిటో తెలుపాలన్నారు. ఉచితాలు, సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి రావాలనుకునే, అధికారం కోసం దేనికైనా దిగజారే కాంగ్రెస్ పారీకి, మోడిని, బిజెపిని విమర్శించే నైతిక హక్కులేదన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకే నాణానికి బొమ్మా బొరుసులాంటి వన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ డిఎన్ఏ ఒక్కటేనన్నారు. ఈ రెండు పార్టీలు అవినీతిలో నిండా మునిగిన కుటుంబ పార్టీలేనని కిషన్‌రెడిడన పేర్కొన్నారు. ఈ నెల 8న వరంగల్‌కు ప్రధానమంత్రి రానున్న సందర్భంలో రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్‌కు రూ.5500కోట్ల విలువైన రోడ్డు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారని అన్నారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగే బహిరంగ సభను ఉద్దేశించి మోడి ప్రసంగించనున్నారన్నారు.

# టమా'తా' రూ.180

≫ కూరగాయలైతే 100 రూపాయలు దాటిపోయాయి. ముఖ్యంగా టమాటా జోలికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టమాటా ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. వివిధ ప్రాంతాల్లో రిటైల్‌గా కిలో టమాటా 180 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. ఇది రెండు మూడు రోజుల్లో 200 రూపాయలకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు, వివిధ ప్రాంతాల్లో గ్రేడ్‌ను బట్టి కిలో టమాటా 140 రూపాయల నుండి 180 రూపాయల వరకూ ధర పలుకుతున్నాయి. నాసి రకం అయితే కిలో కనీసం 120 రూపాయలుగా ఉంది. ఇక పచ్చిమిర్చి ఘాటు సంగతి ఎలా ఉన్నా ధర మాత్రం మంటపుడుతుంది. కిలో మిర్చి 120 రూపాయలకు పైబడి అమ్ముతున్నారు. వంకాయ, బెండకాయ కూడా కిలో 70 రూపాయల వరకూ రేట్లుఉన్నాయని, ఇవే ఒకింత తక్కువ ధర ఉన్నట్లు గా కన్పిస్తున్నాయని చెబుతున్నారు. ఇదే సమ యంలో ధరలు పెరుగుదలతో వినియోగదారుల సంఖ్యకూడా తగ్గిపోయిందని వ్యాపారవర్గాలు వెల్లడిస్తున్నాయి. స్థానికంగా పంటలు పెద్దగా పండక పోవడం వల్ల మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుండి టమాటాలను దిగుమతి చేసుకుంటున్నట్లు మార్కెట్ వర్గాలు అంటున్నాయి. అయితే జిల్లాల్లో కూరగాయల ధరలు పెరుగుదలకు వ్యాపారుల సిండికేట్ కారణమని పలువురు విమర్శిస్తున్నారు.



సోమవారం బెంగళూరులో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న సిఎం సిద్ధరామయ్య

# హైదరాబాద్‌కు నేడు రాష్ట్రపతి రాక

## పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మంగళవారం నాడు హైదరాబాద్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించడం లేదా వాహనాలను వీలునుబట్టి మళ్లించడం చేస్తామని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రపతి ఉదయం పది గంటల సమయంలో ఉదయం పది గంటల నుంచి పదిన్నర గంటల వరకు హాకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు రానున్నారు.

అనంతరం ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుంటారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లోని హనుమాన్ దేవాలయం, వై.జంక్షన్‌చ బొల్లారం చెక్‌పోస్టు, నేవీ జంక్షన్, యాప్రాల్ రోడ్, హెలిపాడ్ వై జంక్షన్, బైసన్ గేట్, లోతుకుంట మార్గాలలో వాహనాలను ఆపడం లేదా మళ్లించడం చేస్తారు. దీంతో పాటు రాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకుని ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు బొల్లారం, అల్వాల్, లోతుకుంట, తిరుమల్‌గిరి, కార్ఖానా, జెబిఎస్, ప్లాజా జంక్షన్, పిఎన్‌టి ఫ్లై ఓవర్, హెచ్‌పిఎస్ అవుట్ గేట్, బేగంపేట్ ఫ్లై ఓవర్, గ్రీన్‌లాండ్స్ జంక్షన్, మోనప్ప జంక్షన్, పంజాగుట్ట, ఎన్‌ఎఫ్‌సిఎల్, ఎన్టీఆర్ భవన్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్ నంబర్ 45 జంక్షన్ ప్రాంతాలలో వీలునుబట్టి వాహనాలను ఆపడం లేదా మళ్లించడం చేస్తారు. ఈ సమయంలో వాహ నదారులు పోలీసులకు సహకరించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు కోరారు.

# ఇక 'సహకార' సంస్కరణలు

≫ కేంద్ర బ్యాంకు మహాజన సభ ఆమోదం తెలిపింది. ఇందుకు అనుగుణంగా సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ వారం రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలను కూడా ఇవ్వనున్నారు. ఇదే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 827 ప్రాథమిక సహకార సంఘాలను కామన్ సర్వీస్ సెంటర్లుగా మారనున్నాయి. ప్రస్తుతం సభ్యులైన రైతులకు రుణాల పంపిణీ, ధాన్యం కొనుగోలు, ఎరువులు, పురుగుమందుల విక్రయాలు, సేవింగ్స్ బ్యాంక్ కౌంటర్లు, పెట్రోల్ బంక్‌లు వంటి వాటిని సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా రాబోయే రోజుల్లో ప్రజలు ప్రభుత్వానికి చేసుకునే దరఖాస్తులన్నింటినీ ఆయా సహకార సంఘాల ద్వారా అర్జీలను పంపిస్తారు. దీని వల్ల సహకార సంఘాలకు కొంత ఆదాయం సమకూరుతుంది. మీ సేవ సెంటర్లలో ఎన్ని కరాల సేవలు అందుతున్నాయో వాటన్నింటిని సహకార సంఘాల ద్వారా అందించనున్నారు. కాగా కేంద్రం ప్రకటించిన ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజీలో వ్యవసాయ మౌలిక వసతుల నిధి ఒకటిగా ఉంది. ఇందుకు జాతీయ వ్యవసాయ, గ్రామీణాబి బ్యాంకు (నాబార్డు) అప్పును ఇస్తుంది. వాణిజ్యానికి అనుకూలంగా ఉండే వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు చెందిన స్థలాల్లో పెట్రోలు, డీజిల్ బంక్‌ల ఏర్పాటుకు అనుమతినిస్తారు. ఈ విధంగా బ్యాంకింగ్, వ్యాపారంతో పాటు అదనపు ఆదాయం కోసం మీ సేవా కార్యక్రమాలను కూడా వ్యవసాయ సహకార సంఘాలు నిర్వహించనున్నాయి.

# ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

≫ అంశాలపై మంత్రులనుంచి అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబరులో జరిగే జి20 సమావేశాలను విజయవంతంచేయడం, ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాల అంశాల్లో ప్రవేశపెడుతున్న బిల్లులు, వాటిపై మంత్రులు తీసుకోవాల్సిన కార్యాచరణ వంటివి చర్చించారని తెలుస్తోంది. సమావేశం తర్వాత ఫలవంతమైన అర్థవంతమైన చర్చాసమావేశంజరిగిందని ప్రధానిమోడీ సమావేశం ఫోటోలతోపాటు ట్వీట్‌చేసారు. గడచిన వారం రోజులుగా కేంద్ర కేబినెట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందని, మహారాష్ట్ర తిరుగుబాటుతో డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్సీపినుంచి వచ్చిన సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌లకు కేంద్రమంత్రిపదవులు ఉంటాయని అందరూ పెద్ద ఎత్తున అంచనాలువేసారు.

అలాగే ఎన్సీపీలో శరద్‌పవార్‌కు అత్యంత విధేయుడుగా ఉన్న సునీల్‌తత్కారేకుకూడా కేంద్రంలో బెర్త్ లభిస్తుందని భారీ ఎత్తున అంచనాలువేసారు. కానీ ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమగ్ర సమావేశంలో ఈ అంశాలేమీ ప్రస్తావనకు వచ్చిందీ లేనిదీ కూడా తెలియదు. మరోపక్క పార్టీ సీనియర్ నేతలనుసైతం ఢిల్లీకి రావాలని పిలుపు ఇవ్వడంతో పార్టీపరంగా కూడా కొన్ని రాష్ట్రాల్లో మర్పులుచేర్పులు ఉంటాయని భావించారు. సోమవారం అర్థరాత్రివరకూ ఎలాంటిసమాచారం బయటకు రాకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలుతీసుకున్నట్లు సమాచారం.

### బెంగళూరులో 17,18న

# విపక్షకూటమి రెండోభేటీ!

**న్యూఢిల్లీ, జులై 3:** విపక్ష ఐక్యకూటమి రెండో సమావేశం ఈనెల 17,18 తేదీల్లో బెంగళూరులోనే జరుగుతుందని కాంగ్రెస్ పార్టీప్రకటించింది. అజిత్‌పవార్ఎన్సీపీపై చేసిన తిరుగుబాటు ప్రతిపక్ష కూటమిపై ఎలాంటి ప్రభావంచూపించబోదని పార్టీ సీనియర్లు చెపుతున్నారు.

మొత్తం 15 పార్టీలకు సంబంధించి 32 మంది నాయకులు హాజరయి 2024 ఎన్నికల్లో బిజెపిని గద్దెదించేందుకు ఐక్యంగా శ్రమించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అప్రజాస్వామి కశక్తులు, నియంతృత్వ పోకడలనుంచి భారత్‌ను పరిరక్షించడమే లక్ష్యంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విపక్ష కూటమి పనిచేస్తుందని కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల కార్యదర్శి కెసివేణుగోపాల్ ప్రకటించారు. ఎన్సీపీపై అజిత్‌పవార్ తిరుగుబాటు అనేది ఆపార్టీ అంతర్గత అంశమని, విపక్ష ఐక్యకూటమిపై ఎలాంటి ప్రభావంచా పించబోదని అన్నారు.

ఎన్సీపీ నేతలపై ఉన్న అవినీతి ఆరోపణలు బిజెపికి ఉపకరించాయని, అదే ఎన్సీపీపై తిరుగుబాటుకు ప్రేరేపించాయని ఆయన అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ప్రాయోజిత డ్రామాతోనే మహారాష్ట్ర ఎన్సీపీలో తిరుగుబాటు జరిగిందని వేణుగోపాల్ అన్నారు. పార్టీకి సిద్ధాంతబద్ధమైన అధినేత శరద్‌పవార్ అన్నది నిర్వివాదాంశమని ఆయన పేరొంటూ ప్రస్తుత పరిస్థితులను సమర్థవంతంగా ఆయన ఎదుర్కొనగలరని ఆయన అన్నారు. ఎన్సీపీ నాయకులపై ఇటీవలేప్రధానిమోడీకూడా అవినీతి ఆరోపణలు గుప్పించారని, ఇపుడు హైడ్రామాతో తిరుగుబాటు ప్రేరేపించి విభజనతెచ్చారన్నారు. కేంద్రదర్యాప్తుసంస్థలప్రాయోజిత కార్యక్రమమే ఈ తిరుగుబాటు అన్నారు.

ఎవిఎకు సైతం ఎలాంటి ప్రభావం ఉండదన్నారు. మరింత దూకుడుగా బిజెపి, ఎన్డీయేలపై పోరాడతామని వేణుగోపాల్‌చెప్పారు. మొత్తం 32 మంది నాయకులు 15 పార్టీలనుంచి హాజరయిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు.

# తెలంగాణకు వర్ష సూచన

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** తెలంగాణలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో పలు జిల్లాల్లో ఒక మాదిరి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే వీలుందని హెచ్చరించారు.

కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయని వివరించారు. ప్రజలందరకూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు కొన్నిన జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోని కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భువనగిరి జిల్లాల్లో పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

ఈ నెల 6వ తేదీన రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అలర్ట్ జారీ చేశారు. అదే రోజు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల తదితర జిల్లాల్లో పలు చోట్ల ఒక మోస్తరు భారీ వర్షం పడే వీలుందని చెప్పారు. కాగా సోమవారం ఆవర్తనం నైరుతి, దాని పరిసరాల్లోని ఆగ్నేయ బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుండి 3.1 కిలో మీటర్ల నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తు మధ్య కొనసాగుతుందని వెల్లడించారు.

### ఉపాధ్యాయుల బదలీల కేసు

# 11కు వాయిదా

**హైదరాబాద్, జూలై 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదలీల కేసు ఈ నెల 11కు వాయిదా పడింది. సోమవారం మధ్యాహ్నం విచారణ ప్రారంభించగా ప్రభుత్వం తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ఐదేళ్లగా బదలీలు లేవు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు బదలీల కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారని తెలిపారు. కేసును త్వరగా తేల్చాలని కోరారు.

ఇందుకు న్యాయస్థానం 5 సంవత్సరాలకే ఎందుకు తొందర.. 30 సంవత్సరాలు ఒకే పాఠశాలలో పనిచేసిన సందర్భాలున్నాయని.. ఎక్కువ కాలం పనిచేయడం వల్ల విద్యార్థులతో ఉపాధ్యాయులకు అనుబంధం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అయినా ఈరోజు(సోమవారం) గురుపౌర్ణమి.. గురువులను గౌరవించాలని.. ఈ రోజు కాకుండా మరొక రోజు వాదనలు వింటామని కోర్టు తెలిపింది.

అందుకు అడిషనల్ అడ్వకేట్ జనరల్ రేపు లేదా వీలైనంత త్వరగా వాయిదా తేదీలను ఇవ్వాలని కోరారు. దీంతో కేసును మంగళవారానికి వాయిదా వేశారని ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. మంగళవారం అందరి వాదనలు విని తీర్పు చెప్పే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు ఆశాభావంతో ఉన్నాయి.

# ప్రముఖ పారిశ్రామికవేత్త సికె మెహతా కన్నుమూత



**అహ్మదాబాద్, జులై 3:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, దీపక్ గ్రూప్ ఛైర్మన్ ఎమిరిటస్ చిమన్‌లాల్ కె మెహతా సోమవారం కన్నుమూసారు. గుజరాత్‌లోని అమ్రేలి ప్రాంతానికి చెందిన మెహతా సామాన్య మానవులందరికీ చిరపరిచితమైన వ్యక్తి. రసాయన ఉత్పత్తుల వ్యాపారంలోను, పారిశ్రామిక రంగంలోనూ మెహతా అందరికీ తెలుసు. మొదటితరం పారిశ్రామికవేత్తగా కార్పొరేట్‌రంగానికి చిరపరిచితమైన ప్రముఖులు. వాణిజ్యం, ఉత్పత్తిరంగంపరంగా పేరుప్రఖ్యాతులు పొందిన మెహతా 1971లో దీపక్ నైట్రేట్‌ను ఉత్పత్తిచేసారు. దీపక్ ఫౌండేషన్‌ను స్థాపించి 40 ఏళ్లపాటు కార్పొరేట్ సామాజిక సేవలందించారు. దేశవ్యాప్తంగా 20 లక్షలమంది ప్రజల జీవనోపాధికి తోడ్పాటునిచ్చారు. ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం, ప్రత్యేక అవసరాలు, వృత్తినైపుణ్య సామర్థ్యం వంటి వాటిలో అవిరళ కృషిచేసారు. భారతీయ రసాయన రంగ పరిశ్రమకు పితామహుడుగా నిలిచిన సికె మెహతా మృతిచెందారన్నవార్త ఆరంగానికి దీరని లోటు అని పలువురు పారిశ్రామికవేత్తలు నివాళులర్పించారు. దీపక్‌గ్రూప్‌నకు ఇపుడు దేశవిదేశాల్లో ఉన్న ఖ్యాతి మెహతా కృషివల్లనే దక్కిందని ప్రముఖులు నివాళులర్పించారు.

## రేపటి నుంచి జాతీయ సెయిలింగ్ పోటీలు

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** జాతీయ సెయిలింగ్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు మరోసారి హైదరాబాద్ సిద్ధమైంది. నగరంలోని హుస్సేన్‌సాగర్‌లో నిర్వహించే ఈ పోటీలు నగరవాసులను ఎంతో అలరించనున్నాయి. ఈ మేరకు




సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌శర్మ తదితరులు

సోమవారం సికింద్రాబాద్ సెయిలింగ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేజర్ జనరల్, ఈఎంఈ సెయిలింగ్ అసోసియేషన్ వైస్ కమాండర్ అజయ్‌శర్మ మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగే ఈ పోటీలను లేజర్ రేడియల్, లేజర్ 4, 7, లేజర్‌స్టాండర్డ్ విభాగాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ప్రాక్టీసు రేసులు జరగనున్నాయని, బుధవారం నుంచి శనివారం వరకు ప్రధాన రేసులు జరుగుతాయని ఆదివారం ముగింపు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



అవుసలి శ్రీశైలం (ఫైల్), ఎరుకలి రాములు (ఫైల్)

**హత్నూర, జులై 3, ప్రభాతవార్త:** హత్నూర పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. హత్నూర మండలం నవాబుపేట గ్రామానికి చెందిన అవుసలి శ్రీశైలం(40), ఎర్కలి రాములు(45) ఇద్దరు ద్విచక్ర వాహనంపై నవాబుపేట నుండి బోర్పట్ల సమీపంలోని మిషన్ భగీరథ పంపుహౌస్‌కు వెళ్తుండగా మల్కాపూర్ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారని హత్నూర ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. సంఘటన విషయం తెలుసుకున్న హత్నూర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇద్దరి మృతదేహాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన అవుసలి శ్రీశైలం నవాబుపేట గ్రామపంచాయతీ ఒకటో వార్డు మెంబర్‌గా కొనసాగుతున్నారు. అతనికి భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. మృతుడు ఎర్కలి రాములు భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఒకే రోజు ఇద్దరు మృతిచెందడంతో నవాబుపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

## ప్రగతిభవన్ వద్ద కెఏ పాల్ హల్‌చల్

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కే.ఏ పాల్ ప్రగతిభవన్ వద్ద హల్‌చల్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసేందుకు వచ్చానన్నారు. దీంతో అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. అకిలేష్ యాదవ్‌కు అపాయింట్‌మెంట్ ఇచ్చి తనకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.

అక్టోబర్2న నిర్వహించబోయే ప్రపంచ శాంతి మహాసభల్లో పాల్గొనేందుకు ఆహ్వానం ఇచ్చేందుకు వచ్చానని పాల్ అన్నారు. దానివల్ల తెలంగాణలో లక్షలమంది ఉద్యోగాలు వస్తాయని అందులో భాగంగానే సిఎం కెసిఆర్‌ను కలిసేందుక ప్రగతిభవన్‌కు వచ్చానని కెఏ పాల్ తెలిపారు. అయినా పోలీసులు అనుమతించకపోవడంతో వెనుదిరిగి వెల్లిపోయాడు.

## సమాచార కమిషన్ సభ్యుల భర్తీకి నోటిఫికేషన్

### చీఫ్ కమిషనర్, ఐదుగురు సభ్యుల నియమకం

### దరఖాస్తుకు ఆగస్టు 4 చివరి తేదీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఖాళీగా ఉన్న సభ్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ఎట్టకేలకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర సమాచార కమిషన్‌కు ఒక చీఫ్ కమిషనర్‌తో పాటు, మరో ఐదుగురు సభ్యుల నియామకం చేయనుంది. సమాచార హక్కు చట్టం 2019 సవరణలకు అనుగుణంగా సెక్షన్ 15, 16 ప్రకారం అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఇందు కోసం తుది గడువును ఆగస్టు 4వ తేదీగా పేర్కొంది. ఇందుకు నిర్దిష్ట ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తును పూర్తి చేసి సమర్పించాలని సూచించింది. కాగా సమాచార కమిషన్‌లోని చీఫ్ కమిషనర్ పదవీ కాలం గత ఏడాది ఏప్రిల్ నెలలో ముగిసినా ఇంత వరకూ కొత్తవారిని ఎవరినీ రాష్ట్ర ప్రభుత్వం నియమించ లేదు. అలాగు ఈ కమిషన్‌లోని మిగిలిన ఐదుగురు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరితో ముగిసిపోయింది.

దీంతో చీఫ్ కమిషనర్, ఇతర సభ్యులు లేకుండా మొత్తం రాష్ట్ర సమాచార కమిషన్ ఉత్సవ విగ్రహంలా మిగిలింది. దీనిపై రాష్ట్ర సమాచార కమిషన్‌కు సభ్యులను నియమించాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో హైకోర్టును ఆశ్రయించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌పైనా ధర్మాసనం సంతృప్తి చెంద లేదు. వివరణ ఇవ్వాలని ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గత నెల చివరి వారంలో జరిగిన విచారణ సందర్భంగా ప్రభుత్వం తీరును హైకోర్టు తప్పుపట్టింది.

# ఉస్మానియాలో వైద్యులు అందిస్తున్న సేవలు భేష్

### ఆకస్మికంగా ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ తమిళిసై

### రోగులకు అందుతున్న వైద్యసేవలపై వాకబు

**హైదరాబాద్ (గోషామహల్), జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ సోమవారం ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి వైద్యులను తెలుసుకున్నారు. గవర్నర్ హోదాలో తమిళిసై ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఉస్మానియా ఆసుపత్రికి చేరుకున్న ఆమెకు వైద్యులు స్వాగతం పలికారు. ఆసుపత్రి వైద్యాధికారులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, వివిధ విభాగాల హెచ్.ఓ.డి.లు, ఆర్.ఎం.ఓలతో ఐదు నిమిషాల పాటు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారులతో కులీకుత్‌బ్‌షా భవనంలో కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎ.ఎన్.ఎస్.యు.ఐ వార్డులను ఆమె పరిశీలించారు. నేరుగా రోగుల వద్దకు వెళ్లి ఆసుపత్రిలో వైద్యులు అందిస్తున్న చికిత్సలను వారి సహాయకులను గవర్నర్ తమిళిసై స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మూడు భవనాల్లో ఉండే ఇన్‌ఫెక్షన్ రోగులను ఒకే భవనంలో నాలుగు అంతస్తుల్లో ఇరుకు ఇరుకు బెడ్లపైన ఉంచి వైద్యపరీక్షలు, చికిత్సలు చేస్తున్నట్లు తెలుసుకున్నారు. వాటిని చూసిన గవర్నర్ అసహనం వ్యక్తం చేశారు. నాలుగో అంతస్థులో వార్డులోనే పలు బాత్రురూంలకు డోర్లు లేవని, అదేవిధంగా రెండు రోజుల నుంచి కుళాయిలో నీళ్లు రావడంలేదని పలువురు రోగులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. రెండవ అంతస్తులోని ఫ్లోరింగ్‌పై కప్పులేకపోవడంతో దాన్ని చూసిన గరవ్నర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఆసుపత్రిలోని ఖాళీస్థలంలో నూతన భవనాలు నిర్మించాలని పలు విభాగాల అధిపతులు గవర్నర్‌కు విన్నవించారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వానికి లేఖ రాస్తానని తెలిపింది.

అనంతరం ఆమె మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రిలో కనీసం మూడువేల నుంచి 4,000 వేల బెడ్లు ఉండాలని, మూడు భవనాల్లో ఉండాల్సిన రోగులను ఒక భవనంలో ఉంచుతున్నారన్నారు. తనకు ప్రభుత్వ సంస్థలపై ప్రత్యేక శ్రద్ధ ఉందన్నారు. ఇరుకుగా ఉన్న ఆసుపత్రిలోని మెరుగైన సేవలు అందిస్తున్న సిబ్బందికి గవర్నర్ అభినందలు తెలిపారు. 2019 సంవత్సరంలో గవర్నర్ అయ్యాక మొదటిసారి వచ్చి ఓజిహెచ్ వైద్యులు కలిసి లేఖ అందించారన్నారు. ఆసుపత్రి భవనం విస్తరించాలని, రోగులకు వార్డులు సరిపోవడం లేదని ప్రభుత్వానికి చెప్పినట్లు తెలిపారు. పేరు గాంచిన ఆసుపత్రిలో ఒకే బెడ్‌పై ఇద్దరిని, ముగ్గురిని ఉంచి వైద్యసేవలు అందించడం ఎంత పట్ల బాధను వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు సరైన డోర్లు లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. త్వరగా ఆసుపత్రి భవనం నిర్మించాలని లేఖ రాస్తే రాజకీయ నేతలా మాట్లాడుతున్నారని అనడం సరైన పద్ధతి కాదన్నారు. సరైన స్థలం లేక బాధపడుతున్నప్పుడు గవర్నర్‌గా వారికి సమస్యలను చూడటం తన బాధ్యత నాకు సమస్యల గురించి చెప్పే హక్కులేదా అన్నారు. నన్ను ప్రశ్నించడానికి బదులుగా సమస్యకు పరిష్కారం చూపితే బావుంటుందన్నారు. ప్రభుత్వం లీగల్ ఇష్యూ అని చెప్పి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. ఈ పర్యటనలో ఎలాంటి రాజకీయ ఉద్దేశాలు లేవన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారని, ప్రజలకు రోగాలు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే పరిస్థితి ఎమిటి అన్నారు. 7.5 ఎకరాల ఖాళీ స్థలంలో ఆసుపత్రిన్ని నిర్మించాలని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా వైద్యులు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



సోమవారం ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై స్వయంగా తెలుసుకుంటున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## ఉస్మానియా కొత్త భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధుల ఏకాభిప్రాయం

### అఫిడవిట్ రూపంలో కోర్టుకు చెబుతాం..

### అనుమతి రాగానే నిర్మాణాలు చేపడతాం : మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ 2015లోనే ఉస్మానియా ఆసుపత్రిని సందర్శించి కొత్త భవన నిర్మాణానికి ఆదేశించారని మంత్రి గుర్తు చేశారు. తదనంతర నిర్మాణం కూల్చవద్దని కొందరు హైకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కోర్టుస్టే ఇచ్చిందని మంత్రి గుర్తు చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు వేసిన ఐఐటీ హైదరాబాద్ నిపుణుల కమిటీ కూడా ఆసుపత్రి అవసరాలకు ఈ భవనం పని చేయదని చెప్పిందని మంత్రి వివరించారు. తదుపరి కోర్టు ఆదేశాల ప్రకారమే సోమవారం హాస్పిటల్ పరిధి ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు తీసుకున్నట్టు మంత్రి తెలిపారు. కొత్త భవనం నిర్మాణానికి ప్రజాప్రతినిధులు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధుల అభిప్రాయాన్ని హైకోర్టుకు అఫిడవిట్ రూపంలో తెలియజేస్తామని చెప్పారు. హైకోర్టు తుది తీర్పు మేరకు కొత్త నిర్మాణం త్వరలో చేపడతామని మంత్రి హరీష్ రావు తెలిపారు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం అంశంపై మంత్రి నిర్వహించిన సమావేశంలో మంత్రులు మహ మూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్సీలు ప్రభాకర్ రావు, వాణీ దేవి, రహమత్ బేగ్, హసన్ ఎఫెండీ, ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్, దానం నాగేందర్, గోపీనాథ్, జాఫర్ హుస్సేన్, కౌసర్ మోయినుద్దీన్‌తోపాటు హెల్త్ సెక్రటరీ రిజ్వీ, సీఎం ఓఎస్డీ గంగాధర్, ఇఎన్‌సీ గణపతిరెడ్డి, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల వద్ద అనిల్ అంబానీ వాంగ్మూలం



**ముంబయి, జులై 3:** పారిశ్రామిక వేత్త అనిల్ అంబానినిఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు సుదీర్ఘ సమయం విచారణ చేసారు. విదేశీ మారకద్రవ్యంచట్టం ఉల్లంఘనలకు పాల్పడ్డారన్న అభియోగాలపై ఆయన్ను ఇడి విచారించింది. రిలయన్స్ గ్రూప్ చీఫ్‌గా ఉన్న ఆయన ముంబయిలోని ఇడి కార్యాలయానికి ఉదయం పదిగంటలకు వచ్చి ఆయన వాంగ్మూలం ఇచ్చినట్లు ప్రకటించారు. ఆయన కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి ఇదొక కొత్తకేసుగా చెపుతున్నారు. బాంబే హైకోర్టు గత ఏడాది సెప్టెంబరులో అంబానికి ఉపశమనం కల్పించింది. 420 కోట్ల రూపాయలమేర పన్ను ఎగవేతకు పాల్పడ్డారన్న అభియోగాలపై ఆయనపై తదుపరి ఉత్తర్వులు వెలువరించేంతవరకూ ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశాలు జారీచేసింది. అంతేకాకుండా ఆదాయపు పన్నుశాఖ అధికారులకు సైతం ఈ ఆదేశాలు వర్తిస్తాయని వెల్లడించడంతో అనిల్ అంబానికి పెద్ద ఊరట లభించినట్లయింది. ఇపుడు తాజాగా విదేశీమారకద్రవ్యచట్టం నిబంధనలు ఉల్లంఘన జరిగిందన్న అభియోగాలపై కొత్తకేసును అనిల్ అంబాని ఎదుర్కొంటున్నారు.

## 5 నుంచి మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదలీలు

### 14న ప్రొవిజనల్ ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్స్ లిస్టు ప్రకటన

### షెడ్యూల్ విడుదల చేసిన పాఠశాల విద్య డైరెక్టర్

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదలీలకు అవకాశం కల్పిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ షెడ్యూల్‌ను జారీ చేశారు. బదలీలను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బదలీలకు సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం జారీ చేశారు. ఈ నెల 5 నుంచి ఆన్‌లైన్‌లో బదలీల దరఖాస్తులను స్వీకరించనున్నారు. అదే రోజు ఖాళీల వివరాలను జులై 5న ప్రకటించనున్నారు. అదే రోజు నుంచి బదలీల దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్‌టైటిల్‌మెంట్ పాయింట్లను ఈ నెల 14న ప్రకటిస్తారు.

వాటిపై అభ్యంతరాలను 16, 17 తేదిల్లో స్వీకరిస్తారు. 18, 19 తేదిల్లో బదలీలకు సంబంధించిన వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పించారు. 21 నుంచి 23 వరకు బదలీలకు సంబంధించిన ఆర్డర్లను జారీ చేయనున్నారు. బదలీల ఆర్డర్లపై అభ్యంతరాలను ఈ నెల 23 నుంచి 29 వరకు స్వీకరించనున్నారు. పూర్తిసమాచారం కోసం పాఠశాల విద్య అధికారి వెబ్‌సైట్‌లో చూడాలని పాఠశాల విద్య డైరక్టర్ సూచించారు.

### బదలీ షెడ్యూల్ జారీ పట్ల టిఎస్ యుటి ఎఫ్ హర్షం

మోడల్ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల బదలీల షెడ్యూల్ విడుదల పట్ల టీఎస్ యూటీఎఫ్, టీఎస్ఎంఎస్‌టీఎఫ్ హర్షం ప్రకటించింది. పదేళ్లుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు గత కొన్ని సంవత్సరాలుగా బదలీలు కావాలని కోరుకుంటున్నారని .. ఎట్టకేలకు రాష్ట్ర విద్యాశాఖ బదలీలు నిర్వహించడానికి అంగీకరించి బదలీల షెడ్యూల్ జారీ చేయడాన్ని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, టీఎస్ఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ మహేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. బదలీలు పారదర్శకంగా పూర్తి కావడటానికి అధికారులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.

## నీట్ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్

### తెలంగాణ స్టేట్ 1వ ర్యాంకులతో చరిత్ర సృష్టించిన శ్రీచైతన్య



**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** నీట్-2023 ఫలితాల్లో 720కి 720 మార్కులతో ఆలిండియా 1వ ర్యాంక్, ఇటీవల విడుదలైన ఏపీ స్టేట్ ర్యాంకుల్లోనూ 1వ ర్యాంక్(బి వరుణ్ చక్రవర్తి)తో చరిత్ర సృష్టించిన శ్రీచైతన్య నేడు విడుదలైన తెలంగాణ లోనూ స్టేట్ 1వ ర్యాంక్ (రఘురామ్‌రెడ్డి) సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసా గించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసు కెళ్తింది. శ్రీచైతన్య విద్యార్థులే స్టేట్ 1వ ర్యాంక్ రఘురామ్‌రెడ్డి, 2వ ర్యాంక్ బి జాగృతి, 4వ ర్యాంక్ ప్రాచి గిల్డా, 5వ ర్యాంక్ డి గురు శశిధర్, 6వ ర్యాంక్ టి వరుణ్ రెడ్డి, 9వ ర్యాంక్ జె సుధీక్ష, 10వ ర్యాంక్ వి సుహిత్‌తో 10 లోపు 7, టాప్ 100లోపు 67 ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సారి రాష్ట్ర, జాతీయ మెడికల్ కాలేజీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదేనని నిరూపించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, నిరంతరం శ్రమించే దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

డిజిటల్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్‌టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందించారు.

## మణిపూర్ హింసపై సమగ్ర నివేదిక కోరిన సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 3:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ఎగిసిపడుతున్న జాతుల వైరంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. సోమవారం విచారణచేసిన సుప్రీం బెంచ్ తాజా పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, మనోజ్‌మిశ్రాలతోకూడిన ధర్మాసనం మణిపూర్ హింసకారణంగా నిరాశ్రయులయిన కుటుంబాలకు పునరావాసం శిబిరాలు, ఇళ్లు కోల్పోయిన ప్రజలకు చేపట్టిన పునరావాసం నివేదికలు, బలగాల మొహరింపు, శాంతిభద్రతలపరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అలాగే ఆయుధాల రికవరీపైనా నివేదిక ఉండాలని సూచించింది. ఈనెల 10వ తేదీనాటికి సమగ్ర నివేదిక ఇవ్వాలని, ఆరోజే మళ్లీ విచారణచేస్తామని సుప్రీంబెంచ్ వెల్లడించింది. మణిపూర్ హింసాకాండపై ఎన్‌జిఒ సంస్థలు పిటిషనేళ్ల దాఖలుచేసాయి. మైనార్టీ కుకీ తెగవాసులకు సైనికరక్షణ కల్పించాలని, వారిపై దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా కేంద్రం తరపున మణిపూర్‌ప్రభుత్వం తరపున హాజరయ్యారు. రాష్ట్రంలో పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, స్థానిక పోలీస్‌తోపాటు మణిపూర్‌రైఫిల్స్, సిఎపిఎఫ్ కంపెనీలు 114 ఆర్మీ కాలమ్స్ అక్కడ విధుల్లో ఉన్నాయన్నారు. అలాగే మణిపూర్ కమాండోలు కూడా రెండుతెగలమధ్య నలుగుతున్న వైరాన్ని కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నాయని తెలిపారు. 24 గంటల పాటు విధించిన కర్ఫ్యూను ఇపుడు ఐదు గంటలకు సడలించామని తెలిపారు. కుకీగ్రూప్‌ల తరపున సీనియర్ న్యాయవాది కోలిన్ గోన్సాల్వెజ్ హాజరవుతున్నారని, మతపరమైన కోణం ఇవ్వవద్దనిసూచించారు. కుకీతెగను రూపుమాపుతామని ప్రకటిస్తున్నారని, కుకీలపై దాడులు హింస రాష్ట్రప్రభుత్వమే రెచ్చగొడుతోందని తెలిపారు. గతనెల 20వ తేదీ ఈ పిటిషన్‌ను అత్యవసర విచారణచేసేందుకు వెకేషన్‌బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తిరస్కరించారు. ఎన్జీఒ తరపున హాజరయిన గోన్సాల్వెజ్ మాట్లాడుతూ 70 మంది గిరిజనులు ఈ జాతుల వైరంలో ప్రాణాలు కోల్పోయారని వాదించారు. హింసకు ప్రధానకారణం మణిపూర్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులేఅని మెజార్టీ జనాభా ఉన్న మైటీ తెగ ప్రజలను ఎస్టీజాబితాలోచేర్చాలన్న ఉత్తర్వులే హింసకు ఆజ్యంపోసాయని, అయితే వీటిపై సుప్రీంకోర్టులో పిటిషన్ విచారణలో ఉందని అడ్వకేట్‌జనరల్ వివరించారు. కేసు విచారణను ఈనెల 17వ తేదీకి వాయిదావేసారు.




### ఢిల్లీ లిక్కర్ స్కాం..

## మనీష్ సిసోడియాకు మరోసారి బెయిల్ నిరాకరణ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి నాలుగు నెలలుగా తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్య మంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ హైకోర్టులో మరోసారి చుక్కెదురయ్యింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. ఇంత కు ముందు పలుమార్లు సిసోడియా బెయిల్ పిటిష న్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడం తెలిసిందే. తాజాగా సోమవారం నాడు ఆయన బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరి గాయి. సిసోడియా తరపు న్యాయవాది బెయిల్ కోసం గట్టిగానే వాదించారు. అయితే సిబిఐ తరపు న్యాయవాది దీనిని వ్యతిరేకించారు. లిక్కర్ స్కాం కేసు విచారణ కీ లక దశలో వున్నందున సిసోడియాకు బెయిల్ మంజూరు చేయడం సరికాదని ఆయన కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు సిసోడియా బెయిల్ పిటిషన్‌ను తిర స్కరించింది. దీంతో పాటు ఇదే కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ కమ్యూనికేషన్స్ ఇంఛార్జి విజయ్ నాయర్, హైదరాబాద్‌కు చెందిన చార్టెట్ అకౌంటంట్ బోయినపల్లి అ భిషేక్ రావు, లిక్కర్ కంపెనీ మేనేజర్ బినోయ్ బాబుల బెయిల్ పిటిషన్లను కూడా ఢిల్లీ హైకోర్టు డిస్మిస్ చేసింది.

## రాష్ట్రంలో 15 మంది డిప్యూటీ కలెక్టర్ల బదలీ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో తొలుత 15 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులను జారీ చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో రెవెన్యూ డివిజనల్ అధికార్లుగా పనిచేస్తున్న వారిని ఆయా జిల్లాలకు అదనపు కలెక్టర్లుగా బదిలీ చేశారు. అలాగే వీరితో పాటు, మరికొంత మంది రెవెన్యూ డివిజనల్ అధికారులను బదిలీ చేశారు. వీరే కాకుండా పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న ఇంకో ముగ్గురిని కూడా ఈ బదిలీల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లుగా బదిలీ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### వివేకా హత్య కేసు..

## వివేకా పిఏ పిటిషన్‌పై విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆయన వద్ద గతంలో పిఏగా పనిచేసిన ఎంవి కృష్ణా రెడ్డి దాఖలు చేసిన పి టిషన్‌పై సుప్రీం కోర్టులో సోమవారం జరిగిన విచారణ బుధవారానికి వాయిదా పడింది. వివేకా హత్య కేసులో సిబిఐ తనను అనుమానితుడుగా చూడడంపై కృష్ణారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేస్తూ దీనిని కొట్టివేయాలని, తనను కేవలం బాధితుడుగానే పరిగణించాలని ఆదేశాలు ఇవ్వాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు జరిగాయి.

ఈ పిటిషన్‌ను హైకోర్టుకు పంపుతామని సుప్రీం కోర్టు ఇంతకు ముందే చెప్పగా తన ఇక్కడే జరిగితే బాగుంటుందని కృష్ణా రెడ్డి కోరారు. ఈ కేసులో మొదట పోలీసులకు ఫిర్యాదు చేసిందే తానని, ఈ క్రమంలో తాను బాధితుడుగానే వున్నానని, అయితే సిబిఐ మాత్రం తనను అనుమానితుడుగా పేర్కొం టూ ఛార్జిషీట్ దాఖలు చేసిందని కృష్ణా రెడ్డి సుప్రీం కోర్టుకు నివేదించారు. అయితే కృష్ణా రెడ్డి పిటిషన్ ను వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది అభ్య ం తరం వ్యక్తం చేశారు. మొదట ఫిర్యాదు చేశాడు కాబట్టి బాధితుడుగా చూడాలని కృష్ణా రెడ్డి కోరడం సరికాదని సునీతా రెడ్డి తరపు న్యాయవాది వాదించారు. దీనిపై జోక్యం చేసుకున్న జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో కృష్ణా రెడ్డిని బాధితుడుగా చూడాలా...? లేదా...? అనే విషయం వరకే తాము పరిగణలోకి తీసుకుంటా మని, మిగిలిన విషయాలన్నీ హైకోర్టుకే చెప్పాలని సూచించింది.

ఈ కేసుకు సంబంధించి ప్రతివాదిగా వున్న దస్తగిరికి నోటీసులు ఇవ్వడంతో పాటు దీనిపై తదుపరి విచారణను బుధవా రానికి వాయిదా వేసింది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్ గజ్వేల్ సిద్దిపేట జిల్లా నిట్.నం. EE/R&B/GAJWEL/SDPT DIST/01/2023-24 తేదీ: 03.07.2023 ప్రకారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ (R&B) డివిజన్‌లో ఒక పనికి టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరియు తదుపరి వివరాలను 05.07.2023, 8.00గం. నుండి tender.telangana.gov.in వద్ద. చివరి తేదీ : 21.07.2023 సా.4.00గం.వరకు.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B).
DIPR.No.890-DP/CL/Advt/1/2023-24
తేదీ: 03.07.2023

వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకు గాక, భావాలకు విలువనిస్తాయి.


- డి. టోక్విల్లి

# చుక్కల్లో కూరగాయల ధరలు!

చేయబోయే పనిని గుర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో అధ్యయనం చేయడం నైపుణ్యం, సంపూర్ణంగా అమలు చేయడం సామర్థ్యం అంటారు. కొన్ని సందర్భాల్లో పాలకులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులతోపాటు ఊహించని విధంగా పెరిగిన, పెరిగిపోతున్న కూరగాయల ధరలు సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా టమోటా ధరలు ఆకాశాన్నంటాయి. కిలో వంద రూపాయల నుండి రూ.160వరకు పెరిగిపోయాయి. వర్షాలు పడడం మరింత ఆలస్యం అయితే రెండువందల రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంత చొరవచూపి రైతుబజార్ల ద్వారా కిలో యాభైరూపాయలకు అందిస్తున్నది. ఒక్కరికి ఒకే కిలో అంటూరేషనింగ్ పెట్టారు. ఇంటిల్లిపాదీ కొన్ని చోట్ల క్యూలు కట్టి కిలోచొప్పున తీసుకుంటున్నారు. బహుశా టమోట చరిత్రలో ఇలాంటిపరిస్థితుల్లో గతంలో లేవనే చెప్పొచ్చు. మొన్నటివరకు కిలోపది, ఇరవై రూపాయల వరకే అన్న టమోట ఒక్కసారిగా ఎందుకు ఈ స్థాయికి పెరిగిపోయిందో చెప్పలేకపోతున్నారు. అంతకు ముందు కొనేవారు లేక కోసిన కూళ్లు కూడా రాక ఎన్నో క్వింటాళ్లు రోడ్లమీద పారబోసిన రైతులెందరో ఉన్నారు. పాలకులకు ముందస్తు వ్యూహంలేకపోవడం, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు సలహాలు ఇవ్వలేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. అదే సమయంలో కొందరు దళారులు ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ఉల్లిగడ్డ విషయంలో కూడా ఇదే జరిగింది. దేశవ్యాప్తంగా కూరగాయల సాగు రానురాను తగ్గిపోతున్నది. కూరగాయల రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే కూరగాయలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం పాలకుల కనీసకర్తవ్యం. రైతులకు ఆమేరకు చేయూతను అందించి ప్రోత్సహిస్తేనే అది సాధ్యమవుతుంది. గత రెండుమూడు దశాబ్దాలుగా ఆ బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. భారత్‌లో దాదాపు డెబ్బైలక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సుమారుపది కోట్ల టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా.కానీ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కావలసిన ఉత్పత్తి జరగడంలేదు. ప్రస్తుత అవసరాల్లో అరవై శాతం మాత్రమే తీరుతుందని అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రెండు దశాబ్దాల్లో పెరగబోతున్న జనాభాకు కూరగాయల లోటు తీవ్రంగా ఉండబోతున్నది.


వాస్తవంగా చూస్తే ప్రపంచంలో కూరగాయల ఉత్పత్తిలో చైనా తర్వాత రెండోస్థానం భారతదే.కానీ మన ఉత్పాదకత ప్రపంచ సగటుతోకానీ చైనాతో గానీ పోల్చితే చాలా తక్కువనే చెప్పొచ్చు. కాలం చెల్లిన నాసిరకం విత్తనాలతో మనరైతులు సాగుచేస్తూ నష్టపోతుంటే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనవంగడాలతో చైనా లాంటిదేశాలు తమ ఉత్పాదకతను యేడాదియేడాదికి పెంచుకుంటూ ముందుకు వెళ్లుతున్నాయి. ఇక దేశంలో 175రకాల కూరగాయలు పండిస్తున్నా టమోట,క్యాబేజీ,కాలిఫ్లవర్, వంగ, ఉత్పత్తులే అధిక శాతం ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఫలితంగా బీదాబిక్కే కాదు సామాన్యులు, మధ్యతరగతి వారు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్నడబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కూలినాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతా. కూరగాయల సాగు పెంచడం ఒక్కటేదీనికి పరిష్కారమనేది అందరికి తెలిసిందే. సహజంగా కూరగాయల సాగు నగరాలకు, పట్టణాలకు సమీపంలోఉన్న గ్రామాల్లో చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. నగరాలపట్టణాల పరిసరప్రాంతాల భూముల్లో ఎనభైశాతంపైగా ప్లాట్లుగా మారిపోయాయి. దీనికితోడు గిట్టుబాటుకూడా కాకపోవడంతో కూరగాయల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. పంట ఏకకాలంలో మార్కెట్‌లోకి వస్తే ధరలు కుప్పకూలుతున్నాయి. గిట్టుబాటుధరలు లభించక కూరగాయల రైతులు నష్టపోతున్నారు.కష్టమోనష్టమో అలవాటైనసాగు అని మరొకసారి ప్రయత్నం చేద్దామని ధైర్యం చేస్తున్న కొందరు కూరగా యల రైతులకు చేదు అనుభవాలే మిగులుతున్నాయి. రకరకాల కారణాలతో నష్టాల ఊబిలో ఇరుక్కుపోతున్నారు. దీనికితోడు దళారుల హస్తలాఘవంతో మరింతగా ఇక్కట్లపాలవుతున్నారు. రైతుబజార్లను రైతులే నేరుగా వినియోగదారులకు అమ్ముకునేవ్యవస్థను ఏర్పాటు చేసినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేదు. దళారులే రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించుకున్నారు. ఇది అధికారులకు కూడా తెలియందికాదు. అయినా ఏమీ చేయలేని నిస్సహాయకస్థితి. కొండెక్కిన కూరగాయల ధరలు ఇప్పట్లో దిగివచ్చే అవకాశాలు కన్పించడంలేదు. దళారుల చేతిలో దగాపడుతున్న రైతులు కూరగాయల సాగువిస్తీర్ణం తగ్గించుకోవడంతో రానున్న రోజుల్లోపరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. విత్తే స్థాయి నుంచి విక్రయించే వరకు కూరగాయల రైతులను ఆదుకుంటేతప్ప ఈపరిస్థితి అధిగమించలేమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది.



కార్లైల్

## ప్రజావాక్కు



### నిత్యావసరాల ధరలు పైపైకి

**రుతుపవనాలు** ఆలస్యం కావడంతో వర్షాలు లేక కూరగాయలు,నిత్యావసరాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు దూసుకుపోతున్నాయి. టమోట సెంచరీ దాటిపోగా ఇతర కూరగాయలు ధరలు సైతం దాదాపుగా అర్ధసెంచరీ దాటాయి. క్యాబేజీ, బీరకాయ, పచ్చి మిర్చి, బెండ,దొండవంటి కూరగాయలు సైతం కిలో అరవై రూపాయల నుండి ఎనభై రూపాయల వరకు పలుకుతున్నా యి. ఇతర నిత్యావసరాలైన ఎండుమిరపకాయలు, పల్లీలు, పప్పులు సైతం అందనంత ఎక్కువ ధరలో సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. నిత్యావసరాల ధరల అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ప్రశ్నించడం మన బాధ్యత

**అవినీతి,** అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్నచూపుచూస్తారు.వాళ్లుమంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోటప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరినీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

**రాష్ట్రంలో** పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17 నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.

-ఎన్.కృష్ణ, కృష్ణాజిల్లా

### మందగిస్తున్న మౌలిక రంగాలు

**దేశ** అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3 శాతం నుండి 4.3శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీకరిగిపోయాయి.ఈ నెల23తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 2,901 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి.అక్టోబర్ 2021లోఫారెక్స్ రిజర్వుల రికార్డుస్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### మానసిక రుగ్మతలు నివారించాలి

**ఇటీవలకాలంలో** ప్రజలలో మానసిక రుగ్మతలు ఎక్కువైనాయి. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలలో పాపభీతి దైవభక్తి లేకుండాపోయింది. పురాణకాలంలో శ్రీరామచంద్రుడు, సత్యంకోసం14ఏళ్లు అరణ్య వాసం చేశాడు. పంచపాండవులు అస్త్రశస్త్రాలు చేతిలో ఉండికూడా సత్యంకోసం 12ఏళ్లు అరణ్యవాసం. ఒకయేడు అజ్ఞాతవాసం చేశారు. సాక్షాత్తు భగవంతుడు శ్రీకృష్ణుడు అండదండలు ఉండి కూడా పాండవులు కష్టాలు పడ్డారు. మనమెంత ప్రతి మనిషికి కష్టాలు సుఖాలు కామనే. కావునా ప్రతి భారతీయుడు పురాణగ్రంథాలు చదివి వాటి సారాన్ని గ్రహించాలి.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

**బ్యాంకు** ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇటువంటివి ప్రభుత్వరంగ బ్యాంకులలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రూ. 36,012 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐ తెలిపింది. ఇటువంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తి వివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోకపోవడమే.

-కె.నరేంద్రకుమార్, కర్నూలు

# వ్యవసాయ సంఘాలను బలోపేతం చేయాలి

*ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్యబ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా రైతాంగం పంట రుణాలు పొందటం తేలిగ్గా ఉంటుంది. ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంటరుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ, ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుము 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. నేడు ఈ సంఘాలు కుదించుకుపోతూ పంట రుణాలతోపాటు రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నాయి. భారతదేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. రైతుల బాధలను తగ్గించడానికి గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారి నుండి రక్షణ కల్పిస్తామంటూ బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలో రైఫీనెస్ తరహా సహకార ఉద్యమాన్ని అనుసరించింది. పూణె, అహ్మద్‌నగర్‌లోని రైతులు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో సహకార సంఘం అనే పదం ముందుకు వచ్చింది. 1903లో బెంగాల్ ప్రభుత్వ సహకారంతో మొదటి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1904 కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ యాక్ట్ ఆఫ్ ఇండియా 1904లో రూపొందించబడింది. 1912లో ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి మరో సహకార చట్టం రూపొందించారు.1918లోసహకారం రాష్ట్ర అంశంగా మార్చారు. 1938లో రుణమాఫీ, భూమి మెరుగుదల కోసం రుణాలు అందించడానికి భూమి తనఖా బ్యాంకులు ఏర్పడ్డాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 1939లో సీజనల్ అగ్రికల్చర్ కార్యకలాపాల కోసం సహకార సంఘాలను రీఫైనాన్సింగ్స్ చేయడం జరిగింది. రైతాంగ ఆందోళనలకు భయపడి వలస పాలకులు వ్యవసాయ సహకార చర్యలు తీసుకున్నా అవేవీరైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడలేకపోయాయి. అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగం ఎడల,వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎడల వలస పాలకుల విధానాలనే అనుసరిస్తున్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ రైతాంగానికి రుణాలు అందకుండా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుండి జిల్లా సహకార బ్యాంకులకు, దాని నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అవుతాయి. ప్రాంతీయ బ్యాంకులు ప్రాథమిక సహకార కమిటీల రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు చిన్న మొత్తాల రుణగ్రహీతలకు రుణ సహకారం అందించాలి.ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరైనరీతిలో నెరవేర్చలేకపోతున్నాయి. ఇవి ఇచ్చే రుణమొత్తం తగ్గిపోతూ నామమాత్రంగా తయారైంది.1980



సంవత్సరం వరకు రైతాంగానికి రుణాలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాల, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకులు ప్రైవేటీకరణ విధానాల వలన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్యరుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్య ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండగా 63వేల సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు.ఉన్న సంఘాలనే మూతపడేలా చేస్తున్న కేంద్రప్రభుత్వం కొత్తగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడం, రైతాంగాన్ని మోసం చేయడమే. రాబోయే సాధారణ ఎన్నికల్లో రైతాంగం ఓట్లుపొందడం కోసం రైతాంగాన్ని మభ్యపెట్టేందుకే కొత్త సంఘాల ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లో 4061 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం పంట రుణాలకే పరిమితంగా ఉన్నాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి.ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయడం, వాటి అవినీతికి నిదర్శనం.రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45 శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016-17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్ 35, రాజస్థాన్ 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా వీరిలో సంస్థాగత రుణాలు పొందినవారు 16,21,19 శాతం ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూ యజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నరవరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వుబ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించడం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015-16లో సహకార బ్యాంకులద్వారా రైతులకు ఇచ్చినరుణాలు 17 శాతం ఉంటే 2018 నాటికి 12 శాతం తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలుతగ్గి,వాణిజ్యబ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76 శాతం రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువగా పొందుతున్నాయి. ఇంతకముందు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి. ●

# సంపన్నుల వలసల ప్రభావం ఎంత?



డాక్టర్ తిరుణహరి శేషు

పదిహేడువందల యాభైయేడు నుంచి 1947 వరకు అంటే దరిదాపు 200 సంవత్సరాలు బ్రిటిష్‌వారు భారతదేశాన్ని పరిపాలించిన రోజులలో భారతదేశం నుండి హోంఛార్జీల రూపంలో (బ్రిటిష్ సైన్యానికి అధికారులకు చెల్లించే జీతాలు, పెన్షన్లు అప్పులపై వడ్డీ) ఎంత సంపద తరలించ బడిందో తెలుసుకోవడానికి దాదాబాయి నౌరోజీ డ్రైన్ థియరీని (సంపద తరలింపు) ప్రతిపాదించారు అంటే బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశం నుండి బ్రిటిష్ హోం చార్జీల రూపంలో సంపద తరలించబడింది అనేది నాటి సత్యం. అయితే ప్రస్తుతం భారతదేశంలోని సంపన్నులు విలాసవంతమైన జీవనం మెరుగైన శాంతిభద్రతలు కాలుష్యానికి తావులేని చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం తక్కువపన్నులు కల ఆస్ట్రేలియా యూఏఈ, సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్ లాంటిదేశాలకు తరలివెళ్తున్నారనేది నేటి వాస్తవం. 2022లో 7500 మంది సంపన్నులు 2023లో దరిదాపు 6500 మంది సంపన్నులు భారత్ నుండి విదేశాలకు వెళ్లిపోయే అవకాశంఉందని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు సంపన్నుల కదలికల తీరుపై విశ్లేషించే హెన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023 వెల్లడి చేసింది. ఒక్క భారతదేశం నుండికాదు చైనా, యూకే, రష్యాఅలాంటి దేశాల నుండి కూడా సంపన్నులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని హెన్లీ రిపోర్టు అభిప్రాయపడింది. ఒక మిలియన్ డాలర్లకంటే ఎక్కువ సంపద ఉన్నవారు అల్ట్రా రిచ్‌గా 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న వారిని సెంటీ మిలియన్లుగా ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్నవారిని బిలియనీర్లుగా పిలవబడుతున్నారు. భారతదేశంలో బిలియనీర్లసంఖ్య ఒకసంవత్సర కాలంలో 122 నుండి 166కు పెరిగింది అని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి చేసింది. అమెరికా, చైనాల తరువాత బిలియనీర్లు అత్యధికంగా ఉన్న మూడో దేశం భారత దేశమే. భారతదేశంలో ఒక మిలియన్ డాలర్ల నుంటి ఒక బిలియన్ డాలర్లకంటే ఎక్కువ




సంపద కలవారు దరిదాపు 345842గా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే చైనా, భారత్ లాంటి దేశాలలో ప్రతి సంవత్సరం సంపన్నుల సంఖ్య పెరగడమే కాదు ఈ రెండు దేశాల నుండి పెద్ద మొత్తంలో సంపన్నులు వలస వెళ్లుతున్నారు అనేది కూడా వాస్తవం. భారతదేశంలో 40 శాతంపైగా సంపద కేవలం ఒక్క శాతంసంపన్నుల చేతిలోనే కేంద్రీకృతమైందని ఆక్స్‌ఫామ్2002 నివేదిక తెలియచేస్తుంది. ఇలా సంపదను ఇక్కడ పోగేసుకున్న వారందరూ విదేశాలకు తరలి వెళ్లడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతుందా అనే చర్చకూడా జరుగుతుంది. వలస వెళుతున్న మెజార్టీ సంపన్నులు విలాసవంతమైన సౌకర్యవంతమైన జీవనం హోదా కోసం వెళుతున్నారు. వారి పెట్టుబడులను వ్యాపారాలు ఇక్కడే ఉండటం వలన ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రపంచీకరణ సాంకేతికీకరణ నేపథ్యంలో పెట్టుబడులు వ్యాపారాలు ఎవరు ఎక్కడ నుంచైనా నిర్వహించే వెసులుబాటు ఏర్పడింది. కాబట్టి సంపన్నుల వలసల వలన పెద్దగా ప్రభావం ఉండకవపోచ్చు. కానీ సంపన్నులతోపాటు వారు పెట్టుబడులు కూడా తరలిపోతేనే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఏర్పడుతుంది. భారత్ నుండి మిలియనీర్లు వెళ్లిపోతున్నా పెద్దగా నష్టం ఉండదు. దేశంలో అంతకంటే ఎక్కువ మిలియనీర్లు తయారవుతారని న్యూ వరల్డ్ వెల్త్ పరిశోధక సంస్థ చీఫ్ ఆండ్రూ అమోయిల్స్ అభిప్రాయపడినారు. ఆరోగ్యకరమైన జీవనం పన్నుల సరళత్వం వారి సంపదకి రక్షణ,ఆర్థిక స్వేచ్ఛ లాంటి అంశాలు సంపన్నులు వలస వెళ్లడానికి కారణమవుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో భారతదేశం పెట్టుబడుల ఆకర్షణపైనే కాకుండా సంపన్నులను కూడా ఆకర్షించగలగాలి. విదేశాలకు వెళ్లే సంపన్నుల సంఖ్యను తగ్గించగలగాలి. బ్రిటిష్ కాలంలో భారతదేశం నుండి సంపద తరలిపోతే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అవకాశాలు లేక మేధో సంపత్తి తరలిపోయింది. ఇప్పుడు సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత సంపన్నులు తరలిపోతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే వలసల రూపం మారింది కానీ వలసలు మాత్రం ఆగలేదు. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లు భారతదేశంలో సంపన్నులు పెరగడమేకాదు అసమానతలుకూడా పెరుగుతున్నాయి. కాబట్టి అసమానతలు తగ్గకుండాప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా మెజార్టీ ప్రజలకు ఉపయోగం ఉండదు. ●

# యుగ పురుషుడు వివేకానందుడు



రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మిక చింతనను, విదేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి ఆయన. అమెరికాలోని చికాగోలో, ఇంగ్లాండులో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలను భారతసమాజం గర్వంగా గొప్పగా నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుంది. పాశ్చాత్య దేశాల్లో అడుగు పెట్టిన తొలి హిందూ సన్యాసి కూడా వివేకానందుడే కావడం విశేషం. ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. 'లేవండి, మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానందుని వ్యక్తిత్వాన్ని ఆయన జయంతి, వర్ధంతుల సందర్భంగా భారతీయులు యేటా స్మరించుకుంటున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుతోంది. స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12 తేదీన మకర సంక్రాంతి రోజున ఒక బెంగాలీ కుటుంబంలో కోల్‌కత్తాలో జన్మించారు. జులై 4, 1902న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య, తత్వశాస్త్ర గ్రంథాలు, నవలలు, చరిత్రలు, అన్ని మతాల గ్రంథాలు, ఇలా ఎన్నో చదివేవారు. జీవించింది కేవలం 39 సంవత్సరాలే కానీ శతాబ్దాల పాటు చెరిగిపోని ముద్రవేశారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల మధ్య ఒక వారధి నిర్మించారు. మన దేశానికి ప్రపంచ దేశాల్లో గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి. ఆయన జీవితం మొత్తం మీద తనకుంటూ చేసుకున్నది, దాచుకున్నది ఏది లేదు. ఆయన విదేశాలలో ఎలాంటి ముద్ర వేశారంటే ఇప్పటికి అమెరికాలో ఒక వీధికి 'స్వామి వివేకానంద స్ట్రీట్' అని పేరు పెట్టుకున్నారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, లోకమాన్యతిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి ఎంతో మంది స్వాతంత్ర్యయోధులకు వివేకానందుడే ఆదర్శం. 'మీరు ఇండియా గురించి తెలుసు కోవాలనుకుంటే స్వామి వివేకానంద గురించి చదవండి' అన్నారు విశ్వకవి ఠాగూర్. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. రామకృష్ణ మఠాన్ని స్థాపించి తద్వారా భారతీయ యువతకు దిశా నిర్దేశం చేశారు. భారత దేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు.అందుకే 'డబ్బు లేనివాడు కాదు, జీవితంలో ఒక ఆశయం అంటూ లేనివాడు అసలైన పేదవాడు' అనే వారు వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బతకమని' దేనికి భయపడవద్దని చెపుతుండే వారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంత మంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మనదేశంలో యువత మనసులో స్ఫూర్తినింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయనపుట్టిన రోజు జనవరి 12ను 'నేషనల్ యూత్ డే'గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో, పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. వ్యక్తి విజయవంతమైన జీవితం గడపడానికి కొన్ని సూత్రాలను వివేకానందుడు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనలతో వ్యక్తిలో నిస్వార్థమైన వైఖరులు ఏర్పడతాయని వివరించారు. సుఖదుఃఖాలు నాణేనికి రెండు పార్శ్వాలు లాంటివి. కాబట్టి సానుకూల దృక్పథంతో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు ఏడుస్తూ కూర్చుంటే సమయం వృథా అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. విశ్వంలో ప్రతి అంశం తార్కిక ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి తార్కిక ఆలోచనలతో ప్రపంచాన్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. ఎవరి సామర్థ్యంపై వారికినమ్మకం ఉండాలి. ఇతరులపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలి. 'మందలో ఉండకు, వందలో ఉండటానికి ప్రయత్నించు' ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు. అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది.ఇలా యువతకు వివేకానందుడు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. జీవితం నిరాశనిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయభ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు, సూక్తులను చదవాలి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు యుగపురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ●



నేడు స్వామి వివేకానంద వర్ధంతి

# అజిత్‌వర్గంఎన్సీపి అధ్యక్షుడుగా ఎంపి సునీల్ తత్కారే

**ముంబయి,జులై 3:** మహారాష్ట్రలోఎన్సీపీ రాజకీయాలు ఊపందుకుంటున్నాయి. ఎవరికి వారే తమతమ నియామకాలు చేసుకుంటున్నారు. ఎన్సీపీ అధినేత శరద్‌పవార్‌కు ఇద్దరు ఎంపిలు, తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్లకు లేఖరాయాలంటూ పవార్ కుమార్తె పార్టీ వర్కింగ్ అధ్యక్షురాలు సుప్రియాసూలే లేఖరాస్తే ఇపుడు అజిత్‌పవార్ వర్గం తమ వర్గం ఎన్సీపికి రాష్ట్ర అధ్యక్షుడుగా లోక్‌సభ ఎంపి సునీల్ తత్కారేని నియమించింది. తాముసైతం



ఎన్సీపీ నేతలమేనని, శరద్‌పవార్ ఎన్సీపికి జాతీయ అధ్యక్షుడని ప్రకటించారు. మెజార్టీఎన్సీపి ఎమ్మెల్యేలు తమ వెంటే ఉన్నారని, మాపై అనర్హతవేటు వేసే అధికారాలు వారికి లేవని, పార్టీ గుర్తు, పేరు కూడా తమతోనే ఉన్నాయని అజిత్‌ఫవార్ వెల్లడించారు. సునీల్ తత్కారే ప్రస్తుతం రాయ్‌గఢ్ నియోజకవర్గంనుంచి ఎంపిగా కొనసాగుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే కేబినెట్‌లో ఆయన కుమార్తె అదితి తత్కారే మంత్రిగాప్రమాణంచేసారు. అంతకుముందు ఎన్సీపికి జాతీయ కార్యదర్శిగాకూడా పనిచేసారు. పార్టీ అధ్యక్షుడిగాప్రకటించిన వెంటనే శరద్‌పవార్ సునీల్‌ను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఆయనపై చర్యలు తీసుకోవాలని పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియాసూలే సిఫారసుచేసారు. సునీల్ తత్కారే భూ ఆగ్రమణ కేసులు, ఆదాయానికి మించిన ఆస్తులున్నట్లు ఉన్న కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నారు. అయినా కానీ2016లో ఎసిబి ఆయనపై కేసులునమోదు చేసింది. మహారాష్ట్ర నీటిపారుదల కుంభకోణంలో జరిగిన కోట్లాదిరూపాయల అవినీతిలో సునీల్‌ప్రమేయం ఉందని ఆయనపై కేసులునమోదయ్యాయి. 2010 నుంచి 2014 మధ్యకాలంలో ఆయనపై ఈకేసు విచారణజరుగుతోంది. రాయ్‌గడ్‌లోని కోండనే ఇరిగేషన్‌ప్రాజెక్టులో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని, నిబంధనలు ఉల్లంఘించారన్నది ఆయనపై అభియోగాలునమోదయ్యాయి. 2015లో ఆనాటి సీఎం దేవేంద్రఫడ్నవిస్ ప్రభుత్వమే ఆయనపై విచారణకు ఆదేశించడం విశేషం. రాష్ట్ర అధ్యక్షుడుగా తాను, తన కుమార్తె ఏక్‌నాథ్‌షిండేప్రభుత్వంలో మంత్రిగానుప్రమాణస్వీకారంచేసారు. అయితే అజిత్‌పవార్‌మాత్రం తనకు ఎన్సీపిలోని 40 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నదని, ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా తమకే మద్దతిస్తున్నందున అసలైన ఎన్సీపీ మాదేనని వాదిస్తున్నారు. సోమవారం ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ సునీల్ తత్కారే, ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. అజిత్‌పవార్ ఏకగ్రీవంగా ఎన్సీపీ శాసనసభా పక్షనేతగా ఎన్నికయ్యారు. మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌కు ఆ నిర్ణయాన్ని కూడా తెలిపారు. ఇదిలా ఉంటే ఎన్సీపీని పూర్తిగా విస్మరించినట్లేనా.

శరద్‌పవార్‌తో తెగతెంపులు చేసుకున్నారా అన్న ప్రశ్నపై అజిత్‌మాట్లాడుతూ ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడుగా శరద్‌పవార్ కొనసాగుతు న్నారన్నది మరిచిపోయారా అని ఎదురు ప్రశ్నవేసారు. ఇదే విషయమై ప్రఫుల్‌పటేల్‌నుకూడా ప్రశ్నించిన మీడియా ప్రతినిధులవంక సీరియస్‌గా చూస్తూ కారు అద్దాన్ని పైకి లేపుకుని వెళ్లిపోయారు.



# ఇద్దరు ఎంపిలు, ముగ్గురు నేతలపై బహిష్కరణ వేటు

## ఎంపిలపై లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయాలని పవార్‌పై ఒత్తిడి

**ముంబయి,జులై 3:** ఎన్సీపి అధినేత శరద్‌పవార్‌పై తిరుగుబాటు ప్రకటించిన అజిత్‌పవార్ ప్రమాణస్వీకారోత్సవానికి వెళ్లిన ముగ్గురు నేతలను పార్టీ బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా పార్టీ ఇద్దరునేతలు అజిత్‌పవార్,ప్రఫుల్‌పటేల్‌లను పార్టీనుంచి బహిష్కరించినట్లు తెలిపారు. అలాగే పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ సుప్రియా సూలే ఎంపి ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కారేలపై అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. రహస్య పార్టీ ఫిరాయింపులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమెకోరారు. ఈచర్యలతో ఎన్‌సిపి చీఫ్ తిరుగుబాటు నేతలపై సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఉంబయి డివిజన్ ఎన్‌సిపీచీఫ్ నరేంద్ర రాథోడ్, అకోలా నగర జిల్లా చీఫ్ విజయ్ దేశ్‌ముఖ్, రాష్ట్రమంత్రి శివాజీరావ్ గర్జేలను బహిష్కరించారు. వీరుముగ్గురూ అజిత్‌పవార్‌ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరుఅయ్యారు. అలాగే ఎన్సీపీ జాతీయ అధ్యక్షుడు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ ఇద్దరు ఎంపిలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని, పార్టీ నిబంధనలు కాదని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని సుప్రియా సూలే తెలిపారు. అలాగే తొమ్మిది మంది ఎమ్మెల్యేలను మంత్రులుగా ప్రమాణస్వీకారం సందర్భంగా వారిని సత్కరించడం ఫిరాయింపులకు పాల్పడటమేనని తెలిపారు. అలాగే ఎన్సీపీ క్రమశిక్షణ కమిటీ కూడా ఇద్దరుఎంపిలు, తొమినమది మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. ఇదే పరిస్థితిని కొనసాగిస్తే పార్టీలో ఇదే విధానం ప్రారంభం అవుతుందని, పార్టీ శ్రేయస్సుకు భంగకరమని క్రమశిక్షణ కమిటీ ప్రకటించింది. తక్షణమే చర్యలు తీసుకోవాలనికోరింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు అజిత్‌పవార్ విపక్ష కూటమికి నేతృత్వం వహిస్తారన్న ఊహాగానాలు చెలరేగుతున్న తరుణంలో తన అన్నకొడుకు ఒక్కసారిగా తిరుగుబాటును ప్రకటించి విస్తుపోయేలా చేసారు. ఈ తిరుగుబాటును శరద్‌పవార్ దోపిడీతత్వమని పేర్కొన్నారు. శివసేనతో వెళ్లగాలేనిది బిజెపితో వెళితే తప్పేముందనిఅజిత్‌పవార్ తన తిరుగుబాటును సమర్థించుకుంటున్నారు. ఎన్‌సిపిలో విభజన ఉండదని, పార్టీ 1999లో స్థాపించిన తర్వాత తాను కాంగ్రెస్ పార్టీనుంచి ఎన్సీపిలోకి వచ్చినట్లు అజిత్ వెల్లడించడం గమనార్హం.

# అనర్హతవేటు పిటిషన్ అందింది, పరిశీలిస్తున్నాం

## మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్

**ముంబయి,జులై 3:** మహారాష్ట్ర అసెంబ్లీస్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ఎన్సీపీ నేతలుచేసిన అనర్హత పిటిషన్‌పై విచారణచేసి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అజిత్ పవార్‌తోపాటు ఇతర ఎనిమిది మంది పార్టీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని శరద్‌పవార్ మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్‌కు లేఖలురాసారు.



ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంలో వీరంతా మంత్రులుగా ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ఎన్సీపీ అధ్యక్షుడు జయంత్‌పాటిల్ మాట్లాడుతూ తమ పార్టీ ఇప్పటికే అజిత్‌పవార్, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ దాఖలుచేసిందన్నారు. ఎన్నికల సంఘానికి ఈమెయిల్‌కూడా పంపించామని, అలాగే మహారాష్ట్ర స్పీకర్‌కు పిటిషన్ దాఖలుచేసామని ప్రకటించారు. సోమవారం ఈ విషయమై స్పీకర్ నర్వేకర్ మాట్లాడుతూ తనకు జయంత్‌పాటిల్ దాఖలుచేసిన పిటిషన్ అందినదని ఎన్సీపీ ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేయాలని కోరారని, సమగ్ర పరిశీలన తర్వాతనే అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. పిటిషన్‌లో పొందుపరిచిన ఒక్కొక్క అంశాన్ని పరిశీలించి తదుపరి చర్యలకు సిఫారసుచేస్తామన్నారు. అయితే ఎంతమంది ఎన్సీపీ ఎమ్మెల్యేలు అజిత్‌ఫవార్‌కు మద్దతిస్తున్నారన్న సమాచారం కూడా తనవద్ద లేదని ఆయన అన్నారు. ఎన్సీపీ శాసనసభలో తమ పార్టీనేతగా జితేంద్ర అవధ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ముంబ్రా కాల్వా ఎమ్మెల్యే అయిన అవధ్ ఎన్సీపీ రాష్ట్ర యూనిట్ జయంత్‌పాటిల్‌తనను పార్టీ చీఫ్ విప్‌గాను, పార్టీ శాసనసభా పక్ష నేతగా నియమించారని తెలిపారు.

# మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు

## సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



**ముంబై, జులై 3:** మహారాష్ట్రలో ఒక్కరోజులోనే పరిణామాలు వేగంగా మారిపోయాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నేత అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి బిజెపి-శివసేన ప్రభుత్వంలో చేరడం రాష్ట్ర రాజకీయాలను కీలక మలుపు తప్పింది. ఏకంగా అజిత్ డిప్యూటీ సిఎంగా ప్రమాణ స్వీకారం చేయడమే కాకుండా తన వర్గం ఎమ్మెల్యేల్లో ఎనిమిది మందికి మంత్రి పదవులు లభించాయి. తాజాగా అజిత్ పవార్ ఎన్డీయే ప్రభుత్వంలో చేరడంపై శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. త్వరలోనే మహారాష్ట్ర సిఎం మారనున్నారని వ్యాఖ్యానించారు. ఏక్‌నాథ్ షిండేకు పదవి గండం మొదలైందని, అజిత్ పవార్ త్వరలోనే మహారాష్ట్ర సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నారని చెప్పారు. దీంతో షిండే తన పదవిని కోల్పోయే ప్రక్రియ మొదలైందని, ఆయన 16 మంది శివసేన రెబల్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని అన్నారు. ఈ పరిణామాన్ని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్‌గా చూడరాదని, రెండు ఇంజిన్లలో ఒకటి ఫెయిలవుతోందంటూ పేర్కొన్నారు. సంజయ్ రౌత్ మాట్లాడుతూ మహారాష్ట్ర సిఎం మారబోతున్నారు. ఈ విషయాన్ని నేను ఈ రోజు కెమెరా ముందు చెబుతున్నాను. ఏక్‌నాథ్ షిండేను సిఎంగా తొలగిస్తారు. 16 మంది రెబల్ ఎమ్మెల్యేలు కూడా అనర్హత వేటుకు గురవుతారు. పవార్‌కు పట్టాభిషేకం చేస్తారు. శివసేన, ఎన్సీపి, కాంగ్రెస్‌లను బిజెపి విచ్ఛిన్నం చేస్తోంది. అయితే దీని వల్ల బిజెపికి ఎటువంటి ప్రయోజనం లేదు. 2024 ఎన్నికల్లో మేమంతా కలిసే పోరాడుతాం.

ఎన్సీపి నాయకులు అవినీతికి పాల్పడ్డారని మోడీయే చెప్పారు. ఇప్పుడు అదే నేతలను రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయడం షాకింగ్‌గా ఉంది అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఎన్సీపిలో చీలిక ఏర్పడిన విషయం విదితమే. అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి అనూహ్యంగా షిండే-బిజెపి ప్రభుత్వంలో చేరడంతో ఆ పార్టీ చీఫ్ శరద్ పవార్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది. అజిత్ పవార్‌తో ఉప ముఖ్యమంత్రిగా, ఛగన్ భుజ్‌బల్, దిలీప్ వాల్సె పాటిల్, హాజన్ ముష్రిఫ్, ధనుంజయ్ ముండే, ఆదితీ తట్కారే, ధర్మారావు, అనిల్ పాటిల్, సంజయ్ బాంసోడేతో మంత్రులుగా రాష్ట్ర గవర్నర్ రమేశ్ రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో స్పీకర్‌తోపాటు డిప్యూటీ స్పీకర్ నరహరి, ఎన్సీపి కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రఫుల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అజిత్ మాట్లాడుదూ, తమ పార్టీలో ఎలాంటి చీలిక లేదని, భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఎన్సీపీ పేరుతో, ఎన్సీపీ గుర్తుపైనే పోటీ చేస్తామని అన్నారు. అయితే పార్టీని ధిక్కరించి, ప్రభుత్వంలో చేరినవారిపై చర్యలు తీసుకోవడం ఖాయమని ఎన్సిపి అధ్యక్షుడు శరద్ పవార్ తేల్చిచెప్పారు. త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని అన్నారు.



# 76శాతం డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు రూ.2000నోట్లు

**ముంబయి,జులై 3:** ప్రస్తుతం చెలామణీలో ఉన్న రెండువేల రూపాయల నోట్లలో 76శాతం బ్యాంకులకు తిరిగివచ్చాయని, ఎక్కువశాతం డిపాజిట్లరూపంలోనే వచ్చినట్లు రిజర్వుబ్యాంకు వెల్లడించింది. గత మేనెల 19వ తేదీ ఆర్బీఐ రెండువేల రూపాయల నోట్లను చెలామణినుంచి ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబరు 30వ తేదీవరకూ గడువునిచ్చి డిపాజిట్లు చేసుకోవాలని, లేదా చిన్న నోట్లకు మార్చుకోవాలని మార్గదర్శకాలు జారీచేసింది. బ్యాంకుల నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం రెండువేల రూపాయల కరెన్సీ నోట్లు ఇప్పటి వరకూ 2.72 లక్షలకోట్లు వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. జూన్ 30వ తేదీవరకూ భారీ మొత్తంనోట్లు బ్యాంకుల్లో డిపాజిట్లు అయ్యాయని వెల్లడించింది. ఒక్క జూన్ 30వ తేదీ ఒకనకరోజే 0.84 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్నిబట్టిచూస్తే మే 19వతేదీనుంచి ఇప్పటివరకూ 76శాతం నోట్లు డిపాజిట్ అయినట్లు తెలుస్తోందన్నారు. ఈమొత్తంలో 87శాతం డిపాజిట్లు రూపంలోను, మిగిలిన 13శాతం ఇతర చిన్ననోట్లకు మార్చుకున్నట్లు తేలింది.

# వారంతా నేరచరితులే.. బెదిరించి అటువైపు తిప్పుకున్నారు: శరద్ పవార్

**ముంబై, జులై 3:** ఎన్సీపీ నేత అజిత్ పవార్ షిండే ప్రభుత్వంలో డిప్యూటీ సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆ పార్టీ అధినేత శరద్ పవార్ స్పందిస్తూ, మహారాష్ట్రలో జరిగిన రాజకీయ క్రీడా వెనుక అసలు సూత్రధారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీనే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మా



వాళ్లంతా అవినీతిపరులే..వారిపై ఉన్న నేరాలను మాఫీ చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలపాలని అన్నారు. అధికారం కోసం అర్రులు చాచి అజిత్ పవార్ చాలా పెద్ద తప్పు చేశారని, ఈ రహస్య ఒప్పందం మొత్తం ప్రధాని కన్నుసన్నల్లోనే జరిగిందని ఆరోపించారు ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్. అజిత్ పవార్, ఛగన్ భుజబల్, హాసన్ ముష్రిఫ్‌లతో పాటు మిగిలిన వారిపైన కూడా నేరారోపణలుండడంతో ప్రధాని వారిని బెదిరించి తమ వైపుకు తిప్పుకున్నారని వ్యాఖ్యానించారు. మా పార్టీ నుంచి ఫిరాయింపుకు పాల్పడిన వారందరూ ఆర్థిక నేరాలకు పాల్పడినవారే. కాంగ్రెస్ ఎన్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న అజిత్ పవార్ అప్పట్లో భారీఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వంలో భాగస్వామి కాక ఒకరోజు ముందు అవినీతి నిరోధక శాఖ ఆయనపై కేసులు ఎత్తివేసిందని శరద్ పవార్ తెలిపారు. ఆయనలాగే ఇరిగేషన్ స్కాములో అదితి తాత్కారే తండ్రి సునీల్ తాత్కారే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. పీడబ్ల్యుడి మంత్రిగా ఉన్నప్పుడు ఛగన్ భుజబల్ కూడా భారీస్థాయిలో మనీలాండరింగ్ చేసి 100కోట్లకుపైగా అవినీతికి పాల్పడ్డారు. ఇక హాసన్ ముష్రి విషయానికి వస్తే తన సొంత కంపెనీ కోసం నిధులు మళ్లించిన కేసులో ముందస్తు బెయిల్ తీసుకుని అరెస్టు కాకుండా తప్పించుకున్నారు. ఆ కేసు ఇంకా విచారణలో ఉంది. మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం సన్నిహితుడు ఇక్బాల్ మీమన్ అలియాస్ మిర్చితో సన్నిహిత సంబంధాల నేపథ్యంలో ఈడీ కేసును ఎదుర్కొంటున్న విషయం విదితమే. వీళ్లంతా నేరస్తులు కాబట్టే ప్రధాని పని సులువైందని ఆరోపించారు ఎన్సీపీ అధినేత. మా పార్టీని విడిచి వెళ్లిన వారిని వదలబోమని పార్టీ విధానాలను అనుసరించి వారిపై రాజ్యాంగబద్ధమైన చర్యలు తప్పక తీసుకుంటామని తెలిపారు.

# త్వరలో పెళ్లికాని వారికి పింఛను హార్యానా వినూత్న స్కీమ్!



**ఛండీగఢ్, జులై 3:** హర్యానా ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. పెళ్లికాని 45-60 యేళ్ల వారికి పింఛను ఇచ్చేలా కొత్త పథకం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్వయంగా వెల్లడించారు. నెల రోజుల్లోగా ఈ పథకంపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కర్నాల్‌లో జరిగిన సంవద్ కార్యక్రమంలో సిఎం ఖట్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ 60యేళ్ల పెళ్లి కాని వ్యక్తి మాట్లాడుతూ, పింఛను దరఖాస్తు విషయంలో తాను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. దీనికి సిఎం బదులిస్తూ 45యేళ్లు పైబడిని వివాహం కాని మహిళలు, పురుషులకు నెలవారీ పింఛను ఇచ్చేలా కొత్త పథకం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టాం. నెలరోజుల్లో ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం' అని తెలిపారు. ఇక వృద్ధాప్య పింఛనును కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3వేలకు పెంచనున్నట్లు సిఎం తెలిపారు. ఈ పథకం అర్హత, ఇతర వివరాలను సిఎం వెల్లడించలేదు. ఎంత పింఛను ఇస్తారన్నది కూడా స్పష్టం చేయలేదు.

# ప్రతి పార్టీ లెక్క చెప్పాల్సిందే ఎన్నికల సంఘం

## కొత్త ఆన్‌లైన్ పోర్టల్

**న్యూఢిల్లీ, జులై3:** కొత్త ఆన్‌లైన్ పోర్టల్‌ను సోమవారం ప్రారంభించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇకపై ఈ పోర్టల్‌లోనే రాకీయ పార్టీలు తమ ఆర్థిక వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది. ఆర్థిక వివరాలతో పాటు ఎన్నికలకు సంబంధించి ఖర్చులు, పార్టీకి వచ్చిన విరాళాలు తదితర వివరాలను ఈ పోర్టల్ ద్వారా అందించవచ్చు. దేశంలో ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించే లక్ష్యంతో ఈ పోర్టల్‌ను తీసుకొచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అక్రమ నిధులను అరికట్టడం, రాజకీయ పార్టీల నిధులు, ఖర్చుల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యం పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు చెప్పింది. తమ ఆర్థిక నివేదికను ఆన్‌లైన్‌లో ఇవ్వకూడదని భావిస్తే అందుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయాలని, ఆన్‌లైన్‌లో సమర్పించకపోతే నిర్దేశించిన ఫార్మాట్‌లో సిడిలు, పెన్‌డ్రైవ్‌లు, హార్డ్ కాపీ ఫార్మాట్‌లో నివేదికను అందచేయాలని స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో ఆర్థిన నివేదికలను దాఖలు చేయనందుకు పార్టీ పంపిన సమర్ధన లేఖతో పాటు అలాంటి అన్ని నివేదికలను ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుందని ఇసి పేర్కొంది.



# రష్యాలో 7 లక్షల మంది ఉక్రెయిన్ చిన్నారులు!

**మాస్కో, జులై3:** ఏడాదిన్నర కాలంగా భీకర దాడులకు పాల్పడుతోన్న రష్యా తమ చిన్నారులను అక్రమంగా తరలిస్తోందని ఉక్రెయిన్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉక్రెయిన్‌లో యుద్ధ ప్రభావిత ప్రాంతాల నుంచి వేల మంది చిన్నారులను రష్యా బలవంతంగా తీసుకెళ్లిపోతోందని అటు అమెరికా కూడా ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఇప్పటివరకు సుమారు 7 లక్షల మంది చిన్నారులను రష్యా తమ ప్రాంతంలోకి తీసుకువెళ్లినట్లు తేలింది. ఈ విషయాన్ని రష్యా పార్లమెంటు సభ్యుడు ఒకరు వెల్లడించారు. ఇటీవలి కాలంలో 7 లక్షల మంది చిన్నారులు మా వద్ద శరణార్థులుగా ఉన్నట్లు గుర్తించాం. వీరంతా ఉక్రెయిన్‌లో బాంబుదాడుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారే అని రష్యా పార్లమెంటు ఎగువసభకు చెందిన గ్రిగోరి కరాసిన్ వెల్లడించారు. ఫెడరేషన్ కౌన్సిల్‌లో అంతర్జాతీయ వ్యవహారాల కమిటీకి చీఫ్‌గా ఉన్న ఆయన ఈ వివరాలు తెలియజేశారు. అయితే యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో తల్లిదండ్రులకు దూరమైన వారితో పాటు అనాథలుగా మారుతోన్న చిన్నారులను రక్షిం చేందుకు తాము ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు రష్యా వెల్లడిం చిందని అంతర్జాతీయ వార్తా ఏజెన్సీలు పేర్కొన్నాయి. సైనికచర్య పేరుతో 2022 ఫిబ్ర వరిలో ఉక్రెయిన్‌పై రష్యా మొదలు పెట్టిన దండయాత్ర ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ యుద్ధం కారణంగా వేల మంది ప్రాణాలు కోల్పోగా లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఇదే సమయంలో అనేక మందిని రష్యా బలంతంగా తమదేశం తీసుకెళ్లిందనే ఆరోపణలు వచ్చాయి. కేవలం జులై 2022 లోనే 2.6 లక్షల మంది చిన్నా రులను తీసుకెళ్లినట్లు అమెరికా అంచాన వేసింది.

# బోగస్ ఇన్వాయిస్‌లతో రూ.176 కోట్ల ఇన్‌పుట్‌ట్యాక్స్‌క్రెడిట్

## చెన్నైలోనే మాస్టర్‌మైండ్‌ను అరెస్టుచేసిన జిఎస్టీ ఇంటెలిజెన్స్

**చెన్నై,జులై 3:** బోగస్ ఇన్వాయిస్‌లతో ఇన్‌పుట్‌ట్యాక్స్ క్రెడిట్‌లు పొందేందుకు మాస్టర్‌మైండ్‌గా వ్యవహరించిన 34 ఏళ్ల యువకుడిని అధికారులు అరెస్టుచేసారు. కేసు దర్యాప్తులో 176 కోట్ల మేర బోగస్ ఇన్‌పుట్‌క్రెడిట్ పొందినట్లు తెలుస్తోంది. జిఎస్టీ ఇంటెలిజెన్స్ యూనిట్ చెన్నై విభాగం నిర్వహించిన దర్యాప్తులో ఆసక్తికరమైన వివరాలు వెల్లడి అయ్యాయి. నిరుపేదలకు చెందిన ఆధార్ పాన్‌కార్డు వివరాలను పొందారు. వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని నమ్మబలికి వారిపేరుమీద డొల్లకంపెనీలను ఏర్పాటుచేసారు. ఈ మాస్టర్‌మైండ్ ఆధ్వర్యంలోనే ఈబోగస్ కంపెనీలు ఏర్పాటయ్యాయి. మొత్తం 175.88 కోట్ల విలువైన ఇన్వాయిస్‌లు దాఖలుచేసారు. పన్నువిలువలు 973.64 కోట్లరూపాయలకుగాను 175.88 కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్‌క్రెడిట్‌ను చూపించారు. ఈ వ్యక్తితోపాటు మరొకరిని కూడా గతనెల 22వ తేదీ అరెస్టుచేసారు. ఇంటరాగేషన్‌లో మాస్టర్‌మైండ్ వివరాలను పూర్తిగా రాబట్టిన అధికారులు దేశం వీడి వెళుతున్నట్లు సమాచారం అందడంతో బెంగళూరు ఎయిర్‌పోర్టులో తిష్టవేసి మరీ పట్టుకున్నారు. విదేశీ సిమ్‌కార్డులు, మారుమూల ఎవ్వరికీ చిక్కని సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ఆసరాచేసుకుని ప్రత్యేకమైన మొబైల్‌ఫోన్ల సాయంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు తేలింది. అయితే ఐపి అడ్రస్‌ట్రాకింగ్ వ్యవస్థద్వారా వాట్సాప్ చాట్స్, ఇతరత్రా ఏకకాలంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీల ద్వారా ఈ వ్యవహారం మొత్తం వెలికి తీయగలిగింది.

# హింసతో అట్టుడికి పోతున్న ఫ్రాన్స్

## తాజాగా వోక్స్‌వ్యాగన్ కార్లను ఎత్తుకెళ్లిన దుండగులు




**పారిస్, జులై 3:** ఫ్రాన్స్‌దేశంలో నాహెల్ అనే 17 ఏళ్ల యువకుడిని పోలీసులు కాల్చి చంపడంతో ఫ్రాన్స్‌లో గతంలో ఎన్నడూలేనంతగా అల్లర్లు చెలరేగాయి. వారం రోజులవుతున్నా ఇప్పటికీ అల్లర్లు సద్దుమణగలేదు. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వ ఆస్తులను తగలబెడుతూ దుకాణాలను లూటీ చేస్తున్నారు. తాజాగా కొన్ని అల్లర ఇమూకలు ఒక కార్‌షోరూంను కొల్లగొట్టిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటన జరిగిన రోజునుంచి నేటివరకూ కూడా ఫ్రాన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. ఎక్కడ బడితే అక్కడప్రభుత్వ ప్రైవేటు ఆస్తులను ధ్వంసంచేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటివరకూ రెండువేలమందికిపైగా అరెస్టులుచేసింది. ఏకంగా 45 వేలమంది పోలీసులను రంగంలోకి దించి కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నా నిరసనకారులు ఎక్కడా తగ్గడంలేదు. ఆందోళనకారులు పారిస్‌నగరంలో ఎక్కడికక్కడ దుకాణాల్లోకి చొరబడి చేతికి దొరికిన వస్తువులను తీసుకుని ఉడాయిస్తున్నారు. తాజాగా కొంతమంది నిరసనకారులు అక్కడి వోక్స్‌వ్యాగన్ కార్‌షోరూంను కొల్లగొట్టారు. ఖరీదైన కార్లన్నింటినీ దొంగిలించారు. ఎంతకష్టపడితే ఇలాంటి లగ్జరీ కార్లను కొనడానికి జీవితకాలం సరిపోదనుకున్నారో ఏమోకానీ కార్లన్నింటినీ లూటీ చేసారు. దుండగులు కార్లను ఎత్తుకెళుతున్న విడియో ఒకటి సోషల్‌మీడియాలో ప్రత్యక్షం అయింది. దీనికి కామెంట్ల రూపంలో ఆందోళనకారులు దుకాణాలను లూటీచేస్తోన్న విడియోలను పోస్టుచేసారు.

# విరిగిన చక్రంతో 10 కి.మీ. ప్రయాణించిన రైలు

## ఆందోళనకు గురైన ప్రయాణికులు

**పాట్నా, జులై3:** కొద్దివారాల క్రితం జరిగిన ఒడిశా రైలు దుర్ఘటన గుర్తొస్తే ఇంకా ఒళ్లు జలదరిస్తోంది. తాజాగా బీహార్‌లో ఓ ప్రయాణికుల రైలుకు భారీ ప్రమాదం తప్పింది. విరిగిపోయిన చక్రంతో రైలు 10కి.మీ. ప్రయాణించడమే అందుకు కారణం. బీహార్‌లోని హాజీపూర్, ముజఫర్‌పుర్ రైలు సెక్షన్‌లోని భగవాన్‌పుర్ స్టేషన్ వద్ద ఈ ఘటన జరిగింది. ప్రయాణికులు వెల్లడించిన వివరాల ప్రకారం ముజఫర్‌పుర్ స్టేషన్ నుంచి పవన్ ఎక్స్‌ప్రెస్



ముంబయికి బయలుదేరింది. ఆ తర్వాత ఎస్11 కోచ్‌లో పెద్ద శబ్దాలు వినిపించాయి. వాటిని విన్న ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్పటికీ ఎక్స్‌ప్రెస్ వేగంగా ప్రయాణిస్తూనే ఉంది. తర్వాత భగవాన్‌పుర్ రైల్వే స్టేషన్ సమీపానికి వచ్చింది. అప్పటికి శబ్దాలు తగ్గకపోవడంతో అప్రమత్తమైన కొందరు ప్రయాణికులు రైలు చైన్ లాగేసి రైలును ఆపారు. ఆ తర్వాత స్టేషన్ అధికారులకు సమాచారం అందించారు. ఆ శబ్దాల గురించి తెలుసుకున్న అధికారులు ఆ కోచ్‌ను పరిశీలించి కారణం తెలుసుకున్నారు. రైలు చక్రం విరిగిపోవడమే అందుకు కారణమని గుర్తించారు. పవన్ ఎక్స్‌ప్రెస్ చక్రం విరిగిపోయిందని మాకు సమాచారం అందింది. వెంటనే మా బృందం అక్కడికి చేరుకుని మరమ్మతులు నిర్వహించింది అని రైల్వే అధికారి వీరేంద్రకుమార్ వెల్లడించారు. అయితే అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.

# పురుషులకూ జాతీయ కమిషన్ - పిటిషన్ విచారణకు సుప్రీం నో

**న్యూఢిల్లీ, జులై3:** దేశంలో పురుషుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా జాతీయ కమిషన్ ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. పెళ్లయిన మగవాళ్లలో బలవన్మరణాలు అధికంగా ఉంటున్నాయని, గృహహింసే ఇందుకు ప్రధాన కారణమని పిటిషనర్ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది. న్యాయవాది మహేష్ కుమార్ తివారీ వేసిన



వ్యాజ్యాన్ని పరిశీలించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా సభ్యులుగా ఉన్న ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మీరు నాణేనికి ఒకవైపు ఉన్న అంశాలనే చూపించాలనుకుంటున్నారా, పెళ్లయిన వెంటనే ప్రాణాలు కోల్పోతున్న యువతుల డేటాను ఇవ్వగలరా? ఎవరూ ఆత్మహత్య చేసుకోవాలని అనుకోరు. ఆయా కేసులకు సంబంధించిన వాస్తవాలపై ఇది ఆధారపడి ఉంటుంది అని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్‌సిఆర్‌బి 2021లో వెలువరించిన నివేదిక ప్రకారం ఆ యేడాది దేశం మొత్తమ్మీద 1,64,033 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరిలో పురుషులు 1,18,979కాగా మహిళలు 45,026 మంది, మరో 28 మంది ఇతరులు ఉన్నారు. బలన్మరణాలకు పాల్పడిన 1,18,979 మంది మగవాళ్లలో పెళ్లయినవారు 81,068 మంది ఉన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన 45,026 మంది మహిళల్లో వివాహితులు 28,680 మంది ఉన్నారు. పెళ్లయిన మగవాళ్లలో 33.2 శాతం మంది ఆత్మహత్యకు కుటుంబ సమస్యలు కారణం కాగా, 4.8 శాతం మంది మృతికి వివాహ సంబంధిత వివాదాలు కారణమని పిటిషనర్ మహేష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెళ్లయిన మగవాళ్లలో ఆత్మహత్యలను నివారించడానికి గాను గృహహింసపై పురుషులు ఇచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకునేలా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఆదేశాలివ్వాలని పిటిషనర్ మహేష్‌కుమార్ తివారీ సుప్రీంకోర్టును అభ్యర్థించారు. వివాహం, కుటుంబ సమస్యలతో ఆత్మహత్యలకు పాల్పడే పురుషులకు సంబంధించి తగు అధ్యయనం నిర్వహించి ఇవేదిక అందించేందుకు లా కమిషన్‌ను ఆదేశించాలని కోరారు. ఆ నివేదిక ఆధారంగా పురుషుల కోసం జాతీయ కమిషన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ఉత్తర్వులివ్వాలని పిటిషనర్ విజ్ఞప్తి చేసినప్పటికీ సుప్రీంకోర్టు మాత్రం వీటిని పరగణనలోకి తీసుకునేందుకు నిరాకరించింది.

# క్రిమియా చీఫ్‌పై హత్యకు కుట్ర భగ్నంచేసిన రష్యా

**క్యీవ్,జులై 3:** రష్యా స్వాధీనంచేసుకున్న క్రిమియా చీఫ్ హత్యకు కుట్రజరిగిందని రష్యా ఫెడరల్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది ఇందుకు సంబంధించి ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదేశ అధికార వార్తాసంస్థ వెల్లడించింది. ఉక్రెయిన్‌స్పెషల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఈ హత్యాయత్నం జరిగినట్లు రష్యా మీడియా టాస్ ఆరోపించింది. రిపబ్లిక్ ఆఫ్‌క్రిమియా హెడ్ సెర్గీ అకన్యోవ్ హత్యకు కుట్రజరిగిందని, ఆకుట్రను భగ్నంచేసారని వెల్లడించింది. ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్ ఎస్‌బియు అధికారులచేత నియమితుడయిన 1988లో జన్మించిన రష్యా జాతీయుడిని అరెస్టుచేసినట్లు వెల్లడించింది.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

- చేవెళ్లలో విగ్రహాన్ని ఆవిష్కరించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చేవెళ్ల, జులై 3, ప్రభాతవార్త:** దొడ్డి కొమురయ్య దేశానికి సేవల చిరస్మరణీయమని, అయన అడుగు జాడల్లో గొల్ల కురుమలు నడుచుకోవాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహంను ఆవిష్కరించారు. అనంతరం జెండాను అవిష్కరించారు. ఈ సందర్భగా చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గొల్ల కరుయలతో ఎంతో ఉపయోగం ఉందని, తెలంగాణ ప్రభుత్వం కురుమల సంఘానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

సిఎం కెసిఆర్ కురుమల అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కారక్రమాలను ప్రవేశ పెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు.గోల్ల కరుమల ఐక్యంగా ఉండి హక్కులను సాదించుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రధాత పోరాట యోదుడు దొడ్డి కోమురయ్య అని కోనియాడారు.



చేవెళ్లలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులు

తెలంగాణ సాయుధ పోరట చరిత్ర పేరు వినగానే గుర్తుకు వచ్చేది ముందుగా దొడ్డి కొమురయ్య పేరు మాత్రమేనన్నారు. నిజాం రాజ్యాన్ని నేలమట్టం చేసిన చరిత్ర, భూమి కోసం, భుక్తి కోసం, సాగిన మహాయుద్ధం, బానిసత్వానికి బలైపోయి వెట్టి జీవులు తిరుగుబాటు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్‌పటేల్, ఎమ్మెల్సీ మల్లేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, ప్రజానాట్య మండల అధ్యక్షురాలు విమలక్క, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, చేవెళ్ల సర్పంచ్ బంగారి శైలజ, షాబాద్ జడ్‌పిటిసి పట్నం అవినాష్‌రెడ్డి, గొల్ల కురుమల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం, చేవెళ్ల అధ్యక్షుడు కలిరే వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తిరుమలి కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి కెటిఆర్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి కెటిఆర్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పట్నం నరేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా అర్చక, ఉద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ డివిఆర్‌శర్మ ఆధ్వర్యంలో సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, గజమాలతోపాటు ప్రముఖ దేవాలయాల వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు.

## జిహెచ్‌ఎంసిలో జోనల్ కమిషనర్‌ల బదలీలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో విధులు నిర్వహిస్తున్న పలువురు జోనల్ కమిషనర్‌లను బదలీచేస్తూ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సికింద్రాబాద్ జోనల్ కమిషన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డిని, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా బదలీ అయ్యారు. శేరిలింగంపల్లిలో విధులు నిర్వహిస్తున్న జె.శంకర య్యను ఎన్నికల విభాగానికి అదనపు కమిషనర్‌గా నియమించారు. అదనపు కమిషనర్ ఎన్నికల విభాగానికి పనిచేస్తున్న ఎస్.పంకజను అక్కడినుంచి బదలీ చేశారు. ఎన్.రవి కిరణ్‌ను సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌గా బదలీ చేయడంతో పాటు ఖైరతాబాద్ ఎఫ్‌ఎసి బాధ్యతలు అప్పగించారు. సర్కిల్ 20లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమి షనర్ విధులు నిర్వహిస్తున్న టి.వెంకన్నను చార్మినార్ జోనల్ కమిషనర్‌గా బదలీ చేశారు. సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్, జాయింట్ డైరక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఉపేందర్‌ను అదనపు కమిషనర్ సానిటేషన్ విభాగానికి బదలీ చేశారు. ఎన్.అశోక్‌కుమార్‌ను సిడిఎంఏ జాయింట్ డైరక్టర్‌గా బదలీ చేశారు. సర్కిల్ 21 డిప్యూటీకమిషన్‌గా ఉన్న ఎన్.సుధాన్ష్‌ను సర్కిల్20కి బదలీ చేశారు.

# పార్టీలో సరైన గుర్తింపు ఏదీ?

- పార్టీ అధ్యక్షుడు, ఫ్లోర్ లీడర్, జాతీయ అధికార ప్రతినిధి వంటి పదవులు ఇవ్వాలి
- బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తనకు పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. మూడు పదవుల్లో ఏదో ఒక పదవిని ఇవ్వాలని, పార్టీ అధ్యక్ష పదవి, ఫ్లోర్ లీడర్, జాతీయ అధికార ప్రతినిధి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాలో మాట్లాడారు. పది సంవత్సరాల నుంచి తాను పార్టీకోసం పనిచేస్తున్నా నన్నారు. తా ను ఎందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కానని అన్నారు. కొన్ని విషయాల్లో తన కులమే శాపం కావచ్చునని, రెండు నెలల్లో బిజెపిల్లో ఎలా ఉంటుందో అందరికి తెలుసునన్నారు. రెండోసారి కూడా దుబ్బాక నుంచి ఎమ్మెల్యేలగా గెలుస్తానన్న ధీమాను వ్యక్తం చేశారు. దుబ్బాకకు అమిత్‌షా ప్రచారం చేయలేదని, తనకు దుబ్బాక ఎన్నికలలో ఎవరూ సాయం చేయలేదన్నారు. తాను పార్టీలో ఉండాలని అనుకుంటున్నట్లు తెలిపారు.
మునుగోడులో రూ.100కోట్లు పెట్టిన బిజెపి గెలవలేదని, సొంతంగానే తాను దుబ్బాక ఎన్నికల్లో గెలిచానని అన్నారు. అదే రూ.100కోట్లు తనకు ఇస్తే తెలంగాణాను దున్నేసేవాడినని, దుబ్బాకలో నన్ను చూసే ప్రజలు గెలిపించారన్నారు. బిజెపిని చూసి కాదని అన్నారు. తనకంటే ముందు బిజెపికి పోటీచేస్తే 3500 ఓట్లు వచ్చాయన్నారు. బండి సంజయ్‌ది స్వయంకృతపరాధని, పుస్తెలు అమ్మి ఎన్నికల్లో పోటీ చేసిన సంజయ్‌కు వంద కోట్లు పెట్టి యాడ్స్ ఇచ్చేంత డబ్బు ఎక్కడిదని ప్రశ్నించారు. పార్టీ డబ్బులో తనకు వాటా ఉందన్నారు. ప్రకటనలలో తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్ బొమ్మలు కాదు, రఘునంద్, ఈటల రాజేందర్ బొమ్మలుంటే ఓట్లు వేస్తారని అన్నారు. పార్టీకి శాసనసభపక్ష నేత లేదనే విషయం జెపికి నడ్డాకు తెలియదని, ఆ విషయమై ప్రశ్నిస్తే అదేంటి అంటూ నన్నే నడ్డా అడిగారన్నారు. తాను గెలిచినందుకే ఈటల పార్టీలోకి వచ్చారన్నారు. బండి సంజయ్‌పై మార్పుపై వస్తున్నవన్ని అన్ని నిజాలు అన్నారు.. పది సంవత్సరాలలో పార్టీ కోసం తనకంటే ఎక్కువ ఎవరు కష్టపడలేదన్నారు.

## ధరణిలో కొత్తగా 5 మాడ్యూల్స్

### లోపాల సవరణకు అవకాశం

### కలెక్టర్, తహశీల్దార్, పౌరులకు సైతం లాగిన్

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ధరణి పోర్టల్‌లో తప్పులు తడకగా సర్వే నెంబర్లు, విస్తీర్ణం తదితర వివరాలు ఉన్నాయని పలువురు రైతుల నుండి ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధరణిలో కొత్తగా 5 మాడ్యూల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మాడ్యూల్స్‌లో డిలిటేషన్ ఆఫ్‌ఫిక్టీషియస్ సర్వే/ సబ్ డివిజన్ నంబర్, మాడిఫై ఆర్గనైజేషన్ పిపిబి, ఆధార్ రిమూవల్ అండ్ అన్ సైన్ ఖాతా, మిస్సింగ్ సర్వే నెంబర్, ఫర్ నోషనల్ ల్యాండ్స్, డిలిటేషన్ ఆఫ్ సోల్డ్ ఔట్ కేస్ అనే మాడ్యూల్స్‌ను ధరణిలో అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో కొన్నింటికి కలెక్టర్ లాగిన్‌లో, మరికొన్నింటికి తహసీల్దార్ సమక్షంలో మార్పులు చేసే వీలుంటుంది. రైతులు భూమిలో కొంత భాగాన్ని అమ్మినా ఆ రైతు ఖాతాలో ప్రస్తుతం పూర్తి విస్తీర్ణం కొనసాగుతోంది. తాజాగా మాడ్యూల్స్ అందుబాటులోకి రావడంతో విక్రయించిన భాగాన్ని గుర్తించి ఆ మేరకు సవరించేందుకు కలెక్టర్ లాగిన్‌లో సాధ్యమవుతుంది. దీంతోపాటు, సర్వే నంబర్లు ఇచ్చే వీలుంటుంది. నాలా కన్వర్షన్ వంటి భూమి వినియోగ విధానం మార్పు అయిన భూములు, ఇళ్ల స్థలాలు, మరికొన్ని చోట్ల ప్రభుత్వ భూములకు సర్వే నంబర్లు లేని వాటికి ఇది ఉపయోగపడనుంది. పౌరుల లాగిన్‌లో ఈ అవకాశం కల్పించారు. అలాగే ఆధార్ నంబర్లు తప్పుగా అనుసంధానమైతే వాటిని తహసీల్దార్ లాగిన్‌లో సవరించవచ్చు. భూమి యజమానిది కాకుండా పొరపాటుగా ఇతరుల ఆధార్ నంబర్లు అనుసంధానం అయిఉంటే మార్చేందుకు ఇది ఉపయోపడనుంది. వివిధ సంస్థలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించి తప్పులు ఉంటే సవరించుకునేలా కలెక్టర్‌ల లాగిన్‌లో అవకాశం కల్పించారు. నకిలీ సర్వే నెంబర్లకు చెక్ పెట్టేందుకు ఈ మాడ్యూల్స్ ఉపయోగపడనున్నాయి. అంతేకాకుండా విస్తీర్ణం తదితర వాటికి సంబంధించిన పలు లోపాలను సవరించడానికి ఈ కొత్త మాడ్యూల్స్‌ను జత చేసినట్లు రెవెన్యూ వర్గాలు వెల్లడించాయి.

## బిజెపి, మోడీ తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదు

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్‌ప్రెసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి కోసం బిజెపి, మోడీ తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధులు వచన్‌కుమార్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి పామాయిల్ రైతుల పక్షాన మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. 14మిలియన్ టన్నుల పామాయిల్ తోటలు పెంచి రైతులు సాగుచేస్తున్నారన్నారు. వారి సమస్యలు రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకుని వెళ్తే స్పందించారన్నారు. రాజీవ్‌గాంధీ హయాంలో పామాయిల్ ఉత్పత్తి ఇతర దేశాల నుంచి ఉత్పత్తి అయ్యేదని, కానీ యుపిఏ హయాంలో పామాయిల్ రైతులకు బాగా మద్దతు ఇచ్చామన్నారు. పామాయిల్ రైతులకు మోడి సర్కార్ మొండి చేయి చూపుతోందన్నారు. భారతదేశ సంపదను ఒక్కరిద్దరు చేతుల్లోకి వెళ్లుందన్నారు. ప్రధాని మోడి ఆదానీకి పామాయిల్‌ను దిగుబడి చేసుకోవడానికి సుంకాన్ని మినహాయింపు ఇచ్చారన్నారు. ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఏఐసిసి నిర్ణయం తీసుకోని పోరాటం చేయాలని గుర్తుచేశానన్నారు.

## కెసిఆర్ అవినీతిని వెలికితీసి బోనులో నిలబెడతాం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నాయకులు ఖమ్మం సభపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ రూ.4000లు ఇస్తామని ప్రకటిస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. నిరుపేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని ప్రకటించినట్లు తెలిపారు. రూ.4000లు ఇస్తామని చెబితే తప్పు ఏముందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కాంగ్రెస్ ప్రభుతనఖ్యలు ఇవ్వడం లేదని అనడం ఏమిటంటూ మండిపడ్డారు. ఏ ప్రభుత్వాలు అయినా అక్కడి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పథకాలు అమలు చేస్తారన్నారు.
ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎవరూ అంటూ నిలదీయడం సరికాదని, ఆ మాటలు మాట్లాడే వారి స్థాయి ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ అంటే బిజెపి రిస్తేదార్ సమితి అనడంలో తప్పులేదని అన్నారు. రాష్ట్రానికి ప్రధాని వస్తే రాష్ట్రానికి కావాల్సిన అవశాలను అడగాలని, కానీ కెసిఆర్ తమకు ఏమి వద్దని, మీ ప్రేమ ఉంటే చాలు అని ఎలా అంటారని ప్రశ్నించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందు మంత్రి కెటిఆర్ మోకరిల్లడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. కవిత లిక్కర్ కేసు నుంచి మినహాయింపు నిజం కాదా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఏ సిద్ధాంతం లేని పార్టీ బిఆర్‌ఎస్ మాత్రమే అన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుస్తామంటే తప్పేముంది అన్నారు. రాష్ట్రంలో బిసిలకు కెసిఆర్ సర్కారు చేసింది ఏమీ లేదన్నారు. ఖమ్మం సభ రాబోయే ఎన్నికల్లో విజయానికి నాంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో 80 స్థానాలు గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కెసిఆర్ అవినీతిని వెలికి తీసి బోనులో నిలబెడతామన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కళ్లు తెరిచి కాళేశ్వరం ప్రాజెక్టు లో కెసిఆర్ అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కాళేశ్వరం కమిషన్‌లతో దేశ రాజకీయాలు చేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ బండిపోట్లు ప్రాజెక్టు అవినీతిపై కొత్త పాట పాడటం విడ్డూరంగా ఉందన్నారు. రూ.80వేల కోట్లతో కట్టిన ప్రాజెక్టులో లక్షల కోట్లు ఎలా తింటాం అటూ ప్రశ్నిస్తున్నారని, చేస్తున్న వితండవాదం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుతిన్న దొంగలు కాగ్ రిపోర్టునే తప్పుదోపవ పట్టిస్తున్నారన్నారు. రూ.62వేల కోట్ల ప్రాజెక్టును రూ.1,51,168 కోట్లకు పెంచారన్నారు. నెలకు రూ.2100కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. సమాధానం చెప్పే దమ్ములేదు కానీ ప్రశ్నించేవారిపై అక్కసు వెళ్లగక్కడం మాత్రమే బిఆర్‌ఎస్ దొంగలకు తెలుసునన్నారు. రీ డిజైన్ పేరుతో రూ.1.51కోట్లకు పెంచారన్నారు. కాళేశ్వరన ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, షెకావత్ సైతం ఆరోపణలు చేసింది నిజం కాదా అన్నారు. కెసిఆర్ బిజెపిక బీ టాం కాకపోతే కేంద్ర పెద్దలు సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదో ప్రజలను సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంలో కెసిఆర్ చేసిన లక్షకోట్ల కుంభకోణం పోరాటం చేస్తుందని, కేవలం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్ అవినీతిపై ఢిల్లీ వరకు పోరాటం చేసింది వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అన్నారు.

## మంత్రి హరీశ్‌ది రాహుల్‌గాంధీపై కామెంట్ చేసేస్థాయి కాదు

### టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి హరీశ్‌రావుది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై కామెంట్ చేసే స్థాయి కాదని టిపిసిసి అధికార ప్రతినిధి కత్తివెంకటస్వామి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ లీడర్ ఆఫ్ ది నేషన్ అని తెలుసుకోవాలన్నారు. అధికార మదంతో విచ్చలవిడిగా మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేదా? కాగ్ నివేదికలో కూడా చెప్పిందన్నారు. ఈవిషయంలో చర్చకు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరరావు అని ఒక పెద్దాయన చెప్పిండు కానీ దాని తరువాత నిన్ను కెసిఆర్ పక్కన పెట్టింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్తున్నాం, కర్ణాటకలో 40శాతం కమిషన్ అయితే మీది 100శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రతి ప్రాజెక్టులో కాంట్రాక్టులు మీరే కాబట్టి 100శాతం కమిషన్ అన్నారు. హరీష్‌రావు మీరు ఏం చదువుతుకున్నారని నేను అడగగలలను, దమ్ముంటే చర్చకు రావలంటూ సవాల్ విసిరారు.

## అదనంగా 119 బిసి గురుకులాలను మంజూరు చేయండి

- మంత్రి హరీశ్‌రావు, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆర్.కృష్ణయ్య వినతి



**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల నుంచి బిసి గురుకుల పాఠశాలలకు పెద్దఎత్తున డిమాండ్ వస్తున్నందున అదనంగా 119 గురుకులాలను ఏర్పాటు చేయాలని అలాగే గురుకులాల్లో బిసి విద్యార్థులందరూ చదువుకునే విధంగా దరఖాస్తు చేసుకన్న ప్రతి బిసివిద్యార్థికి సీటు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఆర్థిక మంత్రి హరీష్‌రావు, బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేష్‌ను కోరారు. ఈమేరకు సోమవారం సెక్రటేరియట్‌లో ఇద్దరిని వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని కోరినట్లు తెలిపారు. అలాగే లక్ష రూపాయల రుణం కోసం దరఖాస్తు చేసుకున్న 5.28వేలమందికి మంజూరు చేయాలని ఈపథకాన్ని కేవలం 15కులాలకే కాకుండా బిసిల్లోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే సిఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీ బిసిబంధు పథకాన్ని అమలు చేసేవిధంగా చర్చించాలని..లేకుంటే వచ్చే ఎన్నికల్లో బిసి వర్గాల నుంచి తిరుగుబాటు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించినట్లు కృష్ణయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, నర్సింహగౌడ్, సుందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు కీలక పదవి ఇస్తే స్వాగతిస్తా

### మాజీ ఎంపి జితేందర్‌రెడ్డితో రాజేందర్ భేటీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక పదవి ఇస్తే స్వాగతిస్తానని మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మొయినాబాద్‌లోని మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఫాంహౌజ్‌లో కీలక భేటి జరిగింది. ఎమ్మెల్యేల ఈటల రాజేందర్‌తో పాటు పలువురు కీలక నేతలతో సమావేశం అయినట్లు తెలిసింది. అనంతరం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ఈటలతో కలిసి పదేళ్లు తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఢిల్లీ వచ్చినప్పుడు ఈటల తన ఇంట్లో ఉండేవారని అన్నారు. హుజురాబాద్‌లో ఈటల గెలుపుకోసం కృషి చేశానని అన్నారు. ఈటలకు అదనపు బాధ్యతలు ఇస్తే పార్టీ బలోపేతం కోసం మంచిదే అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈటలతో సహా పార్టీ నేతలందరం కలుసుకుంటూనే ఉంటామన్నారు. బిజెపి అధ్యక్షుడి మారుపై తనకు సమాచారం లేదన్నారు. బిజెపి అధ్యక్షుడి రేసులో తాను లేనని, పార్టీ ఇచ్చిన బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. 2004లో టిఆర్‌ఎస్‌తో బంధుత్వం ఎవరూ పెట్టుకున్నారో రాహుల్‌గాంధీ తెలుసుకోవాలన్నారు. బిజెపిపై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు, రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

## యువతికి లిఫ్ట్ ఇస్తానని కిందపడేసిన యువకుడు

- తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స.. పరిస్థితి విషమం

**హైదరాబాద్ (తార్నాక), జులై 3, ప్రభాతవార్త:** పాలడబ్బా కోసం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ యువతికి లిఫ్ట్ ఇస్తానని ఓ యువకుడు బైక్ ఎక్కించుకొని రోడ్డుప్రమాదం కావడానికి కారకుడయ్యాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ కథనం ప్రకారం.. మెట్టుగూడకు చెందిన ఆరతి (21) గత నెల 26న రాత్రి 11.00 గంటలకు పాలడబ్బా కొనడానికి తర్నాక మెట్రో స్టేషన్ వద్ద రైలు దిగింది. సమీపంలోని మెడికల్ షాపు కూడా మూసి ఉండటంతో ఆ యువతి నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వెనకే శ్రీధర్ అనే యువకుడు బైక్‌పై వస్తుండగా లిఫ్ట్ అడిగింది. అయితే ఆ యువతి బైక్ ఎక్కాక పాల డబ్బా సమీపంలోని ఆస్పత్రిలో ఇప్పిస్తానని చెప్పి అక్కడ ఆపకుండా వెళ్తుంటే అనుమానంవచ్చి బైకు ఆపాలని వేడుకున్నా వేగంగా డ్రైవ్ చేస్తూ కిందపడవేశాడు. ఆమె లేచి వెళుతుండగా వెనుక నుంచి కాంక్రీట్ క్రషర్ వాహనం ఢీకొట్టగా తీవ్రంగా గాయపడింది. ఆ తర్వాత ఆ యువ కుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు అన్నారు. ప్రమాదానికి కారకుడైనా యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై పిడి యాక్ట్

### హత్య, నేరపూరిత బెదరింపులు

### సామాన్యులకు తీవ్ర భయభ్రాంతులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య చేసి, బెదిరింపులకు పాల్పడిన మామిడి శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య, సీసీసీ నస్పూర్ అను 'గూండా'పై రామగుండం పోలీస్ కమిషన్‌ర్ రెమా రాజేశ్వరి పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఉత్తర్వులను మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందరం రెడ్డి, ఎస్.ఐ అశోక్‌లు పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి నిందితున్ని చర్లపల్లి కేంద్ర కారాగానికి తరలించారు.

**నిందితుని నేర నేపథ్యం..**

నిందితుడు మామిడి శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఇదే వ్యాపారంలో ఉన్న నడిపెల్లి లక్ష్మీకాంతారావును క్రూరమైన హత్య చేసాడు, నేరపూరిత బెదిరింపులు వంటి నేరాలకు పాల్పడడం, చట్టానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాడు. ఇతని చర్యలు చట్టానికి విరుద్ధంగా ఉండడం వల్ల, రామగుండం కమిషనరేట్ పరిధిలో సామాన్య ప్రజలపై, శాంతి సామరస్యాలపై ప్రతికూల ప్రభావం కలిగిస్తున్నాయి. కాఇవున నిందితునిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధలో మూడు కేసులు నమోదు చేయడం జరిగింది. నేరస్తుని పై పీడి యాక్ట్ అమలు చేయుటకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసిపి సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ అశోక్‌లను సిపి అభినందించారు.

# వర్సిటీల్లో అవకతవకలపై విచారణ జరపాలి



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జెఏసి చైర్మన్ బట్టు శ్రీహరి, నవీన్‌యాదవ్ తదితరులు

- తెలంగాణ స్టూడెంట్స్ జెఏసి చైర్మన్ బట్టు శ్రీహరి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరపాలని తెలంగాణ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఉస్మానియా జెఏసి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ బట్టు శ్రీహరి మాట్లాడుతూ జీవో 74ను అడ్డుపెట్టుకుని ప్రైవేట్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు అవకతవకలకు పాల్పడుతున్నాయన్నారు. కన్వీనర్ కోటా ఇంజనీరింగ్ సీట్లను బ్లాక్ చేస్తూ లక్షల రూపాయలు డొనేషన్లు తీసుకుంటున్నాయని మండిపడ్డారు.
కళాశాలలకు 30శాతం బి క్యాటగిరీ, ఎన్ఆర్ఐ అడ్మిషన్లు భర్తీ చేసుకునే అధికారం ఉన్నప్పటికీ ,మిగిలిన 70శాతర్ కోటా సీట్లను,అడ్మిషన్లు పొందిన ఎస్సీ,ఎస్టీ బిసి ఇడబ్ల్యు ఎస్ విద్యార్థులను తమ కళాశాలల్లో అడ్మిషన్లు క్యాన్సిల్ చేసుకునే విధంగా వత్తిడి తెస్తున్నారని ..విద్యార్థులు భయభ్రాంతులకు గురిచేస్తూ ఐఐటీ, జేఈఈ, లాస్ట్ ఫేజ్ వరకు వారిని బ్లాక్‌లో పెడుతున్నారన్నారు. అలాగే స్పాట్ అడ్మిషన్ల పేరిట ఇతర కోర్సుల్లో లక్షల డొనేషన్లు తీసుకుని అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించిన అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చినట్లు శ్రీహరి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఓయూ జేఏసి ప్రెసిడెంట్ నవీన్‌యాదవ్, శ్రీశైలంగౌడ్, బహుజన స్టూడెంట్స్ కత్తివీరన్న, తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రశాంత్, బూర శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే స్కాంల పార్టీ.. రాహుల్ మెచ్యూరిటీ లేని లీడర్

● రాహుల్ నిజంగా పప్పే: విరుచుకుపడ్డ మంత్రులు వేముల, పువ్వాడ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** రాహుల్‌గాంధీ నిజంగా పప్పేనని తెలంగాణ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌లు అన్నారు. అసెంబ్లీలోని బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఇక్కడి సన్నాసులు ఏదీ రాసిస్తే అది చదివేందుకు రాహుల్ అవసరం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అంటే స్కాంల పార్టీ, ఆ పార్టీ నాయకులు అవకాశవాదులని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. ఖమ్మం సభలో రాహుల్ వ్యాఖ్యలు చూస్తే ఆయన పప్పే అనేది నిజమని తేలిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి పథకాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఉన్నాయా? అని నిలదీశారు. చత్తీస్‌గఢ్‌లో వృద్ధాప్య పెన్షన్ రూ.500, రాజస్తాన్‌లో రూ.750 ఇస్తున్నారని అదే తెలంగాణలో వికలాంగులకు రూ. 4వేలు ఇస్తున్నామని చెప్పారు. ముందుగా కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో రూ.4వేలు పింఛనన ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్ పార్టీ దేశంలో అవినీతికి అడ్రస్‌గా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందే రూ.80వేల కోట్లతో అని, దీనిలో లక్ష కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగినన్ని స్కాములు ఎక్కడా జరుగలేదని, మీరు స్కాములకు రారాజులని విమర్శించారు. రాహుల్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మాటలు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. దేశంలో మార్పుకోసం వచ్చిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. తామెవరికీ ఏ టీమ్, బీ టీమ్ కాదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీయే ఏ టీమ్, బీ టీమ్‌గా మారుతున్నారని విమర్శించారు. ఈటల, రేవంత్‌రెడ్డి రహస్య భేటీ నిజం కాదా అని నిలదీశారు. ఎవరు, ఎవరికి బీ టీమో ఇప్పుడు చెప్పాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల అవసరాలు, కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు అవకాశవాదులని మంత్రి పువ్వాడ అజయ్ విమర్శించారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటే ఉన్నారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ 100 స్థానాలు గెలుచుకుంటుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్‌లో చేరినవారంతా ప్రజలు తిరస్కరించిన వాళ్లేనని విమర్శించారు. 2004లోనే తెలంగాణ ఇచ్చి ఉంటే ఇంత మంది చనిపోయేవారు కాదన్నారు. విధిలేని పరిస్థితుల్లోనే అనివార్యంగా కాంగ్రెస్ పదేళ్ల ఆలస్యంగా తెలంగాణ ఇచ్చిందన్నారు. రాష్ట్రం పదేళ్లు ఆలస్యం కావడం వల్ల తెలంగాణ అభివృద్ధి వెనక్కు నెట్టబడిందని... దానికి కాంగ్రెస్ కారణం కాదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఎం.ఎస్.ప్రభాకర్, ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, సురేందర్, సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఉన్నారు.

అల్లూరి జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమం

## తెలంగాణలో నిర్వహించుకోవడం గొప్ప విషయం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో వారి అమరత్వం అజరామరమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125 జయంతి(జూలై4) ఉత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారం నాడు హైదరాబాద్‌లో జరుగుతున్న సందర్భంగా దేశం కోసం వారు చేసిన త్యాగాలను సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. గిరిజనుల హక్కుల సాధన కోసం నాటి పరాయి పాలకులైన బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అల్లూరి ప్రదర్శించిన అసమాన ధైర్య సాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమైనవన్నారు. సీతారామరాజు వంటి వీరుల స్ఫూర్తితో ఎందరో దేశ పౌరులు నాటి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. భారత రాష్ట్రపతి పాల్గొంటున్న చారిత్రక సందర్భమైన అల్లూరి సీతారామరాజు 125 జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని తెలంగాణ గడ్డమీద హైదరాబాద్‌లో నిర్వహించుకోవడం గొప్ప విషయమని సిఎం అన్నారు. ప్రజల కోసం పోరాడే త్యాగధనుల జీవితాలు విశ్వజనీనమైన స్ఫూర్తిని పంచుతాయని, వారి త్యాగాలను స్మరించుకుంటూ రేపటి తరాలు ముందుకు సాగాలని సిఎం కెసిఆర్ తెలిపారు.




## నిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలు

ప్రభుత్వరంగ ఆసుపత్రుల్లో దేశంలోనే తొలిసారి

ప్రారంభించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** అత్యాధునిక, అత్యంత ఖరీదైన రోబోటిక్ సర్జికల్‌సిస్టమ్‌ను సోమవారం నిమ్స్ ఆసుపత్రిలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా రోబోటిక్ యంత్రాన్ని ప్రారంభించి పరిశీలించారు. ఆయంత్రం ద్వారా చేయనున్న సర్జరీలకు సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. ఎలాంటి ఆపరేషన్లు..ఎలా నిర్వహిస్తారో మంత్రి హరీష్‌రావుకు వైద్యులు వివరించారు. ఈసందర్భంగా ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నిమ్స్ ఆసుపత్రిలో ఆధునాతన పరికరాల కోసం సిఎం కెసిఆర్ 153కోట్లు కేటాయిస్తే ..వివిధరకాల ఆధునిక యంత్రాలు కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివకే సిఎం కెసిఆర్ కొత్తబ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని మరోవారం పదిరోజుల్లో బ్లాక్ నిర్మాణపనులు ప్రారంభమవుతాయని అన్నారు. అదికూడా పూర్తయితే నిమ్స్‌లో 2వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. అప్పుడు అది దేశంలోనే ప్రభుత్వ రంగంలో అతిపెద్ద ఆసుపత్రిగా మారిపోతుందని మంత్రి అన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు ...ప్రభుత్వం నిమ్స్‌ను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపణలు చేస్తున్నారని అందులో నిజం లేదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## బహనాగ తరహాలో ఘోర రైలు ప్రమాదం

జరగబోతుందంటూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ

విచారణ చేబట్టిన పోలీసులు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైల్వే స్టేషన్‌లో జూన్ రెండవ తేదీ రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదం దేశ వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 292 మంది మరణించగా 1200 మందికి పైగా గాయపడడం విదితమే. హౌరా నుంచి చెనైకి వస్తున్న కోరమండల్ ఎ క్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో ఉన్నట్లుండి లూప్‌లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నల్ ట్యాంపరింగ్ వల్ల జరిగిన ఈ ఘ టనకు కొందరు రైల్వే అధికారులు బాధ్యులుగా అనుమానించిన రైల్వే శాఖ దీనిపై సిబిఐ విచారణకు ఆదేశించగా ఈ విచారణ ఇంకా కొనసాగుతోంది. ఈ ప్రమాదంలో సుమారు 90 మృతదేహాలను ఇంకా గుర్తించలేదు. వీటిని భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌లో భద్రపరిచి బంధువులకు అప్పగించేందుకు డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి దీనికి సంబంధించిన నివేదక కోసం రైల్వే అధికారులు ఎదురు చూస్తున్నారు. కట్ చేస్తే ఇటువంటి ఘోర రైలు ప్రమాదం మరొకటి వారం రోజుల్లో జరగనుందని గుర్తు తెలి యని వ్యక్తి దక్షిణ మధ్య రైల్వే అధికారులకు లేఖను పంపాడు. సికింద్రాబాద్..ఢిల్లీ మార్గంలో ఈ ఘోర ప్రమాదం జరుగుతుందని ఆ లేఖలో వుంది. ఈ లేఖ మూడు రోజుల క్రితం సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే అధికారులకు అందగా దీనిపై అక్కడి అధికారులు రాష్ట్ర పోలీసులకు సమాచారం అందించారు. కాగా ఇది నిజమేనని ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి సోమవారం నాడు ధృవీకరించారు. ఈ లేఖ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై ఆరా తీస్తున్నామని ఆమె తెలిపారు.

## తాడిపత్రి సిఐ ఆత్మహత్య

పోలీసు శాఖలో అలజడిరేపిన ఘటన

తక్షణమే వచ్చిన ఎమ్మెల్యే, ఎస్పీ

**తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ నుంచి ఎస్పైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభి మానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సిఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెల లుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసువర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధ రాత్రిపడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవ పడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచార మందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు.



సిఐ ఆనందరావు(ఫైల్)

సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదే హాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

సిపిఎస్ విధానంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులను

## ఒపిఎస్ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి

ముఖ్యమంత్రి కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) విధానంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) పరిధిలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. దేశంలో ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానం కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్) అమలులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 సెప్టెంబర్ 1 నుంచి సీపీఎస్ విధానం అమలవుతుందని తమ్మినేని లేఖలో గుర్తు చేశారు. సీపీఎస్ అమలు తేది కంటే ముందే నోటిఫికేషన్లు విడుదలై నియామక ప్రక్రియ ఆలస్యమవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులను బలవంతంగా సీపీఎస్ పరిధిలోకి తీసుకొచ్చారని తెలిపారు.

ఉపాధ్యాయుల నియామకాల్లో డీఎస్సీ-2003 నోటిఫికేషన్ 2003 నవంబర్ 13న జారీ అయింది. కాగా 2004లో పరీక్షలను నిర్వహించి జూన్ 11, 2004లో ఫలితాలు వెలువడ్డాయి. కానీ నియామక ప్రక్రియ ఆలస్యం కావడంతో నియామక ప్రక్రియ 2005 నవంబర్ 21న ముగిసిందని గుర్తు చేశారు. అలాగే గ్రూప్-1 మరియు గ్రూప్-2 నియామకాల్లో కూడా 2004 జనవరి 1కి ముందు నోటిఫికేషన్లు విడుదలై నియామకాలు తరువాత జరగడంలో వారు కూడా సీపీఎస్ విధానంలోకి వచ్చారని తెలిపారు.

ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో 2004, జనవరి 1 ముందు నియామక ప్రక్రియ పూర్తి జనవరి 1, 2004 తరువాత జాయిన్ అయిన వారిని పాతపెన్షన్ పరిధిలోకి తెస్తూ మోమో నంబర్ 57-04-2019ను 2020 ఫిబ్రవరి 17న జారీ చేశారని తెలిపారు. తదుపరి విడుదల చేసిన మోమో నంబర్ 57-05-2021 పీ అండ్ పీడబ్ల్యు తేది 2023 మార్చి 3న జారీ చేసిన మోమో ప్రకారం డిసెంబర్ 22, 2003 నాటికి నోటిఫికేషన్ విడుదలై సీపీఎస్ విధానంలో కొనసాగుతున్న వారినందరినీ పాత పెన్షన్ పరిధిలోకి తీసుకునేలా ఉత్తర్వులిచ్చారని తమ్మినేని గుర్తు చేశారు. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే మార్పులు చేర్పులను రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనుసరించాల్సి ఉంటుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో దాదాపు 9వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. వీరిని పాత పెన్షన్ పరిధిలోకి తీసుకురావడం వలన ప్రభుత్వంపైన తక్షణం ఎలాంటి ఆర్థిక భారం పడదని తెలిపారు. అందువల్ల రాష్ట్రంలో కూడా సీపీఎస్ పరిధిలోకి బలవంతంగా నెట్టివేయబడిన ఉద్యోగ, ఉపాధ్యాయులను పాతపెన్షన్ పరిధిలోకి తీసుకొచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా తమ్మినేని వీరభద్రం సీఎంకు రాసిన లేఖలో కోరారు.

## నాటి త్యాగాల ప్రతీకల స్థానంలో కొత్త ప్రగతి ఆనవాళ్లు

కొమురయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 3:** దశాబ్దాల పాటు కొనసాగిన తెలంగాణ ప్రాణ త్యాగాల పరంపరను స్వయం పాలనలోని ప్రగతి ప్రస్థానంతో నిలువరించగలిగామని, నాటి ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించిన గోదావరీ నదీలోయ తదితర ప్రాంతాలు నేడు కాళేశ్వరం జలాలతో పచ్చని పంట పొలాలతో అలరారుతున్నాయని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. నాటి త్యాగాల ప్రతీకల స్థానంలో కొత్త ప్రగతి ఆనవాళ్లు సంతరించుకున్నాయని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి(జూలై4) సందర్భంగా అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి కెసిఆర్ స్మరించుకున్నారు. అమరుల ఆకాంక్షలను నిజం చేస్తూ ఉద్యమ లక్ష్యాన్ని సాధించుకుంటూ కేవలం తొమ్మిదేండ్ల కాలంలోనే తెలంగాణ సమాజానికి భవిష్యత్తు పట్ల వొక భరోసాను నింపగలిగామని సిఎం వివరించారు. అన్ని రంగాలను పునరుజ్జీవింప చేసుకుంటూ తెలంగాణను పునర్ నిర్మించుకుంటూ సాగుతున్న స్వయం పాలన దేశానికే ఆదర్శంగా నిలవడం వెనుక అమరుల ఆశయాల స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం తెలిపారు. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, రోడ్లు, విద్య.వైద్యం, వంటి సకల మౌలిక వసతులను తీర్చిదిద్దడం ద్వారా నేడు తెలంగాణ గుండె నిబ్బరంతో వున్నదన్నారు. అభద్రతా భావాన్ని వీడి నేడు సబ్బండ వర్గాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ సంతోషంతో జీవిస్తున్నాయన్నారు. అమరుల ఆశయాల సాధనే అత్యున్నత కర్తవ్యంగా భావించిన తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా చేపట్టిన కార్యాచరణతో సత్ఫలితాలు సాధిస్తున్నదని సిఎం అన్నారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకునేలా హైదరాబాద్ నడిగడ్డపై దశాబ్ది ఉత్సవాల చారిత్రక సందర్భంలో తెలంగాణ అమర జ్యోతి'ని ప్రజ్వలనం చేసుకున్నామని సిఎం కెసిఆర్ తెలిపారు. అమరుల స్మారకం మనకు నిత్య స్ఫూర్తినందిస్తుందన్నారు. దొడ్డి కొమరయ్య త్యాగాన్ని స్మరించుకునే దిశగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో స్కూల్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్స్ నిధులు మంజూరు

25,381 స్కూల్స్‌కు నిధులు విడుదల

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ స్కూల్స్‌కి గ్రాంట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 25,381 పాఠశాలలకు స్కూల్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్స్‌ను మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన నిధులను విడుదల చేస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 25,381 పాఠశాలలకు స్కూల్ గ్రాంట్స్ రూ. 34.09 కోట్లను.. స్పోర్ట్స్ గ్రాంట్స్ రూ. 8.22 కోట్లను మంజూరు చేశారు. మొత్తం రూ. 42.32 కోట్లను మంజూరు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 26,135 ప్రభుత్వ, లోకల్‌బాడీ పాఠశాలలు ఉండగా.. వాటిలో జీరో ఎన్‌రోల్ ఉన్న స్కూల్స్ 754 పోనూ 25,381 పాఠశాలలకు గ్రాంట్స్‌ను మంజూరు చేశారు. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు స్కూల్స్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్స్‌ను పాఠశాలలు ప్రారంభం కంటే ముందుగానే విడుదల చేయడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# సూపర్ మూన్‌గా గురుపౌర్ణమి..

# ఈ యేడాది మొదటి సూపర్ మూన్

వర్షాకాలం కారణంగా దేశంలో అనేకచోట్ల కనిపించని చంద్రుడు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఆకాశంలో మరో అద్భుతం ఆవిష్కృతమయ్యింది. భూమికి దగ్గరగా వుండే గ్రహం చంద్రుడు సోమవారం నాటి పౌర్ణమి నాడు మరి ంత దగ్గరగా వచ్చాడు. దీనినే ఖగోళ శాస్త్రవేత్తలు సూపర్ మూన్‌గా నామకరణం చేశారు. సూపర్ మూన్ సందర్భంగా చంద్రుడు భూమికి దగ్గరగా రావడంతో సాధారణం కన్నా 14 శాతం పెద్దదిగానూ 30 శాతం అధిక ప్రకాశవంతంగానూ కనిపించాడు. సాయంత్రం ఐదు గంటకు చంద్రోదయం వేళలోనే చంద్రుడు సాధారణ పౌర్ణమి కన్నా పెద్దదిగా కనిపించాడు. ఈ ఏడాదిలో సూపర్ మూన్ ఏర్పడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ ఏడాదిలో మొత్తం 12 సార్లు సూపర్ మూన్‌లు ఏర్పడనున్నా యి. వచ్చే ఆగస్టు నెలలో రెండుసార్లు ఇటువంటివి సంభవించనున్నాయి.

**సూపర్ మూన్ అంటే ఏమిటి?**

**ఇవి ఏర్పడేందుకు గల కారణాలు**

చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతున్న సమయంలో దగ్గరగా వస్తే ఖగోళ శాస్త్రం ప్రకారం పెరిజీ అ ం టా ర ు. దూరంగా వుంటే అపోజీ అంటారు. సూపర్ మూన్‌ను బ క్ మూన్ అని కూడా పిలుస్తారు. సాధారణం కంటే కొంచెం పెద్దదిగా, ప్రకాశవంతంగా కనిపిస్తే దీనిని సూపర్ మూన్‌గా పిలుస్తారు. చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి దగ్గరగా వచ్చే సమయాలలో సూపర్ మూన్‌లు ఏర్పడుతుంటాయి. ఖగోళ శాస్త్ర ప్రకారం భూమికి చంద్రుడికి మధ్య దూరం మూడు లక్షల 84 వేల 400 కిలో మీటర్లు. సూపర్ మూన్ సమయంలో ఈ దూరం మూడు లక్షల 61 వేల 934 కిలోమీటర్లు వుంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు తేల్చారు.

ఇక సూపర్ మూన్‌లు ఏర్పడేందుకు గల కారణాలు అనేకం వున్నాయి. చంద్రుడు ఇతర గ్రహాల మాదిరిగానే భూమి చుట్టూ గుండ్రంగా కాకుండా ధీర్ఘ వృత్తాకార కక్ష లో తిరుగుతాడు. దీనివల్ల చంద్రుడికి, భూమికి మధ్య అనేకసార్లు దూరంలో మార్పులు సంభవిస్తాయి. భూమికి చంద్రుడు దగ్గరగా వచ్చిన సమయంలో సూపర్ మూన్ లు ఏర్పడతాయి.

ఈ సమయంలో చంద్రుడు సాధారణ పౌర్ణమితో పోలిస్తే పెద్దదిగానూ ప్రకాశవంతంగానూ కనిపిస్తాయి. మామూలుగా అయితే సూపర్ మూన్ ఏర్పడి నపుడు ఏడు శాతం పెద్దదిగానూ 15 శాతం ప్రకాశవంతంగానూ కనిపిస్తుంటుంది. అయితే ఎప్పుడో ఒకసారి మాత్రమే 14 శాతం పెద్దదిగానూ, 30 శాతం ప్రకాశవంత ంగానూ కనిపిస్తుంటుంది.

**గురు పౌర్ణమి నాడు సూపర్ మూన్...**

**వర్షాల కారణంగా భారత్‌లో అనేక చోట్ల**

**కనిపించని చంద్రుడు**

ఇదిలావుండగా సోమవారం నాడు గురు పౌర్ణమి కావడం ఒక విశేషం అయితే ఇదే రోజున సూపర్ మూన్ ఏర్పడడం మరో విశేషంగా చెప్పాలి. గురు పౌర్ణమి నాడు దేశ వ్యాప్తంగా అనేక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యంగా సాయిబాబా దేవాలయాలలో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి హారతులు ఇచ్చారు. అ యితే సాయంత్రం వేళ సంభవించిన సూపర్ మూన్ వర్షాకాలం వల్ల ఆకాశంలో ఏర్పడ్డ మబ్బులు, మేఘాల కారణంగా కొన్నిచోట్ల మాత్రమే అదికూడా సూపర్ మూన్ దర్శనమిచ్చింది. అనేకచోట్ల కనిపించలేదు. కాగా సూపర్ మూన్‌ను తిలకించేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు ఇళ్లపై చేరి చాలాసేపు ఎదురుచూసినా మేఘాల చాటున కొన్నిచోట్ల కొద్ది క్షణాలు మాత్రమే కనువిందు చేసింది.

# ఆహార్యంలో శ్రీనాథుడు, అంతరంగంలో పోతనామాత్యుడు సినారె




ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని డా. సినారె సాహితీ పురస్కారంతో సత్కరిసున్న లక్ష్మీప్రసాద్, వరప్రసాదరెడ్డి, శ్రీనివాసాచార్య, చెన్నయ్య తదితరులు

పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

సినారె 92వ జయంతి మహోత్సవం

ఎల్లూరి శివారెడ్డికి ప్రతిష్టాత్మక సినారె సాహితీ పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 3 ప్రభాతవార్త :** ఆహార్యంలో శ్రీనాథుడు, అంతరంగంలో పోతనామాత్యుడని, ఎంత ఎదిగినా రైతు ఆహార్యాన్ని మరువలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షుడు, పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ కొనియాడారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షోపన్యాసంలో ఇది గణప్రధానమైన సభకాదు గుణప్రధానమైన సభని చమత్కరించి ఆయనతో ఉన్న సన్నిహిత సంబంధాన్ని, అనుబంధాన్ని, ప్రజ్ఞ ప్రతిభను, ముఖ్యంలో రాజ్యసభలో ఆయన నైపుణ్యాన్ని నెమరువేసుకున్నారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి శుభదినోత్సవాన గురువులకే గురువైన సాహిత్య బృహస్పతి విశ్వవిఖ్యాత మహాకవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి మహోత్సవం సోమవారం బొగ్గులకుంట తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో వైభవోపేతంగా జరిగింది. జవహర్ బాలభవన్ పూర్వ సంచాలకుడు, సంస్థ అధ్యక్షుడు డా. ఎం.కె.రాము నిర్వహణలో పద్మభూషణ్ డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు సభాప్రారంభకుడుగా పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాద రెడ్డి, విశిష్ట అతిథులు డా. తిరుమల శ్రీనివాసాచార్య, డా. జె.చెన్నయ్య, వ్యాఖ్యాత ఎం.కె.ఆర్.ఆశాలత, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తదితరులతో కలిసి డా. సినారె చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి జ్యోతిప్రకాసనంచేసి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు సాహితీరంగంలో సంపూర్ణ పరిణతిపొందిన విద్వన్‌మూర్తి ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని ఘనంగా సత్కరించి డా. సినారె సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. రసమయి ఎం.కె.రాము స్వాగతోపన్యాసంలో మహోన్నతుడైన డా. సినారెకు జన్మదినాలు తప్ప జయంతులులేవని, మా ప్రతీ కార్యక్రమంలో ఆయనుంటూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తారని, నాకు తండ్రి సమానులని ఆయన లేడనుకోనని, అందుకే నేటి 92వ జయంతికి బదులు జన్మదినంగా జరుపుతున్నట్లు, గురువులకే గురువైన ఆయన జన్మదినాన్ని ప్రతీసంవత్సరం నిర్వహిస్తూ సినారె పేరున ప్రతిష్టాత్మక సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు పేర్కొన్నారు. డా. కె.వి.వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ డా. సినారె కారణజన్ముడు, యుగపురుషుడని, తాను చేయాల్సినంత సాహిత్య సృష్టిచేసి తెలుగువాడికి జాతి ఉన్నంతవరకు సరిపడ సాహిత్యాన్ని తరతరాలకు అందించి తెలుగుభాషకు సుగంధం, సౌందర్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహాకవి అన్నారు. ఆయన మార్గదర్శకంలో, బాటలో పయనిస్తూ తెలుగుభాష ఫరిడవిల్లుతుందని, భావితరాలకు సాహిత్యసేద్యం అందుబాటులో ఉంటుందన్నారు. డా. సినారె పేరున ఇస్తున్న ఈ సాహిత్య పురస్కారం ఆయనతో సమానమైన ఉమవుజ్జీలకివ్వడం, అందుకు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఎంతగానో అర్హులని, ఆ పురస్కారం ఆయనకివ్వడం ఎంతో సబబుగా ఉందని ప్రశంసిస్తూ నిర్వాహకుడు ఎం.కె.రామును అభినందించారు. సభకు ముందు జరిగిన ముఖ్యమైన సాంస్కృతిక కార్యక్రమాల్లో డా. సినారె రచనలో ప్రజాదరణ పొందిన గీతాల గానం; డా. ఎం.కె.రాము రచించిన డా. సినారె నృత్యగీత ప్రదర్శనలు అధికసంఖ్యలో ఆహుతులైన డా. సినారె అభిమానులు, సాహితీవేత్తలు, సినీసంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాలను ఆస్వాదించి విజయవంతం చేశారు.

# నాలుగోసారి బ్లాక్‌బస్టర్ కాంబినేషన్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో సినిమాలు రూపొందాయి.. ఈ మూడు సినిమాలు కూడ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే.. గురుపూర్ణిమ సందర్భంగా వీరి కలయికలో నాలుగో సినిమా ప్రకటన వచ్చింది.. ఈసారి ఈ కలయిక తెలుగుప్రేక్షకులతోపాటు ప్రపంచ సినీ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం8కోసం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, త్రివిక్రమ్‌తో మరోసారి జతకట్టారు.. వీరి కలయికలో ఇపుడు ఈ సంస్థ



నాలుగో సినిమాను మరింత భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. గీతా ఆర్ట్స్ ఇపుడు ఈచిత్రం నిర్మాణంలోనూ భాగం అవుతుంది..ఈచిత్రాన్ని పద్మశ్రీ అల్లు రామలింగయ్య , శ్రీమతి మమత సమర్పణలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈసందర్భంగా సోమవారం అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. నటీనటులు, ఇతర వివరాలను యూనిట్ త్వరలో వెల్లడించనుంది.

# ప్రభాస్ 'సలార్' టీజర్ రిలీజ్ డేట్

దేశవ్యాప్తంగా ఇండస్ట్రీలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ 'సలార్'.. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రమిది.. ఈసినిమా అనౌన్స్‌మెంట్ చేసిన రోజు నుంచి అందరిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ క్రమంలో మేకర్స్ సలార్ టీజర్‌ను జూలై 6న ఉదయం 5.12 గంటలకు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. ఈ ఏడాదిలో విడుదల అవుతున్న బిగ్గెస్ట్ మూవీస్‌లో సలార్ ఒకటి.. టీజర్‌ను అన్నిభాషల్లో విడుదల చేయనున్నారు. ఇపుడు మా



బ్యానర్ నుంచి ప్రభాస్ హీరోగా మరో భారీ బడ్జెట్ సినిమా సలార్‌ను రిలీజ్ చేస్తున్నామని, ఈ సినిమా సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదన్నారు.. ఈ మెగా యాక్షన్ ప్యాక్డ్ మూవీ టీజర్‌ను చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలుసని, దాన్ని రిలీజ్ చేయటానికి సిద్ధంగా ఉన్నామని హోంబలే ఫిలింస్ ప్రతినిధులు తెలిపారు. పృధ్వీరాజ్ సుకుమార్, శ్రుతిహాసన్, జగపతిబాబు తదితరులు ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్

# సుకుమార్‌చే 'పొక్కిలి' పోస్టర్

వి ఆర్‌జిఆర్ మూవీస్ నిర్మాణ సంస్థ ప్రముఖ యాక్టింగ్ గురు 'మహేష్ రంగిమళ్ల'ను దర్శకుడిగా పరిచయంచేస్తూ నిర్మిస్తున్న చిత్రం పొక్కిలి.. ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, పోస్టర్ లాంచ్ కార్యక్రమం ప్రముఖ దర్శకుడు సుకుమార్ చేతులమీదుగా జరిగింది. అనంతరం సుకుమార్ మాట్లాడుతూ, కొత్తగా ట్రై చేస్తున్న ఇలాంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు ఇపుడు మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు.



పొక్కిలి క్లైమాక్స్ , 2 సాంగ్స్ షూటింగ్ మినహా షూటింగ్ పూర్తయిందని దర్శక,నిర్మాతలు తెలిపారు. కెమెరామెన్ జయపాల్ నిమ్మల అద్భుతమైన ఫొటోగ్రఫీ విజువల్స్‌తో పాటు మంచి విలువలతో కూడిన స్క్రిప్టు, దర్శకత్వం మా చిత్రానికి బలం అని నిర్మాత గొంగటి వీరాంజనేయ నాయుడు (జివినాయుడు)' తెలిపారు. తెలంగాణ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో,రియలిస్టిక్ అప్రోచ్‌తో వస్తున్న ఈచిత్రంలో హీరో, హీరోయిన్లుగా తన వద్ద నటన నేర్చుకున్న నేత్ర, శ్రేయస్ బట్టోజు, సుధీర్ శర్మ, సాయి రాఘవేంద్ర, ప్రద్యుమ్నను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నామని దర్శకుడు మహేష్ గంగిమళ్ల తెలిపారు. కాలకేయ ప్రభాకర్ విభిన్నపాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఇంకా రమణ చల్కపల్లి, మల్లేష్ బాలాస్ట్, శ్రీలక్ష్మి గోవర్ధన్ తదితరులు నటించారు.

# 'నాతో నేను' రెట్రో సాంగ్ రిలీజ్

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య, రాజీవ్ కనకాల ప్రధాన పాత్రధారులుగా శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం నాతోనేను.. ఈచిత్రంలో రెట్రో మెలోడీ సాంగ్‌ను ప్రముఖ నటుడు శ్రీకాంత్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ పాట వినగానే మళ్లీ పాతరోజులు గుర్తొచ్చాయని



అన్నారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టుగా రెట్రో స్టైల్‌లో ఈ పాటను అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈచిత్రంలో దర్శకుడిగా పరిచయం అవుతున్న శాంతికుమార్ సక్సెస్ అందుకోవాలన్నారు. అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శాంతికుమార్, నటుడు ఆదత్య ఓం తదితరులు మాట్లాడారు.



న్యూఫొటోలుక్: రాకింగ్ పెయిర్ రణవీర్‌సింగ్, ఆలియాభట్

**హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. ఎస్‌ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో యుక్తి తరేజ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూలై 7న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ యుక్తి తరేజ మీడియాతో మాట్లాడారు.**

**'రంగబలి' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

దర్శకుడు పవన్ ఈసినిమాలో పాత్ర కోసం ఆడిషన్స్ చేశారు. మొదట లుక్ టెస్ట్ జరిగింది. తర్వాత రెండు సీన్స్ ఇచ్చి నటించని చెప్పారు.. ఈ పాత్రకు నేను సరిపోతానని నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.. ఇది నా మొదటి తెలుగు సినిమా.. నా మొదటి సినిమాకే నాగశౌర్య గారితో పాటు మంచి నిర్మాణ సంస్థలో పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. ఈసినిమా నుంచి చాలా విషయాలను నేర్చుకున్నాను..



**ఇందులో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఇందులో మెడికల్ స్టూడెంట్‌గా కన్పిస్తా...నా పాత్ర పేరు సహజ, తనది చాలా కూల్ క్యారెక్టర్. పేరుకి తగ్గట్టే చాలా నాచురల్‌గా ఉంటుంది..

## అల్లు అర్జున్‌తో కలిసి డ్యాన్స్ చేయాలనుంది

**నాగశౌర్యతో పనిచేయటం ఎలా అన్పించింది?**

నాగశౌర్యగారు చేసిన సినిమాల గురించి తెలుసు.. ఆయన సినిమాల్లో పాటలు విన్నాను.. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. నాగశౌర్యగారు గ్రేట్ కోస్టార్.. మంచి మన సున్న వ్యక్తి.. చాలా స్పోర్టివ్. అద్భుతమైన యాక్టర్.

**ఈ సినిమాలో మీరు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**

నా మాతృభాష హిందీ. తెలుగులో కచ్చితంగా భాషాపరమైన సవాల్ ఉంటుంది.. పెద్ద పేరాగ్రాఫ్ డైలాగులు నేర్చుకుని చెప్పటం కొంచెం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఈ విషయంలో డైరెక్షన్ టీంకు చాలా థాంక్స్ చెప్పాలి.. చాలా హెల్ప్ చేశారు. అలాగే దర్శకుడు పవన్ స్క్రిప్టును ముందు ఇచ్చేవారు.. దాని వలన నాకు సీన్‌పై ఒక అవగాహన వచ్చేంది.. పవన్ సినిమాను చాలా అద్భుతంగా తీశారు..

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**

మాది హర్యానా... ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాను.. కాలేజీలో ఉన్నపుడే డ్యాన్స్ స్కూల్‌లో జాయిన్ అయ్యాను.. చాలా డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్నాను.. అలాగే ఢిల్లీ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో విన్ అయ్యాను.. తర్వాత మోడలింగ్ మొదలుపెట్టాను..తర్వాత యాక్టింగ్ ఆడిషన్స్ ఇచ్చాను.. లుట్ గయ్ అనే పాట మంచి పేరుతీసుకొచ్చింది.. అలా ఈ జర్నీ మొదలైంది.

**తెలుగులో మీ ఫేవరేట్ హీరో, హీరోయిన్ ఎవరు?**

తెలుగులో నా ఫేవరేట్ హీరో అల్లు అర్జున్, తన డ్యాన్స్ అంటే చాలా ఇష్టం.. ఆయన డ్యాన్స్‌ను మ్యాచ్ చేయటం కష్టం.. కానీ కలసి డ్యాన్స్ చేయాలని ఉంది.. అలాగే హీరోయిన్స్‌లో అనుష్కశెట్టి అంటే ఇష్టం.

**తెలుగులో కొత్త సినిమాలు చేస్తున్నారా?**

కొన్ని కథలు వింటున్నాను.. ఈసినిమా తర్వాత సైన్ చేస్తాను.

# 'మహావీరుడు' ట్రైలర్ లాంచ్

హీరో శివకార్తికేయ, మండేలా ఫేమ్ మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న పొలిటికల్ డ్రామా మహావీరుడు.. అదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌లో



శివకార్తికేయన్ వార్తాపత్రికలో పనిచేసే కార్టూనిస్టు పాత్రను పోషిస్తున్నారు. అనుకోకుండా ఓరాజకీయ నాయకుడి పోస్టర్ చించటం వలన ఇబ్బందుల్లో పడతాడు.. ఇందులో ఫాంటసీ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి.. శివకార్తికేయన్ పైకి చూసినపుడు భిన్నమైన వ్యక్తిగా మారటం ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది.. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో శివకార్తికేయన్ అద్భుతమైన నటన కనబర్చారు.. మిస్కిన్ విలన్‌గా నటించారు. సునీల్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ప్రముఖ నిర్మాణ పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది.. జూలై 14న ఈచిత్రం విడుదల కానుంది.

# బోయపాటిరాపో.. మూవీకి 'స్కంద' టైటిల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బోయపాటి రాపో' పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కార్తికేయ, సుబ్రహ్మణ్యస్వామి యొక్క మరొక పేరు అయిన 'స్కంద'ని టైటిల్‌గా లాక్ చేశారు..హీరో ఫెరోషియస్ స్వభావాన్ని సూచిస్తోంది.. కార్తికేయస్వామి ఆయుధం శూలం.. టైటిల్ లోగోలో ఉంది.. టైటిల్ గ్లింప్స్‌లో రామ్ మాస్, రగ్గడ్ అవతార్‌లో కన్పించారు.. గుడిలోని చెరువులో గూండాల ముఠాపై ఫైట్‌చేస్తూ ఎటాకింగ్ మోడ్‌లో కన్పించారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. 'స్కంద' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.


మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బోయ



పాటి రాపో' పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కార్తికేయ, సుబ్రహ్మణ్యస్వామి యొక్క మరొక పేరు అయిన 'స్కంద'ని టైటిల్‌గా లాక్ చేశారు..హీరో ఫెరోషియస్ స్వభావాన్ని సూచిస్తోంది.. కార్తికేయ స్వామి ఆయుధం శూలం.. టైటిల్ లోగోలో ఉంది.. టైటిల్ గ్లింప్స్‌లో రామ్ మాస్, రగ్గడ్ అవతార్‌లో కన్పించారు.. గుడిలోని చెరువులో గూండాల ముఠాపై ఫైట్‌చేస్తూ ఎటాకింగ్ మోడ్‌లో కన్పించారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. 'స్కంద' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విశేషాలు

వైవిధ్యమైన పాత్రలో నటుడిగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. టీజర్, రెండు సాంగ్స్ రిలీజ్ కాగా, వాటికి మంచి స్పందన వచ్చింది.. ఈ క్రమంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. అన్విత రవళిశెట్టి పాత్రలో అనుష్క, స్టాండప్ కమెడియన్ సిద్ధు పోలిశెట్టి పాత్రలో నవీన్ పోలిశెట్టి పాత్రలు మనసులను హత్తుకునేలా రూపొందించారు. టీజర్ చూడగానే ఆ విషయం క్లియర్‌గా తెలుస్తోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో హీరో,.హీరోయిన్లు కన్పిస్తు న్నారు.. ఓ ప్లెజెంట్ ఫీలింగ్ ఇచ్చేలా పోస్టర్ ఉంది. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం మెప్పించటానికి ఆగస్టు 4న ప్రేక్షకుల ముందుకు



# సంగీత ప్రియులకు నూతన ఎంటర్‌టైనర్



ఈమధ్య సాంగ్స్‌కు విపరీతమైన ఆదరణ వస్తున్న తరుణంలో షేడ్స్ స్టూడియోస్ పోస్ట్ ప్రొడక్షన్ సంస్థతో కలిసి 'వోక్స్ బీట్జ్' మ్యూజిక్ ఛానల్‌ను ప్రారంభించారు. సంగీత ప్రియులను ఎంటర్‌టైన్ చేస్తూ ఇందులో అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే పాటలను ఆందించటానికి సిద్ధ మైంది. తాజాగా ఈ మ్యూజిక్ చానల్‌ను ప్రముఖుల సమక్షంలో లాంచ్ చేశారు. ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు, శేఖర్ మాస్టర్, హేమంత్ మధుకర్, బాల, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, హీరోయిన్ మాళవిక సతీషన్ తదితరులు పాల్గొన్నారు. వోక్స్ బీట్జ్ కోఫౌండర్ ఉపేంద్ర రాచపల్లి, షేడ్స్ స్టూడియోస్ డైరెక్టర్ దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**హీరో శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మించారు..జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడారు.**

**ఈచిత్ర విజయాన్ని ముందే ఊహించారా?**

ఈచిత్రం విజయంపై ముందు నుంచి నమ్మకం ఉంది.. చాలా మంచి స్క్రిప్టు. ఈ స్క్రిప్టుని నా దగ్గరకు పంపించిన సందీప్‌కి థాంక్స్ చెప్పాలి.. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. మొదటినుంచి అన్నీ పక్కాగా ప్లాన్ ప్రకారం జరిగింది. ఈ కథకు శ్రీవిష్ణు యాప్ట్ చాలా అద్భుతంగా నటించారు. ఇలాంటి కథ మరోసారి చేయాలంటే నా ఫస్ట్ చాయిస్ శ్రీవిష్ణునే.

**ప్రీమియర్స్ ఈసినిమాకు ఎంతవరకు కలిసొచ్చాయి?**

ప్రీమియర్స్ ఈసినిమాకు ప్లస్ అయ్యాయి.. ముందు రోజు నైజాంలో ఇరవై షోలు పడ్డాయి.. పది లక్షల షేర్ వచ్చింది. ఇది కచ్చితంగా మంచి విజయం.. ప్రీమియర్స్ వలన మరింత

## 'సామజవరగమన' సక్సెస్ చాలా తృప్తినిచ్చింది



నమ్మకం పెరిగింది.. ఈచిత్ర విజయం చాలా తృప్తినిచ్చింది.. ఇదే కాంబినేషన్‌లో మళ్లీ సినిమా ఉంటుంది. అలాగే సామజవరగమన తమిళంలో రీమేకర్ చేయాలనే ఆలోచన ఉంది.

**'భోళాశంకర్' ఎలా ఉండబోతోంది?**

భోళాశంకర్ కూడ ఫ్యామిలీ మూవీ.. చిరంజీవిగారికి యాప్ట్ మూవీ... చిరంజీవిగారు, కీర్తిసురేష్‌గారి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది.. సినిమా పెద్ద విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా ఉన్నాం. ఆగస్టు 11న సినిమా రిలీజ్ అవుతుంది.

**చిరంజీవితో పనిచేయటం ఎలా అన్పించింది?**

చిరంజీవిగారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.. ఆయనతో కూర్చున్నపుడు ఎలాంటి ఒత్తిడి ఉండదు.. చాలా రిలాక్స్‌గా ఉంటుంది.. ఆయనతో పనిచేయటాన్ని చాలా ఎంజాయ్ చేశాను.

**నిర్మాతగా పెద్ద, చిన్న సినిమాలు చేస్తున్నారు. పెద్ద సినిమా భారీ రిలీజ్ ఉంటున్నాయి..చిన్న సినిమాలు నాన్ థియేటర్‌పై ఆధారపడే పరిస్థితి ఉంది. దీనిపై మీ అభిప్రాయం?**

పెద్ద సినిమాలు కాంబినేషన్ ఈక్వేషన్‌లోవెళ్తాయి.. చిన్న సినిమాల్లో ఒక రిస్క్ ఉంటుంది.. అయితే సబ్జెక్టు బావుంటే వర్కవుట్ అవుతాయి. హిడింబ అనే సినిమా చేశాం.. టేబుల్ ప్రాఫిట్ మూవీ. ఒక్క ట్రైలర్‌తో అందరినీ ఆకర్షించింది.. ఒక చిన్న సినిమాకు టేబుల్ ప్రాఫిట్ రావటం అంత సులువు కాదు. సబ్జెక్టు బావుంటే ఇలా జరుగుతుంది.. ఊరు పేరు భైరవ కోన కంటెంట్ కూడ యూనిక్‌గా ఉంటుంది.

**రీరిలీజ్ సినిమాలు కూడ కొత్త సినిమాలకు పోటీగా మారాయి కదా.. దాన్ని ఎలా చూస్తారు?**

రీరిలీజ్ సినిమాల ట్రెండ్ మంచిదే.. ఏ నిర్మాతకు డబ్బులు వచ్చినా అది ఇండస్ట్రీ వచ్చినట్టే.. రేపు మా సినిమా కూడ రీరిలీజ్‌కి రావచ్చు. అది అందరికీ మంచిదే కదా.

**మీకు సినిమాతో పాటు ఇతర వ్యాపారాలు కూడ ఉన్నాయి కదా.. ఇందులో ఏది ఎక్కువ తృప్తిని ఇస్తుంది?**

సినిమాలో ఒక భిన్నమైన తృప్తి ఉంటుంది.. ఒక విజయవంతమైన చిత్రాన్ని అందించి ప్రేక్షకులకు కూడ ఆనందాన్ని కల్గించటం ఒక ప్రత్యేకమైన తృప్తినిస్తుంది.

# మేకప్ కోసం సరైనవి ఎంచుకుంటే..



వేడుకల్లో తాజాగా కనిపించాలని రకరకాల మేకప్‌లు, క్రీములు రాసుకుంటాం. వేడి చెమట, అవన్నీ సరైన పద్ధతిలో వాడుతున్నారా చూసుకోమంటున్నారు నిపుణులు. అందంగా తీర్చిదిద్దేందుకు చాలా రకాల ఉత్పత్తులే ఉన్నాయి. వాటిలో సరైనవి ఎంచుకుంటే ఎన్ని గంటలైనా తాజాగా మెరిసిపోవచ్చు.

- బిబి క్రీమ్ ఎంచుకుంటే మంచిది. పగలు ఫౌండేషన్ వాడటం వల్ల చర్మంపై ప్యాచ్‌లుగా మరకలు కనిపిస్తాయి. ఒకవేళ ఫౌండేషన్ తప్పక వాడాల్సొస్తే ఎస్‌పిఎఫ్ లేనిదైతే మంచిది.
- కళ్లకు వాటర్‌ప్రూఫ్ ఐలైనర్, కాటుక ఎంచుకుంటే మేలు. చెమట పట్టినప్పుడు కళ్లనుంచి అది ముఖమంతా వ్యాపించకుండా ఉంటుంది. ఎక్కువ సమయం తీసుకున్నా నిదానంగా రాసుకోండి. ఎందుకంటే వాటర్ ప్రూఫ్ ఉత్పత్తులు ముఖంపై ఎక్కడైనా అంటుకుంటే మేకప్‌పాడవుతుంది.
- క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేశాక ఐస్‌క్యూబ్‌తో రుద్దాలి. జిడ్డు చర్మం ఉన్న వారు గంటముందు సన్‌స్క్రీన్ లోషన్‌ని రాసుకోవాలి. సన్‌స్క్రీన్ లోషన్‌ని బయటకు వెళ్లినప్పుడు కూడా తీసుకెళ్లడం చాలా మంచిది. తర్వాత అలోవెరా జెల్‌ని రాయాలి. దీని వల్ల చర్మంపై మేకప్ ఎంత సేపు ఉన్నా హాని కలగదు.
- వేసవిలోను, వాతావరణం వేడిగా ఉన్నప్పుడూ లిప్‌స్టిక్‌ని వాడక పోవడమే నయం. తప్పనిసరైతే తేలిక రంగులు ఎంచుకోవాలి.
- పౌడర్ వాడాలనుకున్నప్పుడు కాంపాక్ట్ కంటే పౌడర్ ఎంపికే మంచిది. కాంపాక్ట్ పౌడర్ ముఖాన్ని కొద్ది సేపటికే జిడ్డుగా కనిపించేలా చేస్తుంది. లూజు పౌడర్‌తో ఆ సమస్య ఉండదు. ❑

# ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ..

**పదహారేళ్లప్పుడు తండ్రి చనిపోతే తల్లి అండతో చదువుకున్నారు. వ్యాపారం ప్రారంభించిన ఆరునెల్లలకే భర్త దూరమైతే స్వశక్తినే నమ్ముకొని మరో ఇరవై కుటుంబానికి అండగా నిలిచారు. చీరలపై ప్రింటింగ్ చేస్తూ ఆ రంగంలో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు 57 ఏళ్ల మంజులారాణి.**



మాది గుంటూరు జిల్లా కొండపాటూరులోని వ్యవసాయ కుటుంబం. నాన్న పమిడి వెంకట్రావు. అమ్మ అరుణాదేవి. మేం ఐదుగురు సంతానం. ఓ రోజు హఠాత్తుగా గుండెపోటుతో నాన్న చనిపోయారు. అప్పటికి నాకు పదహారేళ్లు. అమ్మే కష్టపడి.. మా అయిదుగుర్నీ డిగ్రీ వరకూ చదివించింది. నేను బిఎల్, ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ చదివాక పెదగొట్టిపాడుకు చెందిన గుంటుపల్లి వీరయ్య చౌదరితో వివాహమైంది. వాళ్లది విద్యావేత్తల కుటుంబం. అందరికీ మంచి విద్యను అందించాలని మావారు. అత్తగారి పేరిట పుష్ప పబ్లిక్ స్కూలు నడిపేవారు. నాలుగేళ్లు నడిపాక కొన్ని కారణాల వల్ల విద్యా సంస్థకు మూసేసి 1992లో హైదరాబాద్ వచ్చాం. అక్కడ మావారు ఇన్సూరెన్స్ సర్వేయర్‌గా పని చేసేవారు. నేను స్థానిక పాఠశాలలో టీచరుగా చేసేదాన్ని. నాకు స్క్రీన్, బ్లాక్, బాతిక్, కలంకారీ ప్రింట్ చేసిన నేత చీరలంటే ఇష్టం. కాటన్ చీరలపై ఎంబ్రాయిడరీ, జర్దోసీ పనులు, మిర్రర్, థ్రెడ్ వర్క్‌లను ఇష్టంగా చేయించుకునేదాన్ని. అవిచూసి తోటి ఉపాధ్యాయినులంతా ముచ్చటపడేవారు. మాకూ అలాంటి చీరలు కొనుక్కురమ్మనేవారు. దాంతో భారతీయత ఉట్టిపడే సంప్రదాయ కళాత్మక చీరలు తయారు చేయించాలనే కోరిక కలిగింది. మావారితో అంటే ఇంత చదువుకుని చీరల వ్యాపారమా?' అన్నారు. ఆయన ఉత్సాహం చూపించలేదు. కానీ నా ఆసక్తిని కాదనలేకపోయారు.

**రూ.30 వేల పెట్టుబడితో...** 'ఎంప్రెస్' పేరుతో ఈసిఐఎల్‌లో 2002లో బొటిక్ తెరిచా. రూ.30వేల పెట్టుబడి సూరత్, కోల్‌కతా, కోయంబత్తూరు, చీరాల నుంచి ముడిసరకు తెప్పించి స్థానిక కళాకారులతో జర్దోసీ పని చేయించేదాన్ని, టైలర్లను కూడా నియమించుకుని వినియోగదారులకు నచ్చినట్టుగా కుట్టించడంతో మంచి పేరొచ్చింది. దుకాణం ప్రారంభించిన ఆర్నెల్లలకే వ్యాపారం పుంజుకుంటే చాలా సంతోషించా. అది కాస్తా.. మావారు హఠాత్తుగా కామెర్లతో చనిపోవడంతో ఆవిరైపోయింది. అప్పటికి బాబుకి పదకొండేళ్లు. బాధను గుండెల్లో దాచుకుని బొటిక్ కొనసాగించా. పెళ్లి, శుభకార్యాలకు పెద్దఎత్తున ఆర్డర్లు వచ్చేవి. ఆ సమయంలో తీరిక ఉండేది కాదు. 2011లో డైయింగ్, ప్రింటింగ్ యూనిట్‌ను అమ్ముతామంటూ ఒకరు సంప్రదించారు. అందులో శిక్షణ ఇస్తానంటే కొంటానని షరతు పెట్టి కొనుగోలు చేశా. అలా 'సాయి ముద్రిక డిజైనర్స్' ప్రారంభించా. వాళ్లు పది రోజులు ట్రైనింగిచ్చి వెళ్లి పోయారు. దాంతో మరింత నైపుణ్యం కోసం చేనేత భవన్‌లో సంప్రదించి ట్రైనర్‌ను తీసుకొచ్చి మా సిబ్బందికి మళ్లీ శిక్షణ ఇచ్చా. కానీ రంగుల వల్ల ఇళ్లు అద్దెకిచ్చిన వాళ్లు పదేపదే ఖాళీ చేయించేవాళ్లు. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో ఓ షెడ్డు అద్దెకు తీసుకుని యూనిట్‌ని కొనసాగిస్తున్నా. ప్రస్తుతం మా సంస్థలో 20 మంది ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ స్క్రీన్, బ్లాక్, బాతిక్ ప్రింట్, టై అండ్ డైలతో చీరలు, డ్రెస్ మెటీరియల్ తయారు చేస్తున్నాం. మధ్యలో



వెన్నునొప్పి బాధిస్తే శస్త్రచికిత్స చేయించుకున్నా. కొవిడ్ సమయంలోనూ నష్టాల బారిన పడ్డా. అవన్నీ దాటుకుని ప్రస్తుతం రోజుకి 150 వరకూ చీరలు తయారు చేస్తున్నాం. వీటిని హోల్‌సేల్ వ్యాపారులు, ఇళ్లలో చీరలు అమ్ముకొనే వారు వచ్చి కొనుక్కువెళ్తుంటారు. ఆన్‌లైన్‌లోనూ అమ్ముతున్నాం. మా అబ్బాయి ఎంబియే చదివి తోడుగా ఉంటున్నాడు. గత సంవత్సరం రూ. కోటి పైగా టర్నోవర్ జరిగింది. వ్యాపారంలో లాభాల కన్నా ఇరవై కుటుంబాలు జీవనోపాధి కల్పిస్తున్నానేదే ఎక్కువ సంతృప్తినిస్తూ ఉంటుంది. సహజరంగులు అద్దిన వస్త్రాలను విదేశాలకు ఎగుమతి చేయాలనే ప్రణాళికతో ఉన్నాం. ❑

# 'లెక్కల'తో తినండి

తక్కువ కెలోరీలు.. చక్కెరకు పూర్తిగా దూరం. బరువు తగ్గడం, ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి. కారణమేదైతేనేం ఇలా లెక్కలేసుకొని తినే అమ్మాయిలెందరో! ఇదీ ఒకరకమైన ఒత్తిడే? ఇలాంటప్పుడే చీట్ చేయమంటున్నారు నిపుణులు.

- వారంలో ఒకరోజు.. గంటలకొద్దీ పనిచేశాక కొద్దిసేపు విరామం తీసుకుంటాం కదా! డైట్‌కీ ఈ సూత్రం వర్తిస్తుంది. చేసేది ఆరోగ్యం కోసమే అయినా మనసును బలవంతంగా కట్టడి చేయడమూ అంత మంచిది కాదు. దేనిమీదా దృష్టిపెట్టేం. కాబట్టి 'చీటింగ్ డే' ని పెట్టేసుకోండి.
- ఇన్ని రోజులు వీటినే తినాలి అని ప్లాన్ చేసుకుని. ఏదోక రోజు నాలుకను నియంత్రించుకోలేక తినేస్తుంటాం. తీరా తినేశాక 'అయ్యో' అనుకుంటాం. ఆ భారం తప్పాలన్నా ఈ చీటింగ్ నియమం మంచిదే. అయితే దీన్నో నియమంలా పెట్టుకోవాలి. అంటే వారానికోసారి నెలలో రెండుసార్లు.. ఇలా గన్న మాట. అయితే దాన్ని మాత్రం తప్పకూడదు.
- చీటింగ్ డే రోజు నచ్చినవి తినొచ్చు. అలాగని ఇన్ని రోజులూ నోరు కట్టుకొని ఆరోజు మాత్రం పూర్తిగా వాటినే తినేయమని కాదు. పోషకాలకు ప్రాధాన్యమిస్తూనే వీటినీ రుచి చూడండి. అంటే ఆరోగ్యకరమైన ఆహారం 80 శాతం తీసుకుంటే జంక్‌ఫుడ్ 20 శాతం. అలా ప్లాన్ చేసుకోవాలి. దీంతో డైటింగూ పక్కకు వెళ్లదు. నోరు కట్టేసుకున్నామన్న భావనా ఉండదు. ❑



## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడపండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి. ❑

# ఈ పెన్నుతో ఫోన్ చేయొచ్చు!

పెన్ను అంటే కేవలం రాసుకోవడానికే అన్నమాట ఎప్పుడో పోయింది. తర్వాత్తర్వాత దీంట్లోనే స్కేలూ, రబ్బరూ, షార్ప్‌నరూ లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. లాంటి రకరకాల వస్తువుల్ని జత చేసుకుని వచ్చింది. ఇప్పుడైతే ఏకంగా ఫోన్‌తో కలిపీ తయారైపోయింది ఓ కొత్తరకం స్మార్ట్ పెన్. పెన్ మినీ బ్లూటూత్ ఫోన్ పేరుతో దొరుకు తున్న ఈ పెన్నులో.. బ్యాటరీ, మెమరీ స్టోరేజ్ కార్డూ ఉంటాయి. దీంట్లోనే సిమ్ కార్డులు పెట్టుకునే వీలు కూడా ఉంటుంది. పెన్ను మీద చిన్న స్క్రీనూ, కింద అంకెలూ ఉంటాయి. ఎంచక్కా వాటి సాయంతో ఇతరులకు ఫోన్ చేసుకోవచ్చు. రేడియో పెట్టుకుని పాటలూ వినొచ్చు. దీంట్లో ఉన్న చిన్న కెమెరాతో ఫొటోలూ తీసుకోవచ్చు. ఫోన్‌లాగ్ దీనికీ ఛార్జింగ్ పెట్టుకుంటే సరి. ఇటు రాసుకోవడానికి పెన్నులా ఉపయోగపడుతూనే ఫోనులానూ పనిచేస్తుంది. ఈ ఫోన్ పెన్నులు రకరకాల రంగుల్లో ఆన్‌లైన్లో అందుబాటులో ఉన్నాయి. కాస్త పెద్ద పిల్లలకు అత్యవసరంగా ఫోన్ చేయడానికి వీలుగా స్మార్ట్ వాచీలాంటివి కొనిస్తున్నట్టే దీన్నీ ఇవ్వొచ్చు. ❑




# గోడలే కాన్వాసులైతే..

సాధారణంగా పిల్లలున్న ఇంటిని తేలికగా గుర్తుపట్టొచ్చు. గది గోడలన్నీ గీతలతో నిండిపోయి ఉంటాయి. కొందరు తల్లిదండ్రులు పిల్లలకు ఇందులో స్వేచ్ఛనిస్తే, మరికొందరు మాత్రం క్రమశిక్షణంటూ గోడ దరిదాపులకు వెళ్లనివ్వరు. అయితే ఇలా కనపించిన చోటల్లా గీతలు గీయడం, బొమ్మలేయడం వంటివి పిల్లల మానసిక ఎదుగుదలను సూచించేవే అంటున్నారు నిపుణులు. మెదడులో కలిగే ఆలోచనలు, ఊహాలను చిన్నారులు అలా గోడలపై గీస్తూ ప్రదర్శిస్తారు. పెద్దవాళ్లు పిచ్చి గీతలని పిలిచే అవన్నీ తమ ఎదురుగా కనిపించే వస్తువులు, దృశ్యాలకు పిల్లలు గీసే ప్రతిరూపాలే. అలా చేయొద్దని నిరోధిస్తే ఆ చిట్టి మెదడులో కలిగే ఆలోచనలకు తల్లిదండ్రులు అనకట్ట వేసినట్లే. మరో మార్గం.. మనసులో తోచినదానికి రూపాన్నివ్వాలనుకున్నప్పుడు కంటికెదురుగా కనిపించే గోడే పిల్లలకు కాన్వాస్ అవుతుంది. అందినంత మేరకు సునాయసంగా గీతలు గీస్తారు. ఎదుగుతున్న కొద్దీ కంటికి కనిపించినవాటన్నింటినీ గోడపై బొమ్మల్లా వేస్తారు. వారి మెదడులోని ఆలోచనలను నిరోధించ కుండా ప్రోత్సహిం చడం పెద్దవాళ్ల బాధ్యత. బొమ్మలు గీయడానికి చిన్నారులకు మరో మార్గానివ్వాలి. చిన్న బ్లాక్ బోర్డు లేదా వైట్ బోర్డు సౌకర్యాన్ని కల్పిం చాలి. దానిపై మార్కర్, చాక్‌పీస్‌తో గీయడం నేర్పించాలి. వారిని ప్రోత్సహించి సృజనాత్మకతను వెలికి తీయాలి. రెండేళ్ల వయసుకు డ్రాయింగ్ పుస్తకంలో క్రేయాన్స్‌తో రంగులు నింపడ మెలాగో చెప్పాలి. అమ్మానాన్నా ఇచ్చే ప్రోత్సాహమే పిల్లల్లో చిత్రకారు డిని బయటకు తెస్తుంది. అయిదేళ్లు నిండేసరికి వారికి తెలియ కుండానే ఇదొక అభిరుచిగా మారే అవకాశం ఉంది. ❑



# పాలక్ దోసె

**కావలసినవి :** పాలకూర పేస్ట్- అరకప్పు, మినపప్పు- పావు కప్పు, మెంతులు- అరటీస్పూన్, గోధుమపిండి- కప్పు, ఉప్పు-పావు టీస్పూన్ లేదా రుచికి తగినంత, నూనె-2 టీ స్పూన్‌లు.



**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి నిండుగా నీటిని పోసి మూడు లేదా నాలుగు గంటల సేపు నానబెట్టాలి. ఆ తర్వాత తగినంత నీటిని కలుపుకుంటూ మెత్తగా రుబ్బాలి. ఈ పిండిలో పాలకూర పేస్ట్, గోధుమపిండి, ఉప్పువేసి అవసరమైతే మరికొన్ని నీటిని పోసి గరిటె జారుడుగా కలిపి పది నిమిషాల సేపు పక్కన ఉంచాలి.ఆ తర్వాత పెనం వేడి చేసి దోసె పోసుకోవాలి. దోసె మీద నూనె వేసుకోవడం ఇష్టం లేకపోతే నెయ్యి లేదా వెన్నవేసుకోవచ్చు. ❑

# ఏం చెబుతున్నారో వినాలి..

**కోపంలో చటుక్కున** ఏదో ఒక మాటతో అవతలి వారిని బాధపెట్టడం చాలామందికి అలవాటు. దంపతుల్లోనూ ఇది ఉంటుంది. భేదాభిప్రాయం వచ్చినప్పుడు చర్చించుకోవాలి. అయితే అప్పుడు అవతలివారికి మాట్లాడే అవకాశమివ్వాలి. వాళ్లు చెప్పేది పూర్తిగా వినాలి. కానీ చాలామంది భార్యాభర్తల వాదన ఒకే వైపున సాగుతుంది. అటువంటప్పుడు అపార్థాలు కొనసాగే ప్రమాదం ఉంది. దీన్ని నివారించాలంటే అవతలివారి అభిప్రాయాన్ని సానుకూలంగా వినే సహనం ఉండాలి. అప్పుడే వారిని అర్థం చేసుకోవచ్చు. దాంతో మీ ప్రతికూల అభిప్రాయాన్ని




మార్చుకోవచ్చు. కోపం, దాంతో పాటు మీ మధ్య దూరమూ తగ్గుతుంది.

వినడంతో... ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం ఒక కళ.. ఇది భార్యాభర్తల్లో ఉన్నప్పుడు ఆ దాంపత్యంలో సాన్నిహిత్యం పెరుగుతుంది. అవతలివారు చెప్పేది వినాలనుకోవడతో అహం దూరమవుతుంది. ఎదుటివారికి ఏమీ తెలియదని తక్కువ అంచనా వేస్తూ, వారు చెప్పేది వినడమేంటనే ఆలోచన ఆ ఇరువురి బంధాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని బలహీన పరుస్తుంది. అలాకాకుండా తాము చెప్పేది వినే భాగస్వామిపై గౌరవ మర్యాదలను పెంచుతుంది. తమ అభిప్రాయాన్ని విని అర్థం చేసుకున్నందుకు ప్రేమ పెరుగుతుంది. అప్పుడు పరిష్కారం దానంతటదే వస్తుంది. అలాగే అవతలివారి అభిప్రాయాన్ని మొక్కుబడిగా అడిగి, దాన్ని పట్టించుకోనట్లు ఉండకుండా, వారు చెప్పేది పూర్తిగా విని సమస్యను పరిష్కరించడానికి ఉపయోగిస్తే ఆ సంసారంలో ఎలాంటి కష్టమైనా దూదిపింజలా ఎగిరిపోతుంది. ఆ దాంపత్యం కలకాలం సంతోషంగా సాగుతుంది. ❑

# బాధ్యతల భారాన్ని తగ్గించుకోవాలంటే..

**జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు. పెళ్లికి ముందు భారం, బాధ్యతల గురించి తెలియక పోయినా.. తర్వాత వాటిని తలకెత్తుకోక తప్పదు. ఇలాంటప్పుడు ప్రతికూలతలు మీ దరికి చేరకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు మిమ్మల్ని మీరు రీఛార్జ్ చేసుకోవాలి. అదెలాగంటే...**

- ఏ కాస్త ఒత్తిడిగా అనిపించినా.. పదే పదే అవే ఆలోచనలతో సతమతమయిపోవద్దు. వాటి నుంచి బయటపడటానికి కాసేపైనా ప్రకృతిలో సేదతీరే ప్రయత్నం చేయండి. ఏ కాస్త ఖాళీ దొరికినా ఉద్యానవనాలు, పొలాలు, తోటలు ఏదైనా ప్రకృతి ఒడిలో ఓ రోజంతా గడిపితే ఒత్తిడి తగ్గ, పనిలో చురుకుదనం పెరుగుతుంది.
- కుటుంబ బాధ్యతలన్నీ మీదున్నాయని సంతోషాల్ని దూరం చేసుకుంటే ఎలా? ఒంటరితనం సమస్యల్ని మరింత కఠినంగా మార్చేస్తుంది. వీలైతే మీ స్నేహితులూ, బంధువుల్లో మీ మనసుకి నచ్చిన వారుంటే వారితో కాసేపు గడపడానికి ప్రయత్నించండి. మనసు విప్పి మాట్లాడండి. ఇది మీకు కొత్త శక్తిని ఇవ్వొచ్చు.
- బాధను, ఒత్తిడినీ జయించా లంటే..కాస్తంతైనా సేదతీరే సమయంమీకు చిక్కాలి. ఇందు కోసం మీ కోసం కొంత సమయాన్ని కేటాయించుకోండి. కామెడీ సినిమాలు చూడండి. పుస్తకాలు చదవండి. హాయిగా ఓ గంట నిద్రపోండి. అదీ లేదంటే పాదాలకూ, మెదడుకూ ఉపశమనాన్నిచ్చేలా స్పాచేయించుకోండి. ఇవన్నీ మీ శరీరంతో పాటు మెదడునీ తేలికపరుస్తాయి.
- ఈ ఉరుకుల పరుగుల జీవితంలో మీతో మీరు ఎప్పుడైనా మాట్లాడుకున్నారా? అదేంటి అని ఆశ్చర్యపోకండి? మీరేంటో? మీలో ఎంత శక్తి ఉందో మీకు మాత్రమే తెలుస్తుంది. ఒక్కసారి ఏకాంతంగా కూర్చుని మాట్లాడుకోండి. మీ బలాలు, బలహీనతలు చర్చించుకోండి. దీనివల్ల ఏదైనా సమస్య ఎదురైనపుడు మీవల్ల అవుతుందో లేదో తెలిసిపోతుంది. ❑



# స్నేహ మాధుర్యం



స్నేహం అనేది కల్మషం లేనిదిగా ఉండాలి. మనసు విప్పి మాట్లాడుకునేది ఒక్క స్నేహితులతోనే ఆడ, మగ ఎవరైనా స్నేహితులతోనే అన్నీ పంచుకుంటారు. వారితో చెబితేనె సగం బరువు తగ్గినట్లు ఉంటుంది. స్నేహం అంటే దుర్యోధన, కర్ణ స్నేహమే చెప్పుకోవాలి. యుద్ధంలో ఓటమి తప్పదు అని తెలుసుకున్న సుయోధనున్ని వీడలేదు కర్ణుడు, కౌరవులను వదలి పాండవుల పక్షాన చేరుఅని విన్నపాలు వచ్చినా, ఎవరూ ఎంత వత్తిడి చేసినా కర్ణుడు తన మిత్రుని వీడలేదు. అసలు సిసలు స్నేహం వీరిదే. రామునికి, గుహునికి స్నేహం ఉన్నా అది వీరి స్నేహంతో పోల్చదగ్గది కాదు. అలాగే సుగ్రీవ, రాముని స్నేహం కూడా. కష్టకాలంలో నాకు తోడ్పాటు ఇచ్చింది. నన్ను గౌరవించింది రారాజు మాత్రమే. నాబొందిలో ప్రాణం ఉన్నంత వరకు దుర్యోధనున్ని వీడేది లేద అని ఖరాఖండిగా శ్రీకృష్ణునికి చెప్పిన వ్యక్తి కర్ణుడు. భారతంలో ఎక్కడా దుర్యోధనున్ని, కర్ణుడు మందలించిన సందర్భం లేదు. కురుక్షేత్ర సమరంలో తాత భీష్ముడుని సుయోధనుడు నమ్మలేదు. ఆశలన్నీ కర్ణుడి పైనే పెట్టుకున్నాడు. కర్ణుడు కూడా శక్తి వంచన లేకుండా పోరాడాడు. కొన్ని కట్టుబాట్లకు లోనైనాడు. ఆశించిన విజయం లభించలేదు. నాగాస్త్రం చెప్పకుండ సంధించి ఉంటే అర్జునుని ప్రాణాలు పోయి ఉండేవి. అక్కడ కృష్ణుడు, అర్జునుడి ప్రాణాలు కాపాడాడు. మరోసారి ప్రయోగించమని నాగస్రం కర్ణునికి తెలియజేసిన, కర్ణుడు చిరునవ్వుతో వీరులు ఒకసారి వదిలిన అస్త్రం మరోసారి వదలరు అని నిక్కచ్చిగా చెప్పాడు. అదే కర్ణుడు చేసిన తప్పు. నమ్ముకున్న ప్రాణ మిత్రులకు విజయం అందించలేకపోయాడు. కర్ణుని మరణంతో దుర్యోధనుని సగం బలం పోయినట్లు అయింది. ఆ చింతతోనే దుర్యోధనుడు పరాజయం పాలయినాడు. భీముని చేతిలో మరణం పొంది తన మిత్రుడు కర్ణుని దగ్గరకు చేరుకున్నారు. సృష్టిలో కర్ణ, సుయోధనుల స్నేహం అజరామరమైంది. వీరి స్నేహం ఒక మాధుర్యం వంటిది. సువర్ణక్షరాలతో లిఖించదగ్గది.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం



# వాష్‌బేసిన్‌కు అద్దాల సోకు

ఈ రోజుల్లో ఇంటికి ఆధునిక లుక్‌ను తెచ్చేందుకు గదుల్లోని అరల్లేన కాదు. తలుపులూ, కిటికీలూ.. ఇలా ప్రతిదాన్నీ వీలైనంత ప్రత్యేకంగా కనిపించేలా చేసేందుకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు చాలామంది. మరి వాటన్నింటినీ ఆచితూచి ఎంచు కున్నా వాష్‌బేసిన్, సింక్ లాంటివాటిని వదిలేయడ ఎందుకు అనుకునేవారికి.. ఇప్పుడు స్టెయిన్డ్‌గ్లాస్ మెరుపుల్ని అద్దుకున్న వాష్‌బేసిన్‌లు ప్రత్యేకంగా దొరుకుతున్నాయి. ప్రకృతి అందాలు, అబ్‌స్ట్రాక్ట్ డిజైన్లతో ఆకట్టుకుంటున్న ఈ స్టెయిన్డ్‌గ్లాస్ వాష్‌బెసిన్‌లపైన ఎపోక్సీ రెజిన్‌తో ప్రత్యేక కోటింగ్ కూడా వేయడంతో ఇవి ఎన్నేళ్లయినా మెరుపును కోల్పోవట. ❑

# ఆట

## ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌లు వదులుకోండి

### రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ జైషా లేఖలు



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ మ్యాచ్‌ల ఆతిథ్యం దక్కకపోవడంతో నిరాశలో ఉన్న రాష్ట్ర క్రికెట్‌సంఘాల్ని బిసిసిఐ ఓదార్చే పనిలో పడింది. సొంతగడ్డపై టీమిండియా పాల్గొనే ద్వైపాక్షిక సిరీస్‌ల మ్యాచ్‌లను వదులుకోవాలని ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న పది రాష్ట్ర సంఘాలకు సూచించింది. 2023 ప్రపంచకప్ మ్యాచ్‌ల న్యాయబద్ధమైన కేటాయింపులకోసం బోర్డు సమావేశంలో ఒకపరిష్కారాన్ని సూచించా. వార్మప్ మ్యాచ్‌లకు ఆతిత్యం ఇస్తున్న అస్సాం కేరళలను కాకుండా మిగిలిన పది ప్రధాన వేదికలుప్రస్తుత సీజన్‌లో టీమిండియా ఆడే వన్డేలకు స్వచ్ఛందంగా వదులుకోవాలి. ప్రపపంచ కప్ ఆతిథ్యానికి దూరమైన రాష్ట్ర సంఘాలకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈప్రతిపాదనచేస్తున్నామని, దీనికి ఏకగ్రీవ అంగీకారం మద్దతు లభించాయని రాష్ట్ర సంఘాలకు రాసిన లేఖలో బిసిసిఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు.

## చాహెల్‌పై ఓ కన్నేయండి!

### సెలక్టర్లకు గంగూలీ సూచనలు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కోసం సీనియర్ స్పిన్నర్‌యుజ్వేంద్రచాహల్ కీలకంగా మారతాడని బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు. మణికట్టు స్పిన్నర్లు రవి బిష్ణోయ్, కుల్‌దీప్ యాదవ్‌లు ఉన్నారని, చాహల్ ఇటీవలి టోర్నమెంట్లలో ఆడటంలేదు. కానీ టి20 ఫార్మాట్ అయినా, వన్డేలైనా ఆతడి నుంచి మంచి నిలకడైన ప్రదర్శన ఉంటుందని, అందువల్లప్రపంచకప్ టోర్నీకి ఆతడిపైనా దృష్టిసారించాలని గంగూలీ పేర్కొన్నాడు. స్వదేశంలో టోర్నీ జరుగుతున్నందున సేనా దేశాలు మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడతాయని దాదా అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలతో ఇలాంటిపరిస్థితుల్లో ఆడేటపుడు మణికట్టు స్పిన్నర్లు బాగా రాణిస్తారని, 2011లో పియూష్ చావ్లా బాగా బౌలింగ్‌చేసాడని గంగూలీ గుర్తుచేసాడు. ఇక స్పిన్నర్లు చెలరేగిన సమయాల్లో భారత్ ఎక్కువ విజయాలను నమోదుచేసిందని దాదా విశ్లేషించాడు.

2007లో దక్షిణాఫ్రికాకువెళ్లినపుడు ఫాస్ట్‌బౌలర్లతోపాటు మణికట్టు స్పిన్నర్లు బాగారాణించారని, భారత్‌లోనిపరిస్థితులనుచూస్తే మణికట్టు స్పిన్నర్ జట్టులో ఉండటం ఎంతోకీలకమని అన్నాడు. ఇప్పటికేఐసిసి షెడ్యూలు విడుదలచేసింది. చెన్నైలో టీమిండియా అక్టోబరు 8వ తేదీ ఆస్ట్రేలియాతోమ్యాచ్‌తో తన ప్రపంచకప్ పోరును ప్రారంభించనున్నది.

## యాషెస్‌లో ఆసీస్‌కు నాథన్ షాక్!






**లండన్:** యాషెస్ రెండోటెస్టులో పీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆస్ట్రేలియా ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. లార్డ్స్ వేదికగా జరిగిన రెండోటెస్టు రెండోరోజు పీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతిని ఆపేక్రమంలో ఆతని కాలి పిక్క కండరాలు పట్టేశాయి.అప్పుడు ఫిజియోల సాయంతో మైదానాన్ని వీడిన లియాన్‌మరుసటిరోజు స్టాండ్స్ సాయంతో నడుస్తూకని పించాడు. కానీ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో కుంటుతూనే వచ్చాడు. బ్రాడ్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టాడు. అనంతరం అదే స్కోరు వద్ద ఔట్ అయ్యాడు. తీవ్ర గాయంతో బ్యాటింగ్‌చేసి ప్రశంసలు కూడా అందుకున్నాడు. గాయంతీవ్రత వల్ల యాషెస్ సిరీస్‌లోని చివరి మూడు టెస్టులు ఆడటంలేదని ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కనీసం రెండునెలలు సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఆతడికి రెస్ట్ ఇచ్చింది. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై కూడా ప్రభావవంతంగా బౌలింగ్‌చేయడం లైయాన్‌ప్రత్యేకత. అందుకే ఆస్ట్రేలియా 2013నుంచి ఆడిన ప్రతి టెస్టులోనూ లైయాన్ ఆడాడు. యాషెస్ రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా టెస్టుల్లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఆటగాడిగా రికార్డుసాధించాడు. ఇప్పటికే ఐదుగురు ఇలా వంద టెస్టులు ఆడగా లైయాన్ ఆరో ఆటగాడిగానిలిచాడు. అంతా బ్యాటర్లే అయినా లైయాన్ ఒక్కడే బౌలర్. బౌలింగ్‌తోనేకాకుండా బ్యాటర్‌గా కూడా కీలకపాత్ర పోషించాడు. యాషెస్ తొలిటెస్టులో నాలుగు వికెట్లు తీసి కమిన్స్‌తో కలిసి 55 పరుగులు జోడించి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. ఇప్పటికే యాషెస్‌లో ఆస్ట్రేలియా రెండుటెస్టుల్లో గెలిచింది. 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. జులై ఆరవ తేదీనుంచి లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా మూడో టెస్టుప్రారంభం కానుంది.



## ఆసీస్‌క్రికెటర్లకు లార్డ్స్‌ఎంసిసి క్షమాపణ

**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌ఆసీస్‌లమధ్య జరిగిన రెండో టెస్టులో విజయం కన్నా బెయిర్‌స్టో ఔట్ వివాదం ఎక్కువ హైలైట్ అయింది. ఆసీస్‌జట్టుకు నేరుగా గెలవడం చేతకాక ఇలా చీటింగ్‌చేసి గెలవాలని చూసిందంటూ ఇంగ్లండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. నిజానికి బెయిర్‌స్టో ఔట్ సరైనదే. బంతి డెడ్‌కాకముందే క్రీజులోనుంచి బయటికి వెళ్లి మాట్లాడటం తప్పు ఇదే అదనుగా భావించినఅలెక్స్ క్యారీ వికెట్లవైపు బంతిని వేసి తన కర్తవ్యాన్ని పూర్తిచేసారు. దీన్ని క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని ఆసీస్‌టీమ్‌పై ఎంసిసి సభ్యులుకూడా ఆసీస్ ప్లేయర్లను బూతులు తిట్టారు. వీరితో ఉస్మాన్‌ఖవాజా, డేవిడ్ వార్నర్ వాగ్వాదానికి దిగారు. సాధారణంగా ఇతర వేదికలకంటే లార్డ్స్‌లో లాంగ్‌రూమ్‌పేరుతో ఎంసిసి సభ్యులకోసం ఒక లాంగ్‌రూమ్ ఉంటుంది. ఇందులో మెర్లీబోన్‌క్రికెట్‌క్లబ్, మిడిల్‌సెక్స్ కౌంటీక్రికెట్‌క్లబ్ సభ్యులకు మాత్రమే ఎంట్రీ ఉంటుంది. వీళ్ల వివిఐపిల హోదాల లాంగ్‌రూమ్‌లో కూర్చుని మ్యాచ్ చూస్తారు. రెండుజట్లు సభ్యులు వీరిమీదుగానే డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లాలి. అక్కడే ఉన్న కొందరు ఉస్మాన్ ఖవాజాతో గొడవపడ్డారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ ప్రతినిధులను వారించాల్సిందిపోయి ఉస్మాన్‌ఖవాజాను బలవంతంగాతోసేసారు. తర్వాత వార్నర్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆతడుసైతం తగ్గకుండా వాదించాడు. దీనితో సెక్యూరిటీ వార్నర్‌ను కూడా బలవంతంగా అక్కడినుంచి పంపించేశాడు. ఈసంఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంసిసి ఆస్ట్రేలియా జట్టుకు క్షమాపణలు కోరుతూ బహిరంగ లేఖ విడుదలచేసింది. ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్‌కవాజా, వార్నర్‌లకు క్షమాపణలు అమర్యాదగా ప్రవర్తించిన సభ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై సస్పెన్షన్‌వేటు వేసామని, గ్రౌండ్‌లో జరిగిన అంశాన్ని నిలదీసే అధికారం బయటివారికి లేదని, అది వారికి సంబంధంలేని అంశమని లార్డ్స్ ఎంసిసి ప్రకటన విడుదలచేయడంతో వివాదం సద్దుమణిగింది.

## ఐసిసి ఆపోస్టు తొలగించాలి!

### యూనివర్సల్ బాస్ క్రిస్‌గేల్ డిమాండ్



**న్యూఢిల్లీ:** రెండుసార్లు ఛాంపియన్ ఆటతోక్రికెట్‌ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్ టీమ్‌ప్రస్తుతం ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. సరికదా పసికూన చేతిలో ఓడి ఇంటికి పోయింది. ఈ టోర్నీలో వెస్టిండీస్ లేకపోవడంపై అనేకమంది అభిమానులు ఆవేదన వ్యక్తంచేసారు. ఐసిసి కూడా వెస్టిండీస్ టీమ్ ఆటగాళ్ల ఆవేదనను తెలుపుతూ ఇన్‌స్టాలో ఓరీల్‌షేర్‌చేసింది. వెస్టిండీస్ టీమ్ ప్లేయర్లు, మాజీ ప్లేయర్లు తీవ్రబాధను వ్యక్తంచేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ విడియోపై స్పందించిన వెస్టిండీస్ దిగ్గజ ప్లేయర్ క్రిస్‌గేల్ ఈపోస్టును తొలగించాలని ఐసిసిని కోరాడు. వెస్టిండీస్‌పతనానికి ఆర్థిక సంక్షోభం కూడా కారణమని జట్టు దిగ్గజ క్రికెటర్ ఇయాన్‌బిషప్ అన్నాడు. ఆజట్టులోని ఆటగాళ్లు క్రికెట్‌లోకి రాకముందే పతనం ప్రారంభం అయిందన్నాడు. ప్రస్తుత జట్టుక్రికెట్‌ఆరంభించకముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపుపదేళ్లుగా మాజట్టు వన్డేల్లో పెద్దజట్లపై సరైన ప్రదర్శన చేయలేదని అన్నాడు. టి20ల్లో మాత్రమే రెండుసార్లుప్రపంచ ఛాంపియన్లు అయాం. తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ప్రస్తుత విండీస్‌కు ఇంతకుమించి ప్రదర్శనచేసే సత్తా ఉందని నమ్ముతున్నా. కోచ్‌లు, కెప్టెన్‌లు మారారు. వారికి కుదురుకునే సమయం ఇవ్వాలి. తక్కువ వనరులతోనే జింబాబ్వే అదరగొడుతుంటే వెస్టిండీస్‌ఎందుకు మెరుగవ్వదు అని బిషప్‌ప్రశ్నించాడు.

## కొత్తరూపంలో హాకీ ఇండియా లీగ్

HOCKEY INDIA LEAGUE

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్‌ను తిరిగి కొత్తరూపంలో తీసుకొచ్చేందుకు హాకీ ఇండియా కృషిచేస్తోంది. ఈసారి పురుషులతోపాటు మహిళలకు కూడా మ్యాచ్‌లునిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 2024 చివరిలో లేదా 2025 ఆరంభంలో ఈలీగ్‌ను ప్రారంబించే అవకాశం ఉంది. ఆర్థిక సమసనయలు, ఫ్రాంచైజీ యజమానులనుంచి సహకారం లేకపోవడంతో 2017లో హెచ్‌ఐఎల్‌ను ఆపేసారు. ఇపడు దిలీప్ టిర్కీ సారథ్యంలోని హాకీ ఇండియా ద్వారాయువ ఆటగాళ్లకుప్రోత్సాహాన్ని అందించి దేశంలో హాకీ పునరుజ్జీవం దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈక్రమంలోనే హాకి ఇండియా లీగ్‌నిర్వహించేందుకు వచ్చే ఏడాది కొంతసమయం కేటాయించాలని అంతర్జాతీయ హాకీ సమఖ్యను హెచ్ఐ కోరింది. హెచ్‌ఐఎల్‌నిర్వహణకోసం వచ్చే ఏడాది ఒలింపిక్స్ తర్వాత లేదా 2025 జనవరిలో కొంత కాలవ్యవధినివ్వాలని కోరామని దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీనుంచి అధికారిక వివరణకోసం చూస్తున్నట్లు దిలీప్ అన్నాడు. పురుషులతోపాటు మహిళలకు కూడా లీగ్‌నిర్వహించాలనుకుంటున్నట్లు పురుషుల్లో ఎనిమిది, మహిలల్లో నాలుగు జట్లు ఉంటాయని, దేశంలోని యువ హాకీ ప్లేయర్లకు కావాల్సిన ప్రోత్సాహాన్ని ఈ లీగ్‌అందిస్తుందని అన్నాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు అందరూ ఈ లీగ్‌లో ఆడే అవకాశం ఉంది. 2013లో జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ఆరుజట్లు పోటీకి దిగాయి.

## మళ్లీ ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబై, జులై 3:** కార్ల దిగ్గజం టాటామోటార్స్ మరోసారి కస్టమర్లకు షాకిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తన వాహనాల ధరలను పెంచిన సంస్థ తాజాగా మరోసారి ధరల పెంపును ప్రకటించింది. అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. అన్నిమోడళ్ల, వేరియంట్లపై సగటు 0.6 శాతం ధరల భారం ఉంటుందని టాటా మోటార్స్ వెల్లడించింది. దీంతోపాటు ఎలక్ట్రిక్ వాహనాల ధరలు కూడా పెరగనున్నాయి. ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కార్లు, ఎస్‌యువిల ధరలు జులై 17 నుంచి వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. ధరల భారం లేకుండా ఉండాలంటే ఈ తేదీలోపు కొనుగోలు చేయవచ్చు. అలాగే జులై 16 లోపు చేసుకును బుకింగ్స్‌పై, 2023 జులై 31 వరకు అయ్యే డెలివరీలపై ధరల పెంపు భారం ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. టాటా నెక్సాన్, టాటా పంచ్, టాటా హారియర్, టాటా సఫారీ, టాటా ఆల్ట్రోజ్ వంటి మోడల్స్ పాపులర్ మోడల్స్‌గా ఉన్నాయి. నెక్సాన్ ఈవీ, టియాగో ఈవీ, టిగోర్ ఈవీ అమ్మకాలతో ఈవీ సెగ్మెంట్‌లో టాప్‌లో ఉన్న విషయం విదితమే. కాగా 2022-23 మొదటి త్రైమాసికంలో టాటామోటార్స్ 2,31,248 యూనిట్లతో పోలిస్తే 2023-24 తొలి త్రైమాసికంలో 2,26,245 వాహన విక్రయాలను నమోదు చేసింది. జూన్ 2023 నెల దేశీయ అమ్మకాలపరంగా, టాటా మోటార్స్ 80,383 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది జూన్ అమ్మకాల కంటే 79,606 వద్ద స్వల్పంగా ఎక్కువ. దేశీయ విపణిలో పివిల పరంగా మొత్తం విక్రయాలపరంగా, జూన్ 2022లో 45,197 యూనిట్లతో పోలిస్తే జూన్ 2023లో టాటా మోటార్స్ 47,235 యూనిట్లను విక్రయించింది.




## పాక్‌లో జాక్‌మా ఆకస్మిక పర్యటన..

**ఇస్లామాబాద్,జులై 3:** చైనా పాలక వర్గాన్ని విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అలీబాబా సంస్థల వ్యవస్థాపకుడు జాక్ మా పలు దేశాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాజాగా ఆయన పాకిస్థాన్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ మేరకు పాక్ కథనం వెల్లడించింది. అయితే పర్యటన వివరాలు గోప్యంగా ఉండడంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మాజీ చైర్మన్ మహమ్మద్ అజ్బర్ అహ్సన్ ఈ పర్యటనను ధ్రువీకరించినట్లు కూడా వెల్లడించాయి. జూన్ 29న జాక్‌మా లాహోర్ వచ్చారని, 23గంటల పాటు అక్కడ ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ అధికారులు, మీడియాతో ఎటువంటి సంభాషణ జరపలేదు. ఒక ప్రైవేట్ ప్రాంతంలో బస చేసిన ఆయన, జూన్ 30న తిరిగి వెళ్లిపోయారు. ఆ పర్యటన వేళ జాక్ మా వెంట ఏడుగురు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం. ఆయన నేపాల్ నుంచి పాకిస్థాన్ చేరుకున్నారని సమాచారం. ఈ పర్య టనతో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. వారు పాక్‌లో వ్యాపార అవకాశాలను అన్వేషించినట్లు తెలుస్తోంది. అలాగే ట్రేడ్‌సెంటర్‌లో సందర్శన, ప్రముఖ వ్యాపారవేత్తలో సమావేశాలు నిర్వహించారు. అయితే ఏమైనా ఒప్పందాలు జరిగాయా? అనే విషయం మాత్రం బయటకు రాలేదు. ఈ ఆకస్మిక రాక వివరాలు గోప్యంగా ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు ఇది సానుకూల ఫలితాలను ఇస్తుందని అహ్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని, దీని గురించి చైనా దౌత్యకార్యాలయానికి కూడా సమాచారం లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం జాక్‌మాతో సమావేశాలు జరిపి, ఆయనకున్న అనుభవాన్ని దేశ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తంఅయ్యాయి. అలీబాబాగ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగినజాక్‌మా, 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లోపడ్డారు. తర్వాత ప్రభుత్వం యాంట్‌గ్రూప్‌పై చర్యలు చేపట్టింది. కొన్ని నెలల పాటు బాహ్య ప్రపంచానికి ఆయన కనిపించలేదు. దీంతో 2021 చివర్లో ఆయన చైనాకువీడారు. ఆతర్వాత జాక్‌మా బహిరంగంగా కనిపించిన సందర్భాలు అరుదు. జపాన్, ఆస్ట్రేలియా,థాయ్‌లాండ్ వంటి దేశాల్లో ఉన్నట్లు ఫోటోలు మాత్రం దర్శనమిచ్చాయి. దాదాపు ఏడాదిన్న తర్వాత మార్చిలో జాక్‌మా గతనెలలో చైనాకు తిరిగి వచ్చారు.



## తయారీ రంగం మందగమనం!



**న్యూఢిల్లీ, జులై 3:** భారత తయారీ పరిశ్రమ ఈ యేడాది జూన్‌లో రెండో అత్యధిక వృద్ధి రేటును నమోదుచేసింది. అయితే అంతకుముందు మే నెల కంటే కొంచెం నెమ్మదించిందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) తెలిపింది. గత నెల గ్లోబల్ మార్కెట్లలో అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉండడంతో పిఎంఐ సూచి 58.7 పాయింట్లకు పడిపోయింది. అయితే దేశీయ వస్తువులకు ఉన్న బలమైన డిమాండ్ కారణంగా పిఎంఐ సూచి అధికంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ వెల్లడించింది. దాంతో వరుస 24 నెలల నుంచి పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎగువన నమోదవుతూ వచ్చింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి గానూ దానికి దిగువన ఉంటే వృద్ధి క్షీణతగానూ పరిగణిస్తారు. జూన్‌లో పెరిగిన అమ్మకాలకు తగినట్లుగా కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. సరఫరా కూడా మెరుగ్గా ఉంది. దానివల్లే గత యేడాదిన్నర కాలంలో అత్యంత వేగవంతమైన వృద్ధిగా జూన్ నెల పిఎంఐ సూచి నమోదైందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియాన డి లిమా అన్నారు. సమీక్షించిన నెలలో కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాకుండా వరుసగా 15వ నెలలో విదేశీ డిమాండ్ పుంజుకుందని పొలియాన డి లిమా పేర్కొన్నారు.

## రష్యా క్రూడ్ దిగుమతులు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, జులై 3:** దేశంలోకి రష్యా ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. గడచిన కొన్ని నెలలుగా దిగుమతులను అంతకంతకూ పెంచుకుంటూ వస్తున్న భారత్ జూన్‌లోనూ ఆ ఒరవడిని కొనసాగించింది. ఏకంగా రోజుకు 2.2మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. యేళ్లుగా మధ్యప్రాచ్య దేశాల నుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం చౌక ధరకే చమురును విక్రయించడం మొదలుపెట్టాక రష్యా నుంచి భారత్ తన దిగుమతులను పెంచుకుంటూ వస్తోంది. దేశంలోకి చమురు దిగుమతుల్లో ఒకప్పుడు 2శాతంగా ఉన్న రష్యా వాటా మే నెలలో 46శాతానికి చేరింది. తాజాగా జూన్‌నెలలో సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు భారత్‌కు చేసే ఎగుమతుల కంటే రష్యా క్రూడాయిల్ ఎగుమతులే అధికం కావడం విశేషం. ఇప్పటికే రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులు పీక్‌కు చేరిన నేపథ్యంలో ఇంతకుమించి పెరగకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్డంకులతో పాటు ఇతర చమురు సరఫరా దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించడమూ కారణమని అంటున్నారు. రష్యా చమురు సప్లయ్ తగ్గుముఖం పట్టడం వల్ల వచ్చే నెల దిగుమతులు తగ్గే అవకాశం ఉందనీ భావిస్తున్నారు. రష్యా క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థ ఇండియా ఆయిల్ కార్పొరేషన్ అగ్రస్థానంలోఉండగా, ఆ తర్వాత స్థానంలో రిలయన్స్‌ఉందని తెలిపింది.




## టాప్‌గేర్‌లో విద్యుత్ వాహన రంగం

**న్యూఢిల్లీ, జులై 3:** రానున్న సంవత్సరాల్లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అత్యంత వేగవంతంగా పెరుగుతుందని ఒక నివేదిక నివేదించింది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతుతో పాటు మెరుగైన ఛార్జింగ్ సదుపాయాలు, క్లీన్ అండ్ సస్టైనబుల్ మొబిలిటీ పరిష్కారాలకు మారడానికి వినియోగదారులు సానుకూలంగా ఉండడం ద్వారా ఈవీల వృద్ధి గణనీయంగా ఉంటుందని ప్రముఖ ఆటో పరికరాల తయారీ సంస్థ రానె బ్రేక్ లైనింగ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన పాత వాహనాల స్క్రాప్ చేసే కార్యక్రమం మొత్తం వాహన పరిశ్రమ వృద్ధికి సహాయపడనుంది. ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న పరికరాలపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ సరఫరాను పటిష్టం చేయడంపై పరిశ్రమ దృష్టిసారించగలిగితే వృద్ధి ఊపందుకుంటుందని కంపెనీ అభిప్రాయపడింది. అలాగే భారత్‌ను గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీ హబ్‌గా మార్చేందుకు టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టడం, తయారీ, తయారీయేతర కార్యకలాపాలను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు కృషి చేయాలని కంపెనీ వివరించింది. ఇక ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 ఉద్గార నిబంధనల రెండవ దశ వల్ల వాహనాల ధరలు పెరిగాయి. ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య పరిశ్రమపై ఈ పరిణామం కొత్త ఒత్తిడిని కలిగించినప్పటికీ, వృద్ధి కొనసాగుతుందని కూడా రానె బ్రేక్ లైనింగ్ పేర్కొంది.



# వాణిజ్యం

## సరికొత్త గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లతో దేశీయ స్టాక్ సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. మరోసారి సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలను చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దూసుకెళ్లాయి. చివరికి సెన్సెక్స్ 486.49 పాయింట్లు పెరిగి 65,205.05 పాయింట్ల నిలిచింది. నిఫ్టీ కూడా 133.50 పాయింట్లు పెరిగి 19,322.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, మారుతి సుజుకీ, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద నిలిచింది.

## 792 బిలియన్ డాలర్లకు యాప్ ఎకానమీ!

**న్యూఢిల్లీ, జులై 3:** దేశీయంగా యాప్ ఎకానమీ 2030 నాటికి 792 బిలియన్ డాలర్లకు చేరనుంది. తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 12శాతం వాటాను దక్కించుకోనుంది. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బిఐఎఫ్) రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. బిఐఎఫ్ తరపున ఐసిఆర్ఐఇఆర్ సీనియర్ విజిటింగ్ ప్రొఫెసర్ రేఖా జైన్, ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్లు విశ్వనాథ్ పింగళి, అంకుర్ సిన్హా దీన్ని తయారు చేశారు. మొబైల్ అప్లికేషన్ల చుట్టూ తిరిగే యాప్‌ల అభివృద్ధి, ఇన్-యాప్ కొనుగోళ్లు, సబ్‌స్క్రిప్షన్లు, ప్రకటనలు మొదలైన వాటి వ్యవస్థను యాప్ ఎకానమీగా నివేదిక వివరించింది. దీని ప్రకారం ప్రస్తుతం జిడిపి 3,820 బిలియన్ డాలర్లుగా ఉండగా యాప్ ఎకానమీ 145 బిలియన్ డాలర్లుగా ఉంది. జిడిపి 6,590 బిలియన్ డాలర్లకు చేరినప్పుడు ఇది 791.98 బిలియన్ డాలర్లకు చేరనుంది. జిడిపి వృద్ధి కన్నా నాలుగు రెట్లు అధికంగా యాప్ ఎకానమీ 32శాతం స్థాయిలో వృద్ధి చెందనుందని జైన్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ యూజర్ల పెరుగుదల, ఎకానమీ వృద్ధి ఇందుకు దోహదపడగలదని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.